నవతెలంగాణ
1
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్-ములుగు
శుక్రవారం ఆగస్టు 16, 2024 www.navatelangana.com



గృహలక్ష్మీ కింద 22 లక్షల మందికి లబ్ధి

భారీ వర్షాలకు, ఈదురుగాలులకు 'హైపర్' కార్యాచరణ
'పొలంబాట' సత్ఫలితాలనిచ్చింది
ఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి:

గృహలక్ష్మీ పథకం కింద కంపెనీ పరిధిలో 22 లక్షల మంది వినియోగదారులకు లబ్ధి పొందుతున్నారని టిజి ఎన్పీడిసిఎల్ సిఎండి కర్నాటి వరుణ్‌రెడ్డి తెలిపారు. గురువారం హన్మకొండలోని విద్యుత్ భవన్‌లో ఉదయం జాతీయ పతాకాన్ని ఆయన ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యుత్ అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యుత్ వినియోగదారులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారీ వర్షాలకు, ఈదురుగాలులకు 'హైపర్' అనే కార్యచరణ ప్రణాళికను సిద్ధం చేశామని, ఇటీవల చేపట్టిన 'పొలంబాట' కార్యక్రమం సత్ఫలితాల నిచ్చిందన్నారు. విద్యుత్ వినియోగదారులందరికీ నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేసేందుకు విద్యుత్ ఉద్యోగులందరూ నిబద్ధతతో కంకణబద్ధులై పనిచేస్తున్నారన్నారు. వర్షాలకు సైతం లెక్కచేయకుండా రాత్రిపూట విద్యుత్ పునరుద్ధరణ పనులు చేసి విద్యుత్ సరఫరా చేయడం గర్వకారణంగా వుందన్నారు. వినియోగదారులకు మరింత చేరువై వారి సమస్యల పరిష్కారం దిశగా విద్యుత్ ప్రజావాణి ప్రతి సోమవారం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వినియోగదారుల రిసెప్షన్ డెస్క్, వినియోగదారుల ఫిర్యాదులను పరిష్కరించడానికి అన్ని సర్కిల్, డివిజన్, సెక్షన్ ఆఫీసులలో పెట్టామన్నారు. రైతుల సమస్యలను విని వారి సమస్యలను పరిష్కరించడానికి విద్యుత్ అధికారుల పొలంబాట కార్యక్రమాన్ని చేపట్టామని, ఈ కార్యక్రమం మంచి ఫలితాల నిచ్చిందన్నారు. ఉద్యోగ నియామక ప్రక్రియ అక్టోబలర్‌లో చేపడు తామన్నారు. మహిళా ఉద్యోగులు ఆపరేషన్‌లో పనిచేయడం గర్వించతగ్గ విషయమన్నారు. అన్ని సబ్ స్టేషన్‌లలో రియల్ టైమ్ డేటా అక్విసిషన్ సిస్టమ్‌ను పెడుతున్నామన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు సిఎండి ప్రశంసాపత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి హెచ్‌ఆర్‌డి డైరెక్టర్ బి. అశోక్‌కుమార్, ఇన్‌ఛార్జి ప్రాజెక్టు డైరెక్టర్ సదర్‌లాల్, ఇన్‌ఛార్జి ఆపరేషన్ డైరెక్టర్ టి. మధుసూదన్, ఫైనాన్స్ ఇన్‌ఛార్జి డైరెక్టర్ రవీంద్రనాథ్, ఛీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి. జనార్ధన్, సిజిఎంలు తిరుమల్‌రావు, రాజు చౌహాన్, అశోక్, కిషన్, కెఎస్ గుట్ట, జాయింట్ సెక్రటరీ కె. రమేష్, కంపెనీ కార్యదర్శి వెంకవేశం, ఎస్ఇ సివిల్ అంకూస్, వరంగల్ ఎపిటిఎస్‌సిఐ గణేష్ తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

ఘనంగా 'పాకాల' జన్మదినోత్సవం

నవతెలంగాణ-నయీంనగర్:



ఐఎన్‌టియుసి 327 ఎన్పీడిసిఎల్ అధ్యక్షులు పాకాల మహేందర్‌రెడ్డి జన్మదినాన్ని గురు వారం వడ్డేపల్లిలోని పల్లా రవీందర్‌రెడ్డి భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఐఎన్‌టియుసి 327 యూనియన్ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్ ఆధ్వ ర్యంలో జన్మదినోత్సవాన్ని మహేం దర్‌రెడ్డి ఘనంగా నిర్వహించుకున్నారు. ఈకార్యక్రమంలో ఇనుగాల శ్రీధర్‌తోపాటు హన్మకొండ రూరల్ డివిజన్ అధ్యక్ష, కార్య దర్శులు ఎం. శ్రీనివాస్, సుధాకర్, హన్మకొండ టౌన్ డివిజన్ అధ్యక్ష, కార్య దర్శులు అమరేందర్‌రెడ్డి, ఉమేష్, జిల్లా నాయకులు చంద్రమౌళి తదిత రులు ఈ వేడుకల్లో పాల్గొని మహేందర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

క్యాంపు కార్యాలయంలో జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

నవతెలంగాణ- పర్వతగిరి



వర్ధన్నపేట మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు జాతీయ జెండాను ఆవి ష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. దేశ స్వాతంత్ర్యం కోసం అసువులు బాసిన అమరుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ, రాష్ట్ర , నియోజకవర్గ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్ మండల, గ్రామ నాయకులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలందించిన బల్దియా ఉద్యోగులకు ప్రశంస పత్రాలు



నవతెలంగాణ-వరంగల్

భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం ఉత్తమ సేవలు అందించిన బల్దియాకు చెందిన అధికారులు సిబ్బందికి హన్మకొండ, వరంగల్ లలో నిర్వహించిన వేడుకలలో ముఖ్య అతిధుల చేతుల మీదుగా ప్రశంసపత్రాలు అందు కున్నారు. హన్మకొండ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరి గిన స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల సందర్భంగా రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖామంత్రి కొండా సురేఖ, నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మున్సిపల్ కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే చేతుల మీదుగా బల్దియా సూపరింటెండెంట ప్రవీణ్ చంద్ర, సిఎంహెచ్ఓ డా.రాజేష్, డిఎఫ్ఓ శంకర్ లింగం, హార్టికల్చర్ అధికారి బి.రమేష్, డిప్యూటీ కమిషనర్ (ఖాజీపేట) రవీందర్, శ్రీ నిధి అసిస్టెంట్ మేనేజర్ (మెప్మా)ఎం.సతీష్, సీనియర్ అసిస్టెంట్ ఎండి సమద్, కమ్యూనిటీ ఆర్గనైజర్ (సి ఓ)ఆర్. స్వాతి, బల్దియా కమీషనర్ డ్రైవర్ ఎస్కే అఫ్జల్ ప్రశంసా పత్రాలు స్వీకరించారు. వరంగల్ జిల్లా పరిధి ఖిలా వరంగల్ ఖుష్ మహల్ ప్రాంతంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథి గా హాజరైన రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ ప్రజా సంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి, కుడా ఛైర్మెన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య, జిల్లా కలెక్టర్ డా.సత్య శారద, జీడబ్ల్యూఎంసీ కమీషనర్ డా.అశ్విని తానాజీ వాకడే చేతుల మీదుగా బల్దియా కు చెందిన ఇంజనీరింగ్ సుపరిండెంట్ (ఇన్‌ఛార్జ్) కే.రాజయ్య, టిపిఎస్ పి.అవినాష్, జూ.అసిస్టెంట్ అశోక్ కమ్యూనిటీ ఆర్గనైజర్ ఎం డి.ఖలీద్ అలీ ప్రశంసా పత్రాలు అందుకున్నారు.

ఆర్‌వీవీ సత్యనారాయణకు ఉత్తమ ఉద్యోగి సేవా పథకం

నవతెలంగాణ/వెంకటాపురం



ఏజెన్సీ రైతులకు ఉత్తమ సేవలను అందించినందుకు గాను ప్రాథమిక వ్యవసాయ కేంద్రం సీఈవో ఆర్‌వీవీ సత్యనారా యణకు అరుదైన గౌరవం లభించింది. గురువారం ములుగు జిల్లా కేంద్రంలో జరిగిన 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క చేతుల మీదుగా ఈసేవాపథకం అందుకున్నారు. ఆయన తో పాటు మండల కేంద్రంలో ఏఎస్పైగా విధులు నిర్వహిస్తున్న రామచంద్రునాయక్, రైటర్ ప్రసాద్‌లకు ఉత్తమ సేవాపథకం అందుకున్నారు.

వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో.. ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-వరంగల్‌ప్రాంతీయప్రతినిధి:



78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా నిర్వహించారు. గురువారం ఉదయం పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఎగురవేశారు. అనంతరం పోలీసు అధికారులు, సాయుధ పోలీసులు, ఇతర పోలీస్ సిబ్బంది జాతీయ జెండాకు గౌరవ వందనం చేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులకు, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

రుణమాఫీ కింద 37,209 మంది రైతులకు ఊరట



మహాలక్ష్మీ పథకంలో 1,05,600 మందికి రూ.500లకే గ్యాస్
'కుడా' అభివృద్ధికి రూ.483.05 కోట్లతో ప్రణాళిక
స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి కొండా సురేఖ

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి:

రైతు రుణమాఫీ పథకం కింద హన్మకొండ జిల్లాలో ఇప్పటి వరకు 37 వేల 209 మంది రైతులకు రూ.250.18 కోట్లను ఆయా రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖా మంత్రి కొండా సురేఖ తెలిపారు. గురువారం ఉదయం 9.30 గంటలకు హన్మకొండ పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని మంత్రి ఎగురవేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతు రుణ మాఫీలో తొలి దశలో 25,391 మంది రైతులకు రూ.141.95 కోట్లు, రెండో దశలో 11,818 మంది రైతులకు రూ.108.23 కోట్లను రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. మూడోవిడత ఈరోజు ఖమ్మం జిల్లా వైరాలో సీఎం రేవంత్‌రెడ్డి రూ.2 లక్షల రుణమాఫీని ప్రారంభించనున్నట్లు తెలిపారు.

'మహాలక్ష్మి' పథకం కింద 1,05,600 మందికి రూ.500లకే గ్యాస్

జిల్లాలో మహాలక్ష్మీ పథకం కింద 74 వేల 96 మందికి రూ.500లకే గ్యాస్ పంపిణీ జరుగుతుందని తెలిపారు. ఈ పథకం కింద జిల్లాలో 1 లక్షా 5 వేల 6 వందల మంది లబ్దిదారులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. నేటికీ రూ.5.82 కోట్లను గ్యాస్ సబ్సిడీగా ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. దీపం పథకం కింద 51,564, ఉజ్వల పథకం కింద 22,532 గ్యాస్ కనెక్షన్‌లను మొత్తం 74,096 గ్యాస్ కనెక్షన్‌లను మంజూరు చేసి దారిద్ర్య రేఖకు దిగువన వున్న కుటుంబాలకు లబ్ది చేకూర్చడం జరిగిందన్నారు.

383 పాఠశాలల్లో రూ.15.22 కోట్లతో మౌలిక వసతులు

హన్మకొండ జిల్లాలో 383 అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్వహణ, అత్యవసర పనుల నిమిత్తం రూ.15.22 కోట్లతో పలు పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఈ పథకంలో భాగంగా జిల్లాలో 270 పాఠశాలలను అభివృద్ధి చేయడం జరుగుతున్నదని తెలిపారు. జిల్లాలో 34,161 మంది విద్యార్థులకు జూన్ నెలలోనే పాఠ్య, నోట్ పుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 872 పాఠశాలల్లో 1 లక్షా 28 వేల 631 మంది విద్యార్థులున్నారన్నారు. పదో తరగతిలో 95.99 శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందన్నారు. జిల్లాలోని 507 ప్రభుత్వ, స్థానిక సంస్థల, మోడల్ స్కూల్స్, ఎయిడెడ్ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అందించడం జరుగుతుందన్నారు.

రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం అమలు

హన్మకొండ ప్రభుత్వ ప్రసూతి దవాఖానలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని 2023 డిసెంబర్ 9న ప్రారంభించడం జరిగిందని మంత్రి తెలిపారు. 108 అంబులెన్స్‌లు 14 ప్రజలకు అందుబాటులో వుంచామన్నారు. ఆరోగ్యశ్రీ పథకం కింద అర్హులైన వారందరికీ రూ.10 లక్షల విలువైన వైద్యసేవలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద ఏప్రిల్ 2023 నుండి మార్చి 2024 వరకు 30,642 మంది వ్యాధిగ్రస్తులకు రూ.67.55 కోట్లు, ఏప్రిల్ 2024 నుండి జూలై 2024 వరకు 10,681 మంది వ్యాధిగ్రస్తులకు రూ.22.79 కోట్ల వ్యయంతో ఆపరేషన్లు, వైద్యసేవలందించడం జరిగింది.

'కుడా' కింద రూ.483.05 కోట్లతో కార్యచరణ

కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) కింద గతంలో 2014-15 నుండి 2023-24 వరకు రూ.280 కోట్లు ఖర్చు చేయగా, 2024-25లో రూ.483.05 కోట్లతో కార్యచరణ ప్రణాళికను రూపొందించడం జరిగిందన్నారు. రూ.30 కోట్లతో భద్రకాళి మాడ వీధుల నిర్మాణం, రూ.74.50 కోట్లతో వరంగల్ బస్టాండ్ పునర్ని ర్మాణం, రూ.250 కోట్లతో ఆర్టీఓ ఆఫీసు నుండి ఎనుమాముల మార్కెట్ వరకు ఇన్నర్‌రింగ్ రోడ్డు నిర్మాణం, రూ.30 కోట్లతో ఉనికిచెర్లలో 135 ఎకరాల్లో మోడల్ లే అవుట్ అభివృద్ధి, 'మా సిటీ', మేడిపల్లి గ్రామంలో మౌళిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రూ.30 కోట్లతో కాళోజీ కళాక్షేత్రం మిగిలిన పనులను పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తున్నామన్నారు. రూ.14 కోట్లతో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో 7 ప్రధాన సిసి రోడ్ల నిర్మాణం పూర్తి చేయడం జరిగిందన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో స్మార్ట్ సిటీ కింద రూ.944.67 కోట్లతో 106 పనులు చేపట్టామన్నారు. ఇందులో రూ.411.96 కోట్లతో చేసిన 49 పనులు పూర్తయ్యాయన్నారు. రూ.413 కోట్లతో చేపట్టిన 36 పనులు పురోగతిలో వున్నాయని వివరించారు. రూ.1119.71 కోట్లతో చేపట్టిన 21 పనులు ప్రారంభ దశలో వున్నాయన్నారు. అంతకుముందు మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. పుర ప్రముఖులను, స్వాతంత్ర్య సమరయోధులను మంత్రి సన్మానించారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలందించిన అధికారులకు ప్రశంసాపత్రాలను అందించారు. వివిధ ప్రభుత్వ పథకాలు అమలవుతున్న తీరును వివరించే స్టాల్స్‌ను మంత్రి తిలకించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. ఈ వేడుకల్లో వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, హన్మకొండ కలెక్టర్ పి. ప్రావీణ్య, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, ఎంపి డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ అశ్వినీ తానాజీవాకాడే, ప్రభుత్వ శాఖాధికారులు పాల్గొన్నారు.



కొత్త మెరుగులతో శరవేగంగా ములుగు జిల్లా అభివృద్ధి బాట



ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు

త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రి ధనసరి అనసూయ సీతక్క
ఉత్సాహభరితంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు

నవతెలంగాణ - ములుగు

జిల్లా కేంద్రంలోని తంగేడు మైదానం లో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పండుగ వాతావరణంలో పంద్రాగస్టు కార్యక్రమాలు కొనసాగాయి. ఈవేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు, సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజనుద్దేశించి ప్రసంగించారు. ములుగు జిల్లా 2019 లో ఏర్పడినప్పటి నుండి వెనుకబడిన జిల్లాగా ఉండగా ఇప్పుడు కొత్త మెరుగులతో అన్ని సౌకర్యాలు కల్పిస్తూ అభివృద్ధి పథంలో తీసుకెళ్లటకు నూతన ప్రణాళికలు రూపొందించాం. అందులో భాగంగా జిల్లాలో నూతన సమీకృత జిల్లా కార్యాలయముల సముదాయ భవననిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నవి. సమ్మక్క-సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ, వైద్య కళాశాల ఏర్పాటుకు కృషి చేయడం జరిగింది. రవాణా సౌకర్యం లేని మారుమూల గ్రామాలలోని ఆదివాసి గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించుటకు రాష్ట్రంలోనే తొలిసారిగా నూతన ఆలోచనతో రెండు కంటైనర్ హాస్పిటల్స్ పాఠశాల ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. శ్రీ సమ్మక్క- సారలమ్మ మేడారం జాతరకు గతంలో ఎన్నడు లేని విధంగా రూ.110 కోట్లు వెచ్చించి ఒక కోటి 50 లక్షల మంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా విజయవంతంగా జాతరను ముగించుకున్నామన్నారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుందని, ప్రజా సంక్షేమం కోసం మన జిల్లాలో అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి పథకాలు, సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని మీకు వివరించడానికి సంతోషిస్తున్నానని తెలిపారు.మహాలక్ష్మి పథకం ప్రభుత్వం కొలువుదీరిన రెండు రోజుల్లోనే రెండు మానవీయ పథకాలను ప్రారంభించుకోవడం చాలా సంతోషమని తెలంగాణ ఆడబిడ్డలను మహాలక్ష్ములను చేయాలన్నదే ప్రభుత్వ ఆలోచన అందులో భాగంగానే పైసా ఖర్చు లేకుండా మహిళలు ఆర్టీసి బస్సుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించవచ్చునని, డిసెంబర్ 9వ తేది మహాలక్ష్మి పథకం ప్రారంభం నుండి ములుగు జిల్లాలో ఇప్పటి వరకు 46లక్షల 66వేల 852 మంది మహిళలకు 25కోట్ల 10 లక్షల 71వేల 8వందల 23రూపాయలను ఖర్చు చేయడం జరిగినదన్నారు. జిల్లా ప్రజల సౌకార్యార్థం జిల్లా కేంద్రం లో రూ.2కోట్లు, మంగపేటలో రూ.52 లక్షల నిధులతో మాడల్ బస్టాండ్, ఏటూరునాగారం లో రూ.4.5కోట్లతో కొత్త బస్ డిపో నిర్మించుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వైద్య ఆరోగ్య శాఖ పేదలకు మెరుగైన వైద్య సేవలు, సదుపాయాలు విషయంలో ఏవ్యక్తి ప్రాణాలు కోల్పోకూడదని, రాజీవ్ ఆరోగ్యశ్రీ అనే గొప్ప పథకాన్ని ప్రస్తుత అవసరాలకు తగ్గట్టుగా సేవలను మరింత విస్తృ పరిచి రూ.10లక్షల వరకు ఉచిత వైద్యం పొందేలా తెచ్చిన పథకం లో భాగంగా జిల్లాలో రూ.5లక్షల నుండి 10లక్షలకు పెంపు పథకంలో ఇప్పటి వరకు 3021 మందికి, 565 రకాల వైద్య సేవలకు గాను రూ.6కోట్ల 28 లక్షల 45 వేల 804 రూపాయాల లబ్ది జరిగిందన్నారు.. సీజనల్ వ్యాధుల నిర్మూలన కొరకు ఇంటింటి జ్వరం సర్వేలు ప్రతి 15 రోజులకు ఒక్క సారి నిర్వహించి, ఇప్పటి వరకు 44వేల 913 గృహలను సందర్శించి లక్ష 46 వేల 408 మందిని పరీక్షించడం జరిగిందన్నారు. అందులో 31మలేరియా, 11డెంగి కేసులు నిర్ధారించి, వ్యాధిగ్రస్తులకు చికిత్స అందించడం జరిగిందన్నారు. అటవీ ప్రాంతాలలో తక్షణ వైద్య సహాయం అందించుటకు రాష్ట్రం లోనే ఎక్కడ లేనివిధంగా నూతన ఆలోచనతో తాత్కాలిక కంటైనర్లను సమ్మక్క- సారలమ్మ తాడ్వాయి మండలంలో పోచాపుర్ లో, వాజెడు మండలం లోని ఏడ్చర్లపల్లిలో నిర్మాణం చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాల ఈ సంవత్సరం వైద్య విద్యార్థుల అడ్మిషన్ కౌన్సిలింగ్ తదుపరి జిల్లాలో సెప్టెంబర్ మాసంలో ఎంబిబిఎస్ మొదటి సంవత్సరం తరగతులు నిర్వహించడానికి ప్రత్యేక వైద్య నిపుణులు జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, గైనకాలజీ, ఆర్థోపిడిక్స్, చెవి, ముక్కు, గొంతు, కంటి, పిల్లల ప్రత్యేక వైద్య నిపుణులు, ఇతర ప్రత్యేక భోధన విభాగాలు, అధునాతన తరగతి గదులు, ల్యాబ్, లైబ్రరి, లెక్చరర్ హాల్‌లు, విద్యార్థులకు నివాస వసతి తో సహ అన్నీ ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో వైద్య విద్యను అభ్యసించుటకు వచ్చే నూతన విద్యార్థులకు ఆహ్వానిస్తున్నామన్నారు. సమ్మక్క-సారక్క గిరిజన కేంద్ర విశ్వవిద్యాలయం ఈ విశ్వవిద్యాలయం కోసం దాదాపు 337 ఎకరాల భూమి కేటాయింపు చేయడం జరిగిందని, ఈ నెలలో అడ్మిషన్లు చేపట్టి, వచ్చే నెలలో మొదటి బ్యాచ్ ప్రారంభం కానున్నదన్నారు. ప్రజాపాలన కార్యక్రమం ప్రజల చెంతకే ప్రభుత్వ యంత్రాంగం వెళ్లి ప్రభుత్వం ప్రకటించిన అభయహస్తం ఆరు గ్యారెంటీలు పథకాలకు ప్రజల నుండి 99,364 దరఖాస్తులు రాగా ప్రతి దరఖాస్తును పరిశీలించి, గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాలు రాని దరఖాస్తుదారుల డేటా సవరణ ప్రజా పాలన మండల సేవా కేంద్రాల ద్వారా సరి చేయడం జరుగుతున్నదన్నారు .విద్యుత్ శాఖ గృహ జ్యోతి పథకం ద్వారా జిల్లాలో 200 యూనిట్ల వరకు 37వేల 478 విద్యుత్ వినియోగదారులకు ఉచితంగా జీరో బిల్లులు అందించామన్నారు. తద్వారా ఇప్పటి వరకు రూ.5కోట్ల 77లక్షల 88వేల లబ్ధిదారులకు సబ్సిడీ కల్పించామన్నారు. జిల్లాలో 26వేల 106 వ్యవసాయ బావులకు రూ.110 కోట్ల వ్యయంతో 24 గంటల ఉచిత విద్యుత్, 250 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగిస్తున్న నాయిబ్రాహ్మణులు, రజకులకు (సేలున్, దోభీఘాట్)లకు ఉచిత విద్యుత్ సరఫరా చేయడం జరుగుతున్నదన్నారు. అదేవిధంగా జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ గ్రామీణ మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలనే ఉద్దేశంతో చేపట్టిన ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్స్ జిల్లాలో స్వయం సహాయక సంఘాల ద్వారా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణంలో, బొగత వాటర్ ఫాల్స్ దగ్గర ఏర్పాటు చేయడం జరిగిందని,. త్వరలోనే మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తల కోసం మైక్రో ఇండస్ట్రియల్ పార్క్‌ను ఏర్పాటుచేయడం జరుగుతుందని, స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు కల్పిస్తున్నామని, సర్కార్ నిర్ణయంతో ఎక్కువ మంది మహిళలు రుణాలు తీసుకోవటానికి ముందుకొస్తున్నారన్నారు. మహిళా సంఘాలకు రూ.2 లక్షల వరకు రుణ బీమా, రూ.10 లక్షల వరకు ఇందిరా జీవిత బీమా పథకం ప్రవేశ పెట్టాం ఇవి రెండు కొత్త పథకాలన్నారు. మహిళా సంఘ సభ్యురాలు దురదృష్టవశాత్తు మరణిస్తే ఆమె పేరున ఉన్న రుణాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందని, ఎస్హెచ్జి లకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశం తో జిల్లాలోని 19వేల 645మంది విద్యార్థులకు ఏకారూప దుస్తులను వీరి ద్వారా కుట్టించి విద్యార్థులకు అందజేయడం జరిగిందని కుట్టు చార్జీలను జతకు 50రూపాయల నుండి 75 రూపాయలకు పెంచి ఇవ్వడం జరిగిందన్నారు. అమ్మ మాట- అంగన్‌వాడీ బాట కార్యాక్రమంలో భాగంగా మహిళా శక్తి సంఘాల ద్వారా అన్ని అంగన్‌వాడీ కేంద్రాలలోని పిల్లలకు రంగు రంగుల యూనిఫారాలు కుట్టించి సరఫరా చేయడం జరిగిందని, 9వేల 660మందికి 7నెలల నుండి 3 సంవత్సరాలలోపు చిన్నారులకు నెలకు 2.5కేజీల బాలామృతముతో పాటు 16 గుడ్లను అందిస్తున్నామని, 6వేల 729మందికి 3 నుండి 6 సంవత్సరాల లోపు పిల్లలకు ఒక గుడ్డు అన్నం, పప్పు, కూరగాయలు, స్నాక్స్ ప్రతి రోజు పంపిణీ చేయడం జరుగుతున్నదన్నారు. వికలాంగుల కోసం సదరం సర్టిఫికెట్లు పొందే ప్రక్రియను సులభతరం చేసామని, గతంలో కేవలం 7 రకాల వైకల్యాలను మాత్రమే సదరం క్యాంపులలో గుర్తించే వారని, ఇప్పుడు 21 రకాల వైకల్యాలను గుర్తించి సర్టిఫికెట్లను జారి చేస్తున్నామన్నారు.అదేవిధంగా పౌరసరాపరాల శాఖ, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, జిల్లా పంచాయతీ శాఖ, స్వచ్ఛదనం-పచ్చదనం, వ్యవసాయ శాఖ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ, రోడ్లు భవనాల శాఖ, జాతీయ రహదారుల శాఖ, గిరిజన సంక్షేమ శాఖ, మిషన్ భగీరథ, మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ, నీటిపారుదల శాఖ, విద్యుత్ శాఖ, ఆబ్కారి శాఖ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, మైనారిటీ సంక్షేమ శాఖ, రెవెన్యూ శాఖ, తదితర శాఖలు చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను మంత్రి వివరించారు .స్వచ్ఛదనం- పచ్చదనం, పారిశుద్ధ్య ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు బహూకరించారు. ప్రభుత్వం వివిధ పథకాల కింద మంజూరు చేసిన ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు పంపిణీ చేశారు. పంద్రాగస్టు వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఎదనిండా దేశ భక్తిని నింపుకుని జాతీయ స్ఫూర్తి పెంపొందేలా ఆకట్టుకునే రీతిలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ఆహుతుల మన్ననలు అందుకున్నారు. ఈసందర్భంగా చిన్నారులను ముఖ్య అతిథి, జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎస్పీ శబరిష్, ఐటిడిఏ పిఓ చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, ఓఎస్ డి.మహేష్ బాబా గీతే, డిఎఫ్ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ రెవెన్యూ సీహెచ్. మహేందర్ జి, ఆర్డీఓ కె సత్య పాల్ రెడ్డి, డీఎస్పీ నలువాల రవీందర్ అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలందించాలి



డాక్టర్లు సమయపాలన పాటించి, అందుబాటులో ఉండాలి
అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు
జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

నవతెలంగాణ- ములుగు

ఆసుపత్రి ద్వారా రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. అన్నారు గురువారం జిల్లా కేంద్రంలోని వంద పడకల ప్రభుత్వ ఆస్పత్రిలో ఆస్పత్రి సూపర్‌ఇండెంట్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్, డాక్టర్లు, వైద్య సిబ్బందితో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రస్తుతం వైరల్ జ్వరాలతో ఆస్పత్రిలో ఎంత మంది వ్యాధి గ్రస్థుల వివరాలను ఆరా తీశారు. ఆస్పత్రిలో ప్రజలకు అందుతున్న వివిధ రకాల వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. డయాగ్నస్టిక్ హబ్ ద్వారా రోగులకు నిర్వహిస్తున్న వివిధ రకాల వైద్య పరీక్షల అంశాన్ని ఆరా తీశారు. డాక్టర్లు విధులలో అందుబాటులో ఉండాలని రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా లాంటి ప్రమాదకర జ్వరాల బారిన పడిన రోగులను నిరంతర పర్యవేక్షిస్తూ ప్రత్యేక వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉంటూ కావలసిన మందులను, విష సర్పాల కాటుకు, కుక్క కాటుకు కావలసిన వాక్సిన్లు అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో అందుబాటులో ఉంచుకోవాలని వైద్యులను ఆదేశించారు. గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. 100 శాతం ఏఎన్‌సి రిజిస్ట్రేషన్ జరగాలని, సకాలంలో టీకాలు అందజేయాలన్నారు. గర్భిణీ స్త్రీలను ఫాలో అప్ చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు జరిగేలా చూడాలన్నారు. డయాగ్నస్టిక్ హబ్ ను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, రోగులకు చేస్తున్న ప్రతి పరీక్ష వివరాలను ఆన్‌లైన్ లో నమోదు చేయాలని ఆయన తెలిపారు. ఓపి సేవల్లో రోగులకు మరింత మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. క్యాజువాలిటి, ప్రసూతి వార్డు, లేబర్ రూమ్, ప్లేట్ లెట్ మిషన్, ఐసీయు, జనరల్ వార్డు లలో ఉన్న సౌకర్యా లు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ జగదీశ్వర్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ మోహన్‌లాల్ , డాక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో.. ఘనంగా స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు

నవతెలంగాణ- ములుగు



78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ములుగు జిల్లా లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వేములపల్లి రాజు, జాకారం లారీ ఆఫీస్ వద్ద గురు వారం జాతీయ జెం డాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడం కోసం ఎందరో మహానుభావులు నేలకొరిగారు.. బ్రిటీషర్లతో అలుపెరుగని పోరాటంలో కనుమరుగయ్యారు. ఎన్నో ఏళ్ల పోరాటం తర్వాత 1947 ఆగస్టు 15న భారతదేశం 200 సంవత్సరాల బ్రిటిష్ వలస పాలన నుంచి విముక్తి పొందిందని, స్వాతంత్ర్యాన్ని సంపాదించుకుందని ఆయన వివరించారు. ఈ సందర్భంగా లారీ ఆఫీస్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు ఎం.బ్రహ్మాచారి, ఎర్రం సమ్మయ్య, రాజేందర్, చాంద్ పాషా, సిహెచ్ రాజు, బి.సంతోష్, జవహర్, వి.రాజు, ఎల్.శ్యామ్, లక్ష్మణ్, పాపిరెడ్డి, సిరంగి శ్రీధర్, ఖాదర్, టి.సురేందర్, ఎండి సర్వర్, సీహెచ్ లక్ష్మణ్, కె.రవి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో ఘనంగా జెండావిష్కరణ



నవతెలంగాణ-సుబేదారి

సమీకృత జిల్లా కార్యాయలయ సముదాయంలో జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య జాతీయ పతాకావిష్కరణ చేశారు. అంతకు ముందు పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు జాతీయ గీతాలపనతో జిల్లా కలెక్టర్‌కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య అధికారులు, సిబ్బంది, విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి గణేష్, జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణాధికారి విద్యాలత, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అభయాంజనేయ కాలనీలో....



78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నగరంలోని హంటర్‌రోడ్ అభయాంజనేయ కాలనీలో జాతీయ జెండాను ఆవిష్కరించి గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభయాంజనేయస్వామి కాలనీ కమిటీ అధ్యక్షుడు పెరుకారి శ్రీధర్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో కమిటీ సభ్యులు బొంపెల్లి దేవేందర్‌రావు, ప్రభాకర్‌రెడ్డి, నర్సింహరావు, సంపత్‌రావు, సంతోష్‌రావు, కాలనీవాసులు పాల్గొన్నారు.

అతిథికి బియ్యం వితరణ, అన్నదానం

నవతెలంగాణ-ఎల్కతుర్తి



మండల కేంద్రంలోని నేస్తం సొసైటీ అధ్యక్షులు గడల కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో గురువారం హన్మకొండ జిల్లా పెగడపల్లి డబ్బాల వద్ద ఉన్న, అతిథి దివ్యాంగుల ఆశ్రమంలో ఒకక్వింటాల్ బియ్యం పాటుగా 40 మంది విద్యార్థులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా కుమార్‌యాదవ్ మాట్లాడుతూ దివ్యాంగులకు సేవా చేయటం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఆశ్రమం నిర్వాహకురాలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షులు బాషిక నాగరాజ, అల్లి నరేష్,కే.చిరంజీవి, చిరురాల మహేష్, కదారి సురేందర్, నరేందర్, అజయ్, నర్రా పున్నం, పుంద్ర రాజిరెడ్డి, మర్రి రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

108 ప్రోగ్రాం మేనేజర్‌కు ఉత్తమ ఉద్యోగి అవార్డు

నవతెలంగాణ-సుబేదారి



అత్యవసర108 సర్వీస్ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ పి.శివకుమార్ ఉత్తమ ఉద్యోగి అవార్డ్ అందుకున్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జీవి కే, ఈఎమ్ఆర్ఐ కంపనీ అత్యవసర సర్వీసు108, 104,1962 అంబులెన్స్‌లో పనిచేస్తూ ప్రజల ప్రాణాలను కాపాడుతున్న 108 ప్రాజెక్టు మేనేజర్ పి.శివకుమార్, డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్ ఎమ్.లక్ష్మణ్, వెటర్నరీ డాక్టర్ సౌమ్య, పారవెట్‌సుప్రియ, ఈఎంటి ఉపేంద్ర, సంజయ్, పైలట్ రాజు,అర్జున్ వర్మ, సంజీవ్,108 సిబ్బందికి జిల్లా ఉత్తమ ఉద్యోగి అవార్డులు రాష్ట్ర పర్యావరణ,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, హనుమకొండ కలెక్టర్ పి.ప్రావీణ్య చేతులమీదుగా అందుకున్నారు.

ఈ సందర్భంగా ప్రాజెక్టు మేనేజర్ శివ కుమార్ మాట్లాడుతూ ప్రజలందరూ అత్యవసర సమయాలలో 108కి కాల్ చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడాలని కోరారు. అందుకు మేము ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలిపారు.

ఉత్తమ తహశీల్దార్‌గా జగన్మోహన్‌రెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూరు



ఆత్మకూరు మండల తహశీల్దార్ జగన్మోహన్ రెడ్డి ఉత్తమ తహశీల్దార్‌గా గురువారం అవార్డు అందుకున్నారు. ఈ మేరకు 78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని హనుమకొండ పరేడ్ గ్రౌండ్లో జరిగిన వేడుకల్లో రెవెన్యూ విభాగం నుండి ఉత్తమ తహశీల్దార్‌గా దేవాదాయ పర్యాటక శాఖ మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. కార్యక్రమంలో వరంగల్ ఎంపీ కడియం కావ్య, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, లు అవార్డు ప్రధానము లో పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి యువకుని ఆత్మహత్య

నవతెలంగాణ-ఎల్కతుర్తి



పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని దామరలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్సై గోదరి రాజకుమార్ తెలిపిన వివరాల మేరకు దామర గ్రామానికి చెందిన మంత్ర అనిల్ (30) లారీ డ్రైవర్‌గా పని చేస్తాడు. మద్యానికి బానిసై ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందుతాగాడు. గమనించిన భార్య శైలజ, స్థానికులు 108 వాహనం ద్వారా వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి తరలించి చికిత్స చేయిస్తుండగా, పరిస్థితి విషమించి చనిపోయినట్లు ఎస్సై పేర్కొన్నారు. భార్య శైలజ ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ తెలిపారు. మృతుడికి 10, 6 ఏళ్ల ఉన్న ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

ఎల్కతుర్తి సీఐ పులి రమేష్‌కు ప్రశంసా పత్రం

నవతెలంగాణ-ఎల్కతుర్తి



ఎల్కతుర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పులి రమేష్ ఉత్తమ సేవలు అందించినందుకుగాను, 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్యశారద చేతులమీదుగా గురువారం ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఆయన వరంగల్ లోని ఏనుమాముల సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పనిచేసినప్పుడు, ప్రజలతో మమేకమై, మానవసేవ మాధవ సేవగా, పనిచేసి ప్రజల అభిమానం చూరగొన్నాడు. దాన్ని గమనించిన ఉన్నత అధికారులు ఈయన పేరును సిఫారసు చేయగా ఉత్తమ అధికారిగా ఎంపిక చేసి, ప్రశంస పత్రాన్నిఅందజేశారు. ఆయకు ఎస్సైలు గోదరి రాజకుమార్, సాయిబాబా, పాత్రికేయబృందం అభినందనలు తెలిపారు.

ఉపన్యాస పోటీల్లో గాక్షిత్‌కు ప్రథమ బహుమతి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



హన్మకొండలోని హంటర్‌రోడ్‌లో గల జేఎస్‌ఎం పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 'జలియన్‌వాలాభాగ్' అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీలో ప్రథమ బహుమతి పొందిన బయ్యు గాక్షిత్‌గంగపుత్రను తెలంగాణ గంగపుత్ర రాష్ట్ర కార్య దర్శి, వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్ ఖన్నా వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ పాలక మండలి తరుపున అభినందించారు. ఈ సందర్భంగా టుంగుటూరి రాజేష్ ఖన్నా మాట్లాడుతూ రానున్న రోజుల్లో బయ్యు గాక్షిత్ గంగపుత్ర మరిన్ని పోటీల్లో గెలుస్తూ విద్యతో పాటు సమకాలీన అంశాల్లో ప్రతిభ చాటాలన్నారు.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా : చల్లా ధర్మారెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూరు



బిఆర్ఎస్ కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా అండగా ఉంటూ కంటికి రెప్పలా కాపాడుకుంటానని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పలుగ్రామాల్లో మృతిచెందిన కార్యకర్తల కుటుంబాలను పరామర్శించి మృతుల చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ దామెర వైస్ ఎంపీపీ జాకీర్‌అలీ, బీఆర్ఎస్ ఆత్మకూరు మండల ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి, పెద్దాపూర్ మాజీ సర్పంచ్ కమల రాజేశ్వరరావు, ఆత్మకూరు ఏఎంసీ మాజీ చైర్మన్ బొల్లబైన రాధా రవియాదవ్, మండల నాయకులు వేముల నవీన్, వేల్పుల గణేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం

- క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఉద్యమించాలి
- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను ఐక్యంగా ప్రతిఘటించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్ పిలుపునిచ్చారు బుధవారం అర్ధరాత్రి హనుమకొండ చౌరస్తాలో ప్రజా సంఘాల ఆధ్వర్యం లో 'జనజాగరణ సభ' జరిగింది. ఈ సభకు ఏఐఏడబ్ల్యూ జిల్లాఅధ్యక్షులు సారంపల్లి వాసుదేవరెడ్డి, సీఐటీయూ జిల్లాఅధ్యక్షులు టీ.ఉప్పలయ్యలు అధ్యక్షత వహించగా జనజాగరణ సభ రాత్రి 9 గంటల నుండి అర్ధరాత్రి 1 గంట వరకు స్వాతంత్ర్య పోరాటాలను గుర్తు చేసుకుంటూ కేంద్ర పాలకులు అవలంభిస్తున్న విధానాలపై ఆటపాటలతో సభ జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన రాగుల రమేష్ మాట్లాడుతూ గడిచిన 11ఏళ్లలో ప్రజా సంపదను లూటీ చేస్తూ కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటిష్‌వాళ్లు మన దేశ సంపదను దొంగిలించుకు పోయారని అదేవిధంగా నేడు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రజాసంపదను బహుళజాతి సంస్థలకు కారుచౌకగా అమ్మేస్తున్నారాని విమర్శించారు.

ఇప్పటికే రైల్వే విమానాశ్రయాలు రోడ్లు ఓడరేవులు ఖనిజ సంపద పూర్తిగా బహుళ జాతి సంస్థలకి అప్పగించారని తెలిపారు. కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా 44కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కార్మిక కోడ్‌లను తెచ్చిందని తెలిపారు. దేశ రైతాంగానికి స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు మద్దతు ధరను ఇవ్వకుండా రైతులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలు తీసుకురాగా రైతాంగం పోరాడడంతో వెనక్కి తీసుకున్నారన్నారు.

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చేందుకు కేంద్ర బడ్జెట్లో నిధులను కోత విధిస్తూ వ్య వసాయ కార్మికులకు పని లేకుండా చేస్తున్నారని రమేష్ తీవ్రంగా దుయ్యబట్టారు. నిత్యం స్వదేశీ నినాదాన్ని జపిస్తూ విధానాల్లో మాత్రం విదేశీమంత్రం పటిస్తున్నారని ఈ విధానాలకు వ్యతిరేకంగా మరో స్వాతంత్ర్య పోరాటానికి భారత దేశ ప్రజలు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ జన జాగరణ సభలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొట్ల చక్రపాణి, ఏఐఏడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడిరాజుల రాములు, ఐద్వాజిల్లా కార్యదర్శి ఎల్.దీప, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వాంకుడోత్ వీరన్న, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దొగ్గెల తిరుపతి, మత్స్య కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గొడుగు వెంకట్, ఏఐకేఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బండి పర్వతాలు, తెలంగాణ రజక సంఘం జిల్లా కార్యదర్శి కంచర్ల కుమారస్వామి, సీఐటీయూ జిల్లా ఆఫీస్ బేరర్స్ పుల్ల అశోక్, బొల్లారం సంపత్‌లతో పాటు వందలాదిమంది కార్మికులు, ప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలు పట్టని యూనివర్సిటీ అధికారులు

- ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాకతీయ యూనివర్శిటీలో నాణ్యతలేని భోజనంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నా అధికారులు సమస్యను పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ విమర్శించారు. కేయూలోని బాయ్స్ కామన్‌మెస్‌లో యూనివర్సిటీ విద్యార్థులకు నాణ్యతలేని భోజనం పెట్టడంతో ఖాళీ పేట్లు, అన్నం డబ్బాలతోని కామన్ మేస్ నుండి ర్యాలీ గా మొదటి గేటు వరకు వచ్చి గేటు ముందు 300 మంది విద్యార్థులు ధర్నా చేశారు. గత పది రోజుల క్రితమే సమస్యలపై రిజిస్ట్రార్‌కు విన్నవించినా పట్టించుకోలేదని విమర్శించారు. యూనివర్శిటీలో విపరీతంగా మెస్‌బిల్లులు పెంచుతున్నారు కానీ వారికి నాణ్యమైన భోజనం ఎందుకు పెట్టడం లేదని ప్రశ్నించారు. యూనివర్సిటీలో ఉన్నటువంటి సమస్యలు తక్షణమే పరిష్కారం కావాలంటే కాకతీయ యూనివర్సిటీకి రెగ్యులర్ వైస్ ఛాన్సలర్‌ను నియమించాలన్నారు.

ఇప్పటికైనా యూనివర్సిటీ అధికారులు చొరవ తీసుకొని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు లేదంటే యూనివర్సిటీలో పెద్ద ఎత్తున విద్యార్థులు అందరం ఏకమై ఉద్యమాలు చేస్తామని ఈ సందర్భంగా వారు యూనివర్సిటీ అధికారులను హెచ్చరించారు.



ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షులు పురుషోత్తం, సాయికుమార్, ఉపాధ్యక్షులు బిరెడ్డి జస్వంత్, సహాయ కార్యదర్శి పరిమీళ , కుమ్మరి శ్రీనాథ్, వివేక్, రత్నం అఖిల్, హత్తిరం , రత్నాకర్ , హరిస్టాటిల, భరద్వాజ్, ప్రవీణ్, నాగుకళ్యాణ్, పృథ్వి, వేణు, రాకేష్, రాజేష్, యూనివర్సిటీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ (ఎం) జిల్లా కమిటీకి వయనాడు సహాయ నిధి అప్పగింత



నవతెలంగాణ-ఐనవోలు

కేరళ రాష్ట్రం వయనాడులో కురిసిన భారీ వర్షాల ఆస్థి, ప్రాణనష్టం జరిగిన సందర్భంగా ఆ ప్రజల సాయం చేసేటప్పుడు సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఐనవోలు మండల చేసిన సహాయాన్ని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొట్ల చక్రపాణి, ఎం.చుక్కయ్యకు గురువారం పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పార్టీ మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య, నాగేశ్వరరావు రూ. 10వేలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలోని వయనాడులో కురిసిన భారీ వర్షాలకు ఆస్తి నష్టం ఆస్తి నష్టం జరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్న సందర్భంగా సీపీఐ(ఎం) పార్టీ కేంద్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా పార్టీ సహాయ నిధిని సేకరించడం జరిగింది. జిల్లా మొత్తం సేకరించి నిధిని రాష్ట్ర పార్టీకి అందజేసి రాష్ట్ర పార్టీ ద్వారా ఆల్ ఇండియా పార్టీని ద్వారా కేరళ ప్రభుత్వానికి అందజేయడం జరుగుతుందని చక్రపాణి పేర్కొన్నారు. విరాళాలు అందించి సహకరించిన ఐనవోలు మండల ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

అలాగే బీజేపీ అవలంభిస్తున్న మతోన్మాద ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సీపీఐ(ఎం) పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. ప్రజలు సీపీఐ (ఎం) పార్టీతో భుజం భుజం కలిపి ప్రజలు పాల్గొనాలని చక్రపాణి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుంకాలు నారాయణరెడ్డి, సంపత్, మడిగే నాగరాజు, రామ్‌కుమార్, కవిత, ఉప్పలయ్య, యాకయ్య, లెంకల నర్సయ్యలు పాల్గొన్నారు.

ఇంటిగ్రల్ ఫౌండేషన్ స్కూల్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



హనుమకొండ కొత్తూరు జెండాలోని ఇంటిగ్రల్ ఫౌండేషన్ స్కూల్లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించగా హనుమకొండ ట్రాఫిక్ సీఐ అబ్దుల్ శుకూర్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఇంటిగ్రల్ ఫౌండేషన్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్యామల ముందు రోజున స్టూడెంట్ కౌన్సిల్ ఎలక్షన్స్ నిర్వహించి అందులో విజేతలకు ఇన్వెస్టిట్యూర్ సెర్మనీ జరిపించి పిల్లలలో నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చెందేలా ప్రోత్సహించడం జరిగింది. ఈ వేడుకలో పలువురు చిన్నారులు జాతీయనాయకుల వేషాధారణతో మురిపించారు. స్వాతంత్రోద్యమంలో పాల్గొని తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాడిన అమరవీరుల త్యాగఫలం, వారి పోరాట ప్రతిభను గుర్తు చేస్తూ, ఉపాధ్యాయులు విద్యార్థులు ఉపన్యసించడం జరిగింది. విద్యార్థినీ విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటిగ్రల్ ఫౌండేషన్ స్కూల్ సంస్థల డైరెక్టర్ మన్సూర్‌ఖలీం అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియ జేశారు. భావి భారత పౌరులైన నేటి విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించాలని ప్రపంచంలో మన భారతావనిని అగ్రస్థానంలో నిలి పేందుకు ప్రయత్నించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఇద్దరు నగల దొంగల అరెస్ట్

నవతెలంగాణ-నయీంనగర్



అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరు చైన్ స్నాచర్‌లను అరెస్టుచేసినట్లు ఏసీపీ దేవేందర్‌రెడ్డి తెలిపారు. గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హనుమకొండ సుబేదారి పిఎస్ పరిధిలోని శ్రీనగర్ కాలనీలో ఇటీవల మహిళ మెడలో నుంచి పుస్తెలతాడు ఎత్తుకెళ్లారనే బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని బుధవారం పీఎస్ పరిధి వడ్డేపల్లిలో వాహన తనిఖీలు చేస్తుండగా నిందితులు అడ్డూరి సాయికుమార్, మారోజు ప్రేమ్ కృష్ణ అనుమాస్పదంగా వస్తున్న క్రమంలో ఆపే ప్రయత్నం చేయగా వారు తప్పించుకునే ప్రయత్నం చేస్తూ పారిపోతుండగా వారిని పట్టుకుని విచారించగా వారు వడ్డేపల్లిలో చైన్స్ స్నాచింగ్ చేయడానికి వెళ్తున్నట్లు నిందితులిద్దరూ బంగారం షాపులో పనిచేస్తున్నట్టు చెప్పారని . క్రికెట్ బెట్టింగ్, జల్సాలకు అలవాటుపడి అప్పుల పాలై వచ్చే సంపాదన సరిపోక సులువుగా డబ్బులు సంపాదించేందుకు చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతూ బంగారు గొలుసులను అమ్మి సొమ్ము చేసుకుంటున్నట్లు తెలిపారు.శ్రీనగర్ కాలనీలో మహిళ మెడలో పుస్తెలతాడు లాక్కెళ్లి న నేరాన్ని ఒప్పుకొన్నారని తెలిపారు. వారి వద్ద నుండి 28 గ్రాముల పుస్తెలతాడు రెండు మొబైల్ ఫోన్లో ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నామని ఏసీపీ తెలిపారు.

మడికొండ పోలీసులకు ప్రశంసా పత్రాలు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



మడికొండ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ రాజేష్, హెడ్ కానిస్టేబుల్ రామచందర్‌లు 78వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా గురువారం హనుమకొండ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన వేడుకల్లో మంత్రి కొండా సురేఖ చేతులమీదుగా మడికొండ పోలీస్ స్టేషన్ నుండి ప్రశంసా పత్రాలు పొందినారు. ఈ సందర్భంగా మడికొండ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్లు సబ్‌ఇన్స్పెక్టర్లు కార్యాలయ సిబ్బంది వారికి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

కేయూ మాజీ వీసీకి విజిలెన్స్ నోటీసులు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

విజిలెన్స్‌అండ్‌ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్ట్‌మెంట్ వరంగల్ అధికారులు కేయూ మాజీ వీసీ ప్రొఫెసర్ వెంకటరత్నంకు నోటీసులు పంపించారు. ఆగస్టు 16న ఉదయం10 గంటలకు రాతపూర్వక స్టేట్‌మెంట్ రికార్డ్ చేయడానికి విజిలెన్స్ కార్యాలయానికి హాజరు కావాలని నోటీసులో పేర్కొన్నారు. 2013 లో ప్రొఫెసర్ వెంకట రత్నం కేయూకు వీసీగా ఉన్నప్పుడు ప్రభుత్వ అనుమతి లేకుండానే కాకతీయ యూనివర్శిటీలో కనీస కాలపరిమితి కలిగిన ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడంపై తెలంగాణరాష్ట్ర ప్రభుత్వ హైదరాబాద్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు అందిన ఫిర్యాదుకు గాను వరంగల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులను విచారణ చేయాలని ఉత్తర్వులు జారీచేసింది. విచారణలో భాగంగా వరంగల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మాజీ వీసీకి నోటీసులు జారీ చేశారు. కనీస కాలపరిమితి కలిగిన ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడంపై దానికి సంబంధించిన డాక్యుమెంట్‌లతో రావాలని నోటీసులో పేర్కొన్నారు.

ఉత్తమ పురస్కారం అందుకున్న సీఐ రంజిత్‌రావు

నవతెలంగాణ-శాయంపేట



స్వాతంత్ర్య దినోత్స వాన్ని పురస్కరించుకొని గురువారం హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, ఎంపీ కడియం కావ్య వరంగల్ సిపి అంబర్ కిషోర్‌ఝా, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య చేతుల మీదుగా శాయంపేట సర్కిల్ సిఐ పి.రంజిత్ రావు ఉత్తమ పురస్కారాన్ని అందుకున్నారు. ఇటీవల కాలంలో సిపి చేతుల మీదుగా కఠిన సేవ పురస్కారాన్ని అందుకున్నారు. మంచిర్యాల పట్టణానికి చెందిన రంజిత్‌రావు 2012 లో ఎస్సైగా పోలీస్ శాఖలో చేరి, 12 ఏళ్ల పాటు వివిధ జిల్లాల్లో సమర్థవంతంగా పనిచేసి, ప్రస్తుతం శాయంపేట సర్కిల్ సిఐగా విధులు నిర్వర్తిస్తున్నారు. శాయంపేట పోలీస్‌స్టేషన్‌లో పోలీస్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న ప్రసాద్ ఉత్తమ పురస్కారం అందుకున్నారు.

ఉత్తమ పురస్కారాలు అందుకున్న సిఐ రంజిత్ రావు, కానిస్టేబుల్ ప్రసాద్‌లను పరకాల ఏసిపి కిషోర్ కుమార్, శాయంపేట ఎస్సై ప్రమోద్ కుమార్, సిబ్బంది అభినందించారు. ఎంపీడీవో కార్యాలయంలో టైపిస్టుగా విధులు నిర్వర్తిస్తున్న శరత్ కుమార్ ఉత్తమ పురస్కారాన్ని అందుకున్నారు. శరత్‌ను ఎంపీడీవో ఫణిచంద్ర, ఎంపీఓ రంజిత్ కుమార్, ఏపీఓ కీర్తి అనిత, తోటి ఉద్యోగులు అభినందించారు.

ఉత్తమ పోలీస్ అధికారిగా ఎస్సై కొంక అశోక్

నవతెలంగాణ-దామెర



సేవయే పరమావధిగా భావించి పనిచేసే ఉద్యోగులకు గుర్తింపుగా స్వాతంత్ర దినోత్సవము ను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం యేటా ఇచ్చే ఉత్తమ పోలీస్ అధికారి అవార్డు దామెర ఎస్సై కొంక అశోక్ దక్కింది. ఈ అవార్డు రాష్ట్ర మంత్రివర్యులు కొండా సురేఖ, కమిషనర్ అంబర్ కిషోర్ ఝా చేతుల మీదుగా అందుకున్నారు .ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ అవార్డు బాధ్యతలను మరింత పెంచిందని సమర్థవంతంగా పట్టుదలతో ప్రజలకు సేవలందిస్తామన్నారు. ఎస్సై అశోక్‌కు అవార్డు రావడంతో మండల ప్రజలు అధికారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ప్రెస్‌క్లబ్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-హనుమకొండ

78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగ రాజు జాతీయ జెండా ఎగురవేసి జాతీయ గీతాలాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్లబ్ ఆదాయం పెంచుతాం, సభ్యులకు పంచుతాం అనే నినాదాన్ని ఆచరిస్తూ తమ కమిటీ క్లబ్ ఆదాయాన్ని పెంచిందని, క్లబ్ అభివృద్ధి, సభ్యుల సంక్షేమం విషయంలో స్పష్టమైన ప్రణాళికతో ముందుకెళతామన్నారు. వ్యక్తులకోసం కాకుండా గౌరవ సభ్యులందరి కోసం పని చేస్తామని ప్రకటించారు. ఒకరిద్దరు వ్యక్తులు పనికట్టుకుని క్లబ్ కార్యవర్గంపై నిరాధార ఆరోపణలు చేస్తూ వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తున్నారని వాటిని గౌరవ సభ్యులు గమనించాలని కోరారు. సభ్యులకిచ్చిన హామీలను అమలు చేస్తామని ప్రకటించారు. మాజీ అధ్యక్షులు పీవీ మదన్‌మోహన్, గడ్డం కేశవమూర్తిలు మాట్లాడుతూ గత సాంప్రదాయాలను ప్రస్తుత క్లబ్ కార్యవర్గం కొనసాగిస్తున్నదని, క్లబ్‌అభివృద్ధికి తమ సహకారం ఉంటుందన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, కోశాధికారి బొల్ల అమర్, ఉపాధ్యక్షులు గోకారపు శ్యాంకుమార్,బోడిగె శ్రీను,దుర్గాప్రసాద్, అల్లం రాజేశ్ వర్మ, యంసాని శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీలు వలిశెట్టి సుధాకర్, పొడిచెట్టి విష్ణువర్ధన్, ఈసీ మెంబర్లు హరీష్,అంజి, శ్రీకాంత్,దిలీప్, ఎండీ.నయీం, సంజీవయ్య, యూనియన్ నేతలు తోట సుధాకర్, బానోతు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్ భూపాలపల్లి
శుక్రవారం ఆగస్టు 16, 2024
www.navatelangana.com

గాంధీ పోరాట ఫలితమే 'స్వాతంత్య్రం'

మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

గాంధీ పోరాట ఫలితంగా అహింసా మార్గంలో భారతదేశానికి స్వాతంత్య్రం సిద్ధించిందని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. 78వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురష్కరించుకుని భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో తెలంగాణ బొగ్గు గని కార్మికుల సంస్థ ఏర్పాటు చేసిన స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. అనేక పోరాటాలు చేసి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకుని పదేండ్లు దేశంలోనే అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా తెలంగాణను తీర్చిదిద్దినట్టు చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధికి, సంక్షేమ రంగాల్లో అభివద్ధి సాధించదానికి ప్రతి ఒక్కరం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సేగ్గం వెంకట్రాణి, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ బుర్ర రమేష్, కౌన్సిలర్లు బద్ది సమ్మయ్య బానోతు రజిత, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్య్ర దినోత్వవం వేడుకలు



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

78వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం జిల్లా కేంద్రంలోని పురపాలక సంఘ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను మునిసిపల్ చైర్‌పర్సన్ సేగ్గం వెంకటరాణి ఆవిష్కరించారు. మున్సిపల్ కమిషనర్ టి రాజేశ్వర్, మునిసిపల్ వైస్ చైర్మన్ జి హరీష్, కౌన్సిలర్లు కోఆప్షన్స్ సభ్యులు కార్యాలయపు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎంజీఎం హైస్కూల్‌లో...

నవతెలంగాణ గణపురం



మండలంలోని చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధి ఎంజీఎం హైస్కూల్‌లో గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. చెల్పూర్ బస్టాండ్ వరకు ప్రభాతభేరితో విద్యార్థులు పరేడ్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం విశిష్ట అతిధులకు, తల్లిదండ్రులకు ఘన స్వాగతం పలికారు. వివిధ రకాల సాంస్కృతిక ప్రదర్శనలు, నృత్యాలు, స్వా తంత్య్ర సమరయోధుల వేషధారణలతో కన్నుల పండుగగా ఆద్యాంతం అ లరించారు. పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ స్వా తంత్య్రం పొందినప్పటి నుండి భారతదేశం సైన్స్ అండ్ టెక్నాలజీ ,అంతరిక్ష అన్వేషణ వంటి రంగాలలో అద్భుతమైన పురోగతిని సాధిస్తుందన్నారు. మన దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, భారతదేశ అభివృద్ధికి సహ కరించాలన్నారు. దేశ సంస్కృతి విలువలను కాపాడుకుంటామని ప్రతిజ్ఞ చేయాలని అన్నారు. డైరెక్టర్లు గ్యాదంగి, తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలు వేరు శ్రీనివాస్, ప్రిన్సిపాల్ మధుకర్ పాల్గొన్నారు.

జాతీయ జెండా ఆవిష్కరించిన తహసీల్ధార్

నవతెలంగాణ-చిట్యాల



78వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు మండల కేంద్రంతో పాటు మం డలంలోని అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ కార్యాల యంలో తాసిల్దార్ హేమ, పోలీస్ కార్యాలయంలో సీఐ మల్లేష్ యాదవ్, ఎంపీడీవో కార్యాలయంలో మండల స్పెషల్ ఆఫీసర్ వసుమతి, మండల కేంద్ర కూడలి వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, బీఆర్ఎస్ ఆధ్వర్యంలో టౌన్ అధ్యక్షుడు బుర్ర శ్రీధర్ గౌడ్, బీజేపీ ఆధ్వ ర్యంలో బుర్ర వెంకటేష్, ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు కొత్తపల్లి రాము, చిట్యాల సివిల్ దవాఖానాలో ఇన్చార్జి సూపర్డెంట్ శ్రీకాంత్, పిఎసిఎస్ ఆవరణలో చైర్మన్ క్రాంతి కుమార్ రెడ్డి, వివిధ కుల సంఘాలు, పార్టీల నాయకులు, గ్రామాల్లో స్పెషల్ ఆఫీసర్లు యూత్ అధ్యక్షులు నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు.



సింగరేణి ఆధ్వర్యంలో....

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో గురువారం 78వ స్వా తంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సింగరేణి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏరియా జీఎం హుస్సేన్ హాజరయ్యారు. ముందుగా జీఎం కార్యాలయంలో, తదుపరి మిలీ నియం క్వార్టర్స్ గ్రౌండ్‌లో జరిగిన కార్యక్రమంలో జాతీయ జెండాను ఆవి ష్కరించారు. అనంతరం తన ప్రసంగంలో పలు విషయాలు వెల్లడించారు. ఏరియాలో ఉత్తమ సేవలందించిన ఉద్యోగులని సత్కరించారు. విద్యా ర్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

నవతెలంగాణ వార్షికోత్సవ ప్రత్యేక సంచిక ఆవిష్కరణ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



నవతెలంగాణ 9వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ముద్రించిన ప్రత్యేక సంచికను తెలంగాణ రాష్ట్ర అటవీ అభివద్ధి కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు , జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆవిష్కరించారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడి యంలో జరిగిన 78వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల అనంతరం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పత్రిక యాజ మాన్యానికి, విలేకరులకు, పాఠకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ స్టాఫ్ రిపోర్టర్ ఎర్రం సతీష్ కుమార్, టౌన్ రిపోర్టర్ పుల్ల సజన్, ఆయా శాఖల జిల్లా అధికారులు ఉన్నారు.

78 వసంతాల స్వాతంత్య్రమే స్ఫూర్తి



సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పాలన

తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య

అంగరంగ వైభవంగా 78వ స్వాతంత్య్ర దినోత్సవ సంబరాలు

ఉత్తమ ఉద్యోగులకు అవార్డులు అందజేత

నవతెలంగాణ-భూపాలపల్లి

రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి జరుగుతుందని 78 వ సంతాల స్వాతంత్య్రమే స్ఫూర్తి అని, సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పాలన కొనసాగుతుందని రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో జరిగిన 78వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకులకు వీరయ్య ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జిల్లాలో జరిగిన అబివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ప్రసంగించారు. ప్రజాపాలన దరఖాస్తుల్లో పొరపాట్లును సరి చేసేందుకు ఎంపిడిఓ, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజా పాలన సహాయక కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. దేశంలో ఏ ప్రభుత్వం చేయని గొప్ప కార్యక్రమాన్ని రైతు రుణమాఫి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని అన్నారు. రెండు విడతలుగా చేసిన రుణమాఫీలో 25వేల256 మంది రైతులకు రూ.194కోట్ల56లక్షలు మాఫీ జరిగిందని తెలిపారు.

జిల్లాలో 83వేల745మంది రైతులకు బీమా చేశామని అన్నారు. మరణించిన 317 మంది రైతులకు 15 కోట్ల 85 లక్షలు బీమా పరిహారం చెల్లించామని తెలిపారు. నిరుపేదల సొంతింటి కల నిజం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని చేపట్టామని, మన నియోజకవర్గానికి 3,500 గృహాలు మంజూరు కానున్నాయని తెలిపారు. 265 పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన పనులు చేపట్టామని అన్నారు. గణపురం మండలం, మైలారం గ్రామంలో 60 ఎకరాలలో పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు శంఖుస్థాపన జరిగిందని అన్నారు. అలాగే సబ్సిడీ రుణాలపై వివరించారు. రామప్ప చెరువు నుండి ములుగు, ఘన్పూర్ వరకు 20 కోట్లతో చేపట్టిన డైరెక్ట్ ఫీడర్ ఛానల్ పనులు పురోగతిలో ఉన్నాయని, 10.21 కోట్లతో చేపట్టిన చలివాగు ప్రాజెక్టు పునరుద్ధరణ పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. చిట్యాల, టేకుమట్ల, మొగుళ్లపల్లి మండలాల్లో మిర్చి పండించే 381 మహిళా రైతులకు 3 లక్షల మంజూరుతో ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ చేర్పాటు చేశామని, 10 మండలాల్లో కస్టం హైరింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అలాగే 26.128 లక్షల మొక్కలు నాటడం లక్ష్యాన్ని నిర్దేశించినట్లు తెలిపారు. అనంతరం వివిధ శాఖల అభివృద్ధిపై వివరించారు. పెరుగుతున్న జనాభాకను గుణంగా మున్సిపాలిటీలో మౌలిక సదుపాయాలు కల్పనకు 1.20 కోట్లతో రెడ్ క్రాస్ భవనం, మురుగు కాల్వలు విర్మాణం వంటి వివిధ అభివద్ధి పనులు చేపట్టామని అన్నారు. అనంతరం స్వాతంత్య్ర సమరయోధులను ఘనం గా సత్కరించారు. వివిధ పాఠశాల విద్యార్థులు దేశభక్తిని పెంపొందించే విధంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమా లను తిలకించారు. ప్రతిభ చాటిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. వివిద ప్రభుత్వ శాఖలలో ఉత్తమ సేవలు అందించిన ప్రభుత్వ ఉద్యోగులకు ప్రసంసా పత్రా లను అందజేశారు. అలాగే శాఖల ద్వారా ఎంపిక చేసిన లబ్ది దారులకు అసెట్స్ పంపిణీ చేశారు. అభివృద్ధి సంక్షేమ కార్య క్రమాలపై ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. భూపా లపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, అదనపు కలెక్టర్ వెం కటేశ్వర్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వారి త్యాగాలు వెలకట్టలేనివి : జిల్లా కలెక్టర్

స్వాతంత్య్ర సమరయోధుల త్యాగాలు వెలకట్టలేనివని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఐడిఓసి, కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుతో కలిసి జెడ్పీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్య్ర సమరయోధుల త్యాగాలతో ఏర్పడ్డ దేశంలో నేడు ప్రజలు ప్రశాంత జీవనం గడుపు తున్నారని, స్వయం పాలనలో భారత దేశం ఎంతో అభి వృద్ధి చెందు తుందన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ వెంక టేశ్వర్లు, సిపిఓ శామ్యూల్, ఉద్యాన అధికారి సంజీవ రావు, డిఎంఎస్ఓ డాక్టర్ మధుసూదన్, జడ్పీ సీఈవో విజయలక్ష్మి, కలెక్టరేట్ ఏఓ ఖాజా, ఆర్డిఓ మంగిలాల్ పాల్గొన్నారు.

జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

భూపాలపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 78వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంతో మంది త్యాగాల ఫలితమే నేడు భారత స్వాతంత్య్ర దినోత్సవమని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో అన్ని వర్గాల ప్రజలకు లబ్ది చేకూరేలా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, రవీందర్, సజ్జనపు స్వామి, కాంగ్రెస్ జిల్లా నాయకులు రామినేని రవీందర్, బుర్ర కొమురయ్య, అంబాల శ్రీనివాస్, అప్పం కిషన్, పట్టణ అధ్యక్షుడు దేవన్ తదితరులు పాల్గొన్నారు.







వారి సేవలు చిరస్మణీయం : జిల్లా ఎస్పీ

స్వాతంత్య్ర సమరయోధుల సేవలు చిరస్మరణీయం అని, వారి త్యాగాలతో ఏర్పడ్డ దేశంలో నేడు ప్రజలు ప్రశాంత జీవనం గడుపుతున్నారని, స్వయం పాలనలో మన దేశం ఎంతో అభివద్ధి చెందిందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి ఎస్పీ జాతీయ జెండాను ఆవిష్కరించారు. జిల్లాను డ్రగ్ ఫ్రీ మార్చేందుకు పనిచేయాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు సమర్థవంతంగా పనిచేయాలన్నారు. భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు, డీపీఓ ఏవో వసిం ఫర్హాన, సూపరింటెండెంట్ సతీష్, ఇన్‌స్పెక్టర్లు వసంత్ కుమార్ నరేష్ కుమార్, రత్నం, రామచంద్రరావు, మల్లేష్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న 'ఇంటింటా ఇన్నోవేషన్'

స్వాతంత్య్రదినోత్సవ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన ఇంటింట ఇన్నోవేటర్ వినూత్న ఆవిష్కరణ స్టాల్ ఆకట్టుకుంది. రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, కలెక్టర్ రా హుల్ శర్మ, అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు. స్వాతంత్య్ర వేడుకలు సందర్భంగా ఏర్పాటు చేసిన ఇన్నోవేషన్ స్టాల్ విశేషంగా ఆకట్టుకున్నది. తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ నిర్వహిస్తున్న ఇంటింటి ఇన్నోవేషన్ ప్రదర్శనకు జిల్లా నుండి 30 ఆవిష్కరణలు వచ్చాయని ఆయన తెలిపారు. ఉత్తమ ఆవిష్కరణలు రూపొందించిన ఆవిష్కర్తలను అభినందించారు. ఇన్నోవేషన్ సెల్ డిస్ట్రిక్ కో ఆర్డినేటర్ జాడి నరేందర్, ఈడీఎం శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



మల్హర్‌రావు : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శ్యాం సుందర్, తహసీల్ధార్ కార్యాలయంలో తహసీల్ధార్ రవికుమార్, పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ ఇప్ప మొండయ్య, కొయ్యూర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ నరేశ్, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ విజయదేవి, కొయ్యూర్ రేంజ్ కార్యాలయంలో రేంజర్ ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి రాజు, పశు వైద్యశాలలో వైద్యాధికారి జగపతి రావు ముఖ్వెన్నెల జెండాను ఎగురవేశారు. మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్‌రావు, సింగిల్ విండో వైస్ చైర్మన్ ప్రకాష్‌రావు, డైరెక్టర్ తిరుపతిరావు, రమేష్ పాల్గొన్నారు.





మహదేవపూర్ : మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో గురువారం మండల ప్రత్యేక అధికారి నరసిం హరావు జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. ఎంపీడీవో వెంకటేశ్వర్లుతో కలిసి వారు మాట్లాడారు. డిజిటల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా వంటి కార్యక్రమాల ద్వారా దేశం ఆర్థికంగా బలోపేతం కావడానికి కృషి చేయాలన్నారు.

మహదేవపూర్ మండలంలో పనిచేయుచున్న పంచాయతీరాజ్ ఇంజనీర్ రవీందర్ గారికి, ఉపాధి హామీ పథకం కింద విధులు నిర్వహిస్తున్న కే.శ్రీనివాస్ జూనియర్ ఇంజనీర్ గారికి, ఎలికేశ్వరం గ్రామపంచాయతీ కార్యదర్శి డి గాయత్రి ముగ్గురికి జిల్లాలో ఉత్తమ అధికారులు ఎంపిక య్యారని ఎంపీడీవో తెలిపారు. మాజీ ఎంపీపీ రాణి, పర్యవేక్షకులు, శ్రీధర్‌బాబు మాజీ మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, సెర్ప్ కార్యాలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు ు పాల్గొన్నారు.



రిటైర్డ్ సింగరేణి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో


కోల్‌బెల్ట్ : స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భూపాలపల్లి సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 78 వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సంఘం అధ్యక్షులు గుండేటి సమ్మయ్య హాజరై జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులందరికీ పెన్షన్ 50శాతం పెంచాలని , దిగిపోయిన కార్మికులకు తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని, ప్రతి కార్మికునికి 200 గజాల ఇంటి స్థలం లేదా ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని పలు డిమాండ్లతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పోస్ట్ కార్డులు రాసి , పోస్ట్ కార్డు ఉద్యమం సింగరేణి వ్యాప్తంగా చేపట్టాలన్నారు. మాడుగుల సమ్మిరెడ్డి ఉపాధ్యక్షులు, కొండపాక సాంబయ్య సెక్రటరీ, గాజర్ల కుమారయ్య, గోలి మోహన్ రెడ్డి, తోట రాజయ్య, సముద్రారెడ్డి, రామస్వామి, నల్వాల రాజయ్య, పోసి రెడ్డి, భీమయ్య, జీల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



గణపురం : మండలం చెల్పూర్ 78 వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ లో త్రివర్ణ పతాకాన్ని చీఫ్ ఇంజనీర్ ముస్త్యాల సిద్ధయ్య ఎగరవేశారు. స్వాతంత్య్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుల ఆశయ సాధనకోసం ప్రతి ఒక్కరు పునరంకితం కావాలని అన్నారు. అన్ని విభాగాల సూపరింటెండింగ్ ఇంజనీర్లు, ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు, వివిధ ట్రేడ్ యూనియన్స్, అసోసియేషన్స్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కెటిపిపి ముఖద్వారం అంబేద్కర్ వద్ద ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు ఏర్పాటు చేసిన త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అలాగే ప్రధాన రహదారి కెటిపిపి గేట్ ఎదురుగా తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం హెచ్ -58 జెన్ కో అధ్యక్షులు ఎలకంటి రగోత్తం రిజినల్ కమిటీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు గణపురంలో ఎస్సై రేఖ అశోక్. ఎంపీడీవో కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ నరేష్, తాసిల్దార్ కార్యాలయంలో మురళీ ధర్‌రావు, బీఆర్ఎస్ కార్యాలయంలో మోతె కరుణాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రేపాక రాజేందర్ ఆర్ ఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు నడిగోట్టి రాములు తదితరులు జెండావిష్కరించారు.

దేశ ప్రగతి కోసం ఐక్యంగా పనిచేయాలి


భూపాలపల్లి టౌన్ : దేశ ప్రగతి కోసం కులమత బేధాలు లేకుండా కలిసి పనిచేయాలని దాసరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ కిరణ్ అన్నారు. గురువారం 78వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురష్కరించుకొని ప్రధాని ఇచ్చిన పిలుపు హర్ ఘర్ తిరంగా మేరకు భూపాలపల్లి లోని దాసరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు దాసరి కిరణ్ అధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో జాతీయ జెండాలను పంపిణీ చేశారు. దాసరి ఫౌండేషన్ సభ్యులు రజనీకాంత్, రాజేష్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.



టేకుమట్ల : గురువారం 78వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల సందర్భంగా తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ విజయలక్ష్మి ఎంపీడీవో కార్యాలయంలో మండల స్పెషల్. అధికారి శైలజ, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై ప్రసాద్, విద్యుత్ కార్యాలయంలో ఏఈ మణిదీప్, అన్ని గ్రామ పంచా యతీలలో గ్రామ స్పెషల్ అధికారులు, బిఆర్ఎస్ పార్టీ ఆధ్వ ర్యంలో మండల పార్టీ అధ్యక్షుడు సట్ల రవి గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ జాతీయ జెం డాను ఆవిష్కరించారు. ఎంపీడీవో అనిత, ఎ ఎస్సై ఇంతి యాజ్, రెవెన్యూ అధికారులు విజయ్, సంతోష్ బాబు, జూనియర్ అసిస్టెంట్లు, ఆయా కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.







రేగొండ : స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్వేతారావు, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై సందీప్ కుమార్, బి ఆర్ ఎస్ కార్యాలయంలో అధ్యక్షులు అంకం రాజేందర్, బిజెపి కార్యాలయంలో అధ్యక్షులు దాసరి తిరుపతి రెడ్డి, యువజన కార్యాలయంలో ఆయా అధ్యక్షులు జెండా ఆవిష్కరణ చేసి సంబరాలను జరుపుకున్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిశిధర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కొలెపాక బిక్షపతి సామల, పాపిరెడ్డి మైస సృజన్, బిజెపి నాయకులు పెండేల రాజు, సురేందర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



చిట్యాల: తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ హేమ, పోలీస్ కార్యాలయంలో సీఐ మల్లేష్ యాదవ్, ఎంపీడీవో కార్యాలయంలో మండల స్పెషల్ ఆఫీసర్ వసుమతి, మండల కేంద్ర కూడలి వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో టౌన్ అధ్యక్షుడు బుర్ర శ్రీధర్ గౌడ్, బిజెపి పార్టీ ఆధ్వర్యంలో బుర్ర వెంకటేష్, ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు కొత్తపల్లి రాము, చిట్యాల సివిల్ దవాఖానాలో ఇన్చార్జి సూపర్డెంట్ శ్రీకాంత్, పిఎసిఎస్ ఆవరణలో చైర్మన్ క్రాంతి కుమార్ రెడ్డి, వివిధ కుల సంఘాలు, పార్టీల నాయకులు, గ్రామాల్లో స్పెషల్ ఆఫీసర్లు యూత్ అధ్యక్షులు నాయకులు గురువారం స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు.





సీఐ మల్లేష్ యాదవ్‌కు ఉత్తమ సేవా అవార్డు

నవతెలంగాణ-చిట్యాల

78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా చిట్యాల మండలంలో సిఐగా విధులు నిర్వహిస్తున్న మల్లేష్ యాదవ్ కు ఉత్తమ ఉద్యోగి సేవా అవార్డు ప్రకటించారు. గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో తెలంగాణ అటవీ అభివద్ధి చైర్మన్ వీరయ్య ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు సిఐకి శుభాకాంక్షలు తెలిపారు.

ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా ఎంబాడీ స్వామి

నవతెలంగాణ-టేకుమట్ల



మండలంలోని ఎంపేడు గ్రామ పంచాయతీ కార్య దర్శిగా విధులు నిర్వహిస్తున్న ఏంబాడీ స్వామి ఉత్తమ పం చాయతీ అధికారి అవార్డుకు ఎంపిక కావడం జరిగింది. కాగా గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు,జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ చేతుల మీదుగా అవార్డును అందచేశారు.

అమరవీరుల స్ఫూర్తితో హక్కులను సాధించుకుందాం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



అమరవీరుల స్ఫూర్తితో కల్లు గీత కార్మికుల హక్కు లను సాధించుకుం దామని జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకటమల్లయ్య అన్నారు. చిల్పూర్ మండల కేంద్రంలో శ్రీరేణుకా ఎల్లమ్మ ప్రాంగణంలో కల్లుగీతా కార్మిక సంఘం మండల అధ్యక్షులు గణగోని రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా కేజీకేఎస్ జిల్లా అధ్యక్షుడు కుర్ర ఉప్పలయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకటమల్లయ్య పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కల్లుగీత కార్మికుల హక్కుల కొరకు పోరాడి అమరులైన సంఘం నాయకులను యాది చేసుకుంటూ,కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆగస్టు 2న బొలగాని పుల్లయ్య 36 వ వర్ధంతి నుంచి 18న సర్దార్ సర్వాయి పాపన్న 374 వ జయంతి వరకు అమరుల యాదిలో గీతన్నల చైతన్య యాత్ర ప్రతీ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని అన్నారు. జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలని అన్నారు. గత ప్రభుత్వం భూమి కొనుగోలు పథకంలో 439 సొసైటీలకు 5 ఎకరాల చొప్పున భూములు ఇచ్చారని, జీఓ 560 ప్రకారం ప్రభుత్వ స్థలం ఉన్నచోట కొన్ని సొసైటీలకు పట్టాలిచ్చారని గుర్తుచేశారు. కాగా స్థలాలన్నిటిని, ఆధీనంలోకి తీసుకొని చెట్ల పెంపకం చేపట్టాలన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కంకటి రాజయ్య, జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్, వడ్లకొండ వెంకటేష్, మహేందర్, మాచర్ల ప్రవీణ్, సమ్మయ్య, శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి చైర్మన్ మోడం విజయభాస్కర్, తాళ్లపల్లి బొందయ్య, రంగు రవి, పొన్నం కుమార్, సట్ల లింగయ్య, నారగోని వెంకన్న, సట్ల రమేష్, తాళ్లపల్లి వెంకటేశ్వర్లు, టిసిఎస్ అధ్యక్షులు రవి, మూల వైకుంఠం, మాటూరి కిరణ్, బాలక్రిష్ణయ్య, ఉమ్మగోనితదితరులు పాల్గొన్నారు.

వైద్య ఖర్చులకోసం ఆర్థిక సాయం

నవతెలంగాణ-బచ్చన్నపేట



మండలంలోని కొన్నె గ్రామంలో పాసికంటి పురుషోత్తం భార్య పాసికంటి హేమలత ఆరోగ్య పరిస్థితి బాగోలేక ఎయిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న కోడూరు శివకుమార్‌గౌడ్‌కు సొంత చిన్ననాటి మిత్రుడు కావడంతో పాసికంటి పురుషోత్తం ఇంటికి వెళ్లి వారి కుటుంబానికి భరోసా కల్పిస్తానని మనోధైర్యం చెప్పి వారి ఆర్థిక పరిస్థితి చూసి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5వేలు అందించారు. ఈ కార్యక్రమంలో తాటికొండ రామాంజనేయులు, తేలుశ్రీనివాస్,చెవిటి శ్రీకాంత్, ఎండి ఇమ్రాన్, బింగి భరత్, కుందారం గోపాల్ పాల్గొన్నారు.

కేంద్ర మంత్రిని కలిసిన చైర్మన్ నరేష్ కుమార్

నవతెలంగాణ-బచ్చన్నపేట



వాస్విక్ ఫౌండేషన్ చైర్మెన్ నిడిగొండ నరేష్ కుమార్ కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్‌ను గురువారం వారి నివాసం శాస్త్రిభవన్ లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి భారత స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలంలోని నెల్లుట్ల గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన కొండ నరసింహులు కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయంగా రూ.5 వేలు పోరెడ్డి మల్లారెడ్డి గురువారం అందించారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ ఇన్చార్జి సదానందం గౌడ్ , నాయకులు నర్సింగ రమేష్ , కొయ్యడ రామచంద్రం గారు, కండకంచి గట్టయ్య , పెరబోయిన మధు, మాజీ వార్డ్ మెంబర్ యేనగందుల భాస్కర్, కొయ్యడ సుమన్, యూత్ నాయకులు ఎడ్ల ఉమేష్, బంద్రు శ్రీకాంత్, సాయిసందీప్, గాడిపెల్లి రామలింగం ,బోట్ల శ్రీనివాస్, దుస్సా పాపయ్య ప్రసాద్, వెంకటేష్ తదితరులు పాలొగొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మండలంలోని రంగరాయిగూడెం గ్రామంలో కొలిపాక లక్ష్మయ్య మరణించగా, గురువారం రజక వత్తిదారుల సంఘం నాయకులు మతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు మైలారం వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు జ్యోతి, ఉపేందర్, సర్దార్, అశోక్, రజక సంఘం అధ్యక్ష, కార్యదర్శి పద్మాకర్, భాను, రాపర్తి సోమయ్య, చందర్, రఘురాములు, రవి, కొండల్, అనిల్, భాస్కర్, యాకయ్య, నరేష్, శేఖర్, వెంకటయ్య, జ్యోతి, వెంకటయ్య, అశోక్, పొలాస సురేష్, సాంబయ్య, కిట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు బహుమతులు అందజేత

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలం లోని మాణిక్యపురం గ్రామంలో సాయిరాం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని గ్రామస్థాయి మహిళలకు, యువకులకు వాలీబాల్, కబడ్డీ, క్రికెట్ క్రీడలు నిర్వహించారు. గురువారం స్వతంత్ర దినోత్సవం సందర్భంగా విజేతలకు దాతలు మాజీ జడ్పిటిసి గుడి వంశిదర్‌రెడ్డి, విజయపాలకేంద్రం చైర్మెన్ రాగం నారాయణ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో చౌదరపల్లి విజయ భాస్కర్, యూత్ అధ్యక్షుడు హరీశ్, సుదర్శన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శరత్ రెడ్డి, సురేష్, కరుణాకర్, సత్యానారాయణ ,మండల నాయకులు దుసరి గణపతి , కొల్లూరి శివకుమార్ , గంగాధర్ , అంజనేయులు ఇతర నాయకులు ఉన్నారు

ఘనంగా తీజ్ పండుగ ఉత్సవాలు

నవతెలంగాణ-దేవరుప్పుల



డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ ఆధ్వర్యం లో మాధపురం తూర్పు తండలో ఘనంగా తీజ్ పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగన్, శ్రీను, యా కు, జింలాల్, నర్సిమా, భద్రు, ననుక ,బిచ్యా , మేగ్య ,అమర్సింగ్ ,సత్తమ్మ ,భులీ, వినోద ,రంగి ,జ్యోతి తదితర గిరిజనులు ఉన్నారు. లక్ష్మణ్ తండాలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి పాల్గొని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో నాయకులు దయాకర్, చింత రవి, రాంసింగ్, ఎల సోమసుందర్, తిరుమలేష్, యాకయ్య, కోటయ్య, సుధాకర్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు .

పాము కాటుతో వ్యక్తి మృతి

నవతెలంగాణ-నర్మెట్ట



పాము కాటుతో వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలోని గండిరామ వరం గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండలంలోని గండి రామవరం గ్రామంలో రైతు అక్కల పోషయ్య (54) అనే రైతుతనకున్న బర్రె ను తీసుకురావడానికి సాయంకాలం బావి దగ్గరకు వెళ్ళాడు. తన పనిలో నిమగ్నమైన పోషయను పాము కరిచిన కాసేపటికి మరణించాడు. రైతు మృతితో కుటుంబంలో, గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

ఉత్తమ అవార్డు గ్రహీత కృష్ణమూర్తి శర్మ

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని జీడికల్ గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల మాజీ చైర్మన్ పొర్నది కృష్ణమూర్తిశర్మకు జిల్లా స్థాయిలో ఉత్తమ దాతగా అవార్డు లభించింది. గురువారం స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే ఐలయ్య, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా చేతుల మీద అవార్డును తీసుకున్నారు. మండల, గ్రామ ప్రజలు, అధికారులు అభినందించారు.

స్వాతంత్ర్య వేడుకల్లో ఉద్యమకారులను మరిచిన యంత్రాంగం

డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



జిల్లా కలెక్టర్ సారథ్యంలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో జిల్లా సాధన కోసం ఉద్యమించిన ఉద్యమకారులను మరిచారని, జనగామ జిల్లా ఉనికిలో ఉన్నంతకాలం జిల్లా సాధకులను స్వాతంత్ర్య, గణతంత్ర వేడుకల సందర్భంగా గౌరవించి, సత్కరించాలని జిల్లా సాధన ఉద్యమకారుడు డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన 33 జిల్లాల్లో పోరాడి సాధించుకున్న జిల్లా జనగామ ఒకటేనని, పార్టీలకు అతీతంగా ఆరుట్ల దశమంతరెడ్డి, మంగళంపల్లి రాజు, తాను నాయకత్వం వహిస్తూ అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని జిల్లా కోసం ఉద్యమించినట్లు తెలిపారు. 6 నెలలపాటు నిత్యము రోడ్ల మీద ఉద్యమించామని, ఆఖరుకు 8 రోజులపాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి జిల్లాను సాధించుకున్నామన్నారు.

స్వాతంత్ర్య, గణతంత్ర వేడుకల సందర్భంగానే కాకుండా ప్రభుత్వపరంగా నిర్వహించే ఏ కార్యక్రమంలోనైనా జిల్లా సాధకులను గౌరవించాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

ప్రజలకిచ్చిన ప్రతీహామీని నెరవేరుస్తున్నాం







- ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య
- ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-జనగామ

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం నాడు జిల్లా కేంద్రంలోని ధర్మకంచ మినీస్టేడియంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్, అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్, డీసీపీ రాజమహేంద్రనాయక్, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, ఘన్‌పూర్(స్టేషన్) ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిలతో కలి సి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యలు పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం పోలీసు కవాతులో పాల్గొని, గౌరవ వందనాన్ని స్వీకరించారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఐలయ్య మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుదన్నారు. ఇందిరమ్మ గ్రామ సభలు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి పథకాలను అమలు చేస్తుందన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు అభయహస్తం హామీలను ఒక్కొక్కటిగా అమలు చేయడం ప్రారంభించిందని, ఉచిత బస్సు ప్రయాణం, మహాలక్ష్మి పథకం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం, గృహజ్యోతి పథకం, తదితర పథకాలతో ప్రజలకు లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు. అనంతరం జిల్లాలో ఉత్తమ సేవలను అందించిన ఉద్యోగులను ఎంపిక చేసి, వారికి ప్రశంసాపత్రాలను అందజేశారు. అలాగే ఆగస్టు 5 నుంచి 9వ తేదీ వరకు నిర్వహించిన స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా జిల్లాస్థాయిలో ఉత్తమ మూడు గ్రామపంచాయతీలు చీటకోడూరు, చిల్పూర్, పాలకుర్తిలు, అలాగే ఉత్తమ మూడు మండలాలు జనగామ, జఫర్‌గడ్, కొడకండ్లను ఎంపిక చేయగా, జనగామ పురపాలికకు సంబంధించి 15, 25, 28, 4, 6, 16 ఆరుఉత్తమ వార్డులను ఎంపికచేసి, మండల ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులకు ప్రశంసాపత్రాలను అందజేశారు.

అనంతరం ఈ వేడుకల సందర్భంగా ఆగస్టు 12వ తేదీ నుంచి 14వ తేదీ వరకు జిల్లా స్థాయిలో నిర్వహించిన క్రీడలు, ఆటల పోటీల్లో మహిళల విభాగం (చెస్)లో కె.సంధ్యరాణి, (మ్యూజికల్ చైర్)లో కె. సంధ్య రాణి, (లెమన్ అండ్ స్పూన్)లో వై. రత్న కుమారి, (100 మీ. స్పీడ్ వాకింగ్)లో ఎం.రాధిక, (కబడ్డీ)లో ఎం.మౌనిక టీం, (టగ్ ఆఫ్ వార్)లో పీ. అరుణ టీంలు గెలుపుండగా వారికి బహుమతులను అందజేశారు. అదేవిధంగా పురుషుల విభాగం (లాంగ్ జంప్)లో ఎం. ప్రశాంత్, (బ్యాడ్మింటన్)లో బీ. హరీష్, కె. శ్రీకాంత్, (వాలీ బాల్) వీ.అశోక్ టీం, (100 మీ. రన్)లో బీ. రేవంత్, (కబడ్డీ)లో ఎం. సోమల్లు టీం, (టగ్ ఆఫ్ వార్)లో ఏ. శ్రీధర్‌టీం, (క్రికెట్)లో జనగామ డివిజన్ లు గెలుపొందారు. వీరందరికీ మెడల్స్‌తో పాటు కప్పులను అందజేశారు.

అనంతరం స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజ్ కింద రూ. 25 కోట్ల చెక్కును, స్త్రీనిధి కింద రూ. 2 కోట్ల చెక్కును, మెప్మా నుంచి రూ. 7.36 కోట్ల చెక్కులను మహిళలకు అందజేశారు.

అనంతరం వివిధ శాఖల వారు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించి, అభివద్ధి, సంక్షేమం కార్యక్రమ వివరాలను అడిగితెలుసుకొని వారిని ఎంతగానో అభినందించారు. అలాగే వ్యవసాయ శాఖ వారు ఏర్పాటు చేసిన పొలాలకు పురుగుమందుల పిచికారీ విధానాన్ని డ్రోన్ ద్వారా స్వయంగా పరిశీలించారు. అంతకుముందు జిల్లాలోని సమీకత కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థులు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

అందరికీ ఉచిత విద్య, వైద్యం అనే నినాదం రావాలి

- కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఎమ్మెల్యే కడియం శ్రీహరి ధ్వజం



నవతెలంగాణ-స్టేషన్ ఘన్‌పూర్

అందరికీ ఉచిత విద్యా, వైద్యం నినాదం రావల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. 78వ స్వాతంత్య దినోత్సవ సందర్భంగా నియోజక వర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతీ భారతీయుడి హృదయం గర్వంతో నిండే రోజని, బానిస సంకెళ్లను తెంచుకుని స్వేచ్ఛా వాయువులు పంచిన రోజు అని అభివర్ణించారు. ప్రజలందరికీ 78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. 1947 ఆగస్టు 15న పరాయి పాలన నుండి భారత దేశం విముక్తి పొందిందన్నారు. గడిచిన 77 ఏళ్లలో దేశం అద్భుతమైన ప్రగతిని సాధించిందని, శాస్త్ర, సాంకేతిక రంగాల్లో భారతదేశం ప్రపంచానికి తలమానికంగా నిలిచిందని తెలిపారు. డా.బీ ఆర్ అంబెద్కర్ కల్పించిన హక్కులు అన్ని ప్రాంతాలకు, కులాలకు, మతాలకు అన్ని వర్గాలకు అందాల్సిన అవసరం ఉందన్నారు. 78 సంవత్సరాల తర్వాత కూడా ఆర్థిక, సామాజిక, రాజకీయ, అసమానతల వల్ల దేశం లో సమానత్వం సాధించలేకపోతున్నామని అన్నారు. దేశంలో ఇంకా పేదరికం ఉందని, కేంద్ర ప్రభుత్వం విద్యా వైద్యరంగంపైన చిన్నచూపు చూస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా అందరికీ నాణ్యమైన విద్య, మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా కేంద్ర ప్రభుత్వం భేటీబచావో భేటీ పడావో అంటూ పెద్దపెద్ద నినాదాలు చేస్తుందని, కానీ దేశంలో భేటీకి రక్షణ లేదని, చదవడానికి సరైన స్కూల్స్ లేవని అన్నారు.

ఆ నినాదంలో ఏమాత్రం నిజాయితీ లేదని కేంద్ర ప్రభుత్వ విధానాలపై ధ్వజమెత్తారు. సుప్రీంకోర్టు ఒక చారిత్రాత్మకమైన తీర్పు ఇచ్చిందని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగఫలాలు, జనాభా ప్రతిపాదన సమపాల్లలో అందరికీ చెందాలని చెప్పి షెడ్యూల్ కులాలకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని, ఇది మనందరం స్వాగతించాల్సిన విషయమన్నారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన రిజర్వేషన్లు నిజమైన పేదవాడికి , అట్టడుగునా ఉన్నవారికి చెందినప్పుడే తాను సంతప్తి చెందుతానని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉండి, రైతులను అప్పుల ఊబి నుండి పైకి తీసుకురావాలని, వ్యవసాయన్ని పండుగ చేసిందని స్పష్టం చేశారు. అందులో భాగంగానే రూ.31 వేల 500 కోట్ల రైతు రుణాలను మాఫీ చేస్తుందని తెలిపారు. ఇప్పటికే రెండు విడుతలుగా రుణమాఫీ జరిగిందని, మూడో విడత రైతు రుణమాఫీ జరగబోతోందని పేర్కొన్నారు. నియోజకవర్గంలో అర్హులైన రైతులకు ఏదైనా కారణం వల్ల రుణమాఫీ జరగకపోతే ఆందోళన చెందవద్దని వారందరికీ రుణమాఫీ వర్తింపజేసే బాధ్యత తనదని అన్నారు. సమన్వయంతో పనిచేసి నియోజకవర్గాన్ని ఒకఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుకుందా మని అన్నారు. అవినీతి అక్రమాలకు దూరంగా ఉండి అభివద్ధే ధ్యేయంగా సంక్షేమ ఫలాలను ప్రజల కు అందే విధంగా కషి చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి : పల్లా



నవతెలంగాణ-జనగామ

పార్టీలకతీతంగా జనగామ నియోజకవర్గంలో అభివృద్ధికి కృషి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డి అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తమకు ఓట్లేసి గెలిపించిన ప్రజలకు కృతజ్ఞుడిని అని ఎలాంటి రాజకీయాలకు తావు లేకుండా అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తానన్నారు. గత ప్రభుత్వంలోని ఈ ప్రాంతం అభివృద్ధి చెందిందని మరింత అభివృద్ధికోసం తాను కృషి చేస్తానన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జము, పలువురు కౌన్సిలర్లు, టీఆర్ఎస్ నాయకులు బండా యాదగిరి రెడ్డి, తిప్పారపు విజయ్, ప్రవీణ్, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు....

జనగామ జిల్లా కేంద్రంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పార్టీలకు, రాజకీయాల కతీతంగా ఘనంగా నిర్వహించారు. ఆయా శాఖల ప్రభుత్వ కార్యాలయాలతో పాటు పార్టీ కార్యాలయ వద్ద సంబంధిత శాఖల అధికారులు పార్టీ ప్రతినిధులు జెండాలను ఆవిష్కరించారు.

జిల్లా న్యాయ సేవధికారి సంస్థ ఆధ్వర్యంలో...

78వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ చైర్మన్ ,జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి రవీంద్ర శర్మ జాతీయ జెండాను ఎగురవేశారు .ఈ సందర్భంగా ప్రధాన్య న్యాయమూర్తి రవీంద్ర శర్మ అక్కడికి వచ్చిన న్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి, బాలా సదన్ చిల్డ్రన్స్ హెూమ్ విద్యార్థుల ను ఉద్దేశిస్తూ ప్రతి ఒక్కరు భారత రాజ్యాంగం గురించి తెలుసుకోవాలి ఫండమెంటల్ రైట్స్ ఎంత ముఖ్యమో అలాగే ఫండమెంటల్ డ్యూటీస్ కూడా తెలుసుకోవాలి అని అన్నారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి విక్రమ్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ సుచరిత, అదనపు జూనియర్ సివిల్ జడ్జి సందీప, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎలగందుల చంద్ర ఋషి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ బిక్షపతి, ఎల్ ఏ డి సి ఎస్ చీఫ్ మంచాల రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ-దేవరుప్పుల



మండల కేంద్రంలో నూతన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని గురువారం మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు తీగల దయాకర్ తో కలిసి జిల్లా బీఆర్ఎస్ నాయకులు పల్లాసుందర్ రాంరెడ్డి ప్రారంభించారు.

ఈ సందర్భంగా సుందర్ రాంరెడ్డి మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు నాయకులు అను క్షణం ప్రజల పక్షాన నిలబడి బీఆర్ఎస్ కార్యకర్తలను కాపాడుకోవల్సిన బాధ్యత అందరి పై ఉంది అని వారి సంక్షేమం కోసం కార్యకర్తలకు నాయకులు ఎల్లవేళల అందుబాటులో ఉంటారని అన్నారు .

ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బస్వా మల్లేశం పార్టీ మండల కార్యదర్శి చింత రవి ,మాజీ ఎంపీపీ కొల్లూరి సోమన్నసుడిగాలి హనుమంతు, తోటకూరి కిష్టయ్య, ఆలకుంట్ల యాదగిరి, తోటకూరి రామచందర్ ,వంగ అర్జున్ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

విద్యుత్ తీగలపై చెట్లు తొలగింపు

నవతెలంగాణ-తరిగొప్పుల

విద్యుత్ తీగలపై చెట్లు కొమ్మలు పెరిగి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుండడంతో 'నవతెలంగాణ'లో గురువారం ప్రచురితమైన 'ప్రమాద కరంగా విద్యుత్తు తీగలు చోద్యం చూస్తున్న విద్యుత్ అధికారులు' శీర్షికన వెలువడిన కథనానికి అధికారులు స్పందించారు. విద్యుత్తు శాఖ ఏ ఇ వెంటనే విద్యుత్తు సిబ్బందిని పంపించి విద్యుత్తు తీగలకి అడ్డుగా ఉన్న చెట్లను గురువారం తొలగించారు. తమ సమస్యను పరిష్కరిచ్చిన విద్యుత్ అధికారులకి,కథనని ప్రచురించిన 'నవ తెలంగాణ' పత్రిక కి గ్రామస్తులు అభినందలు తెలిపారు.

ఉత్తమ ఉద్యోగులుగా అవార్డులు అందుకున్న పంచాయతీ కార్యదర్శులు





నవతెలంగాణ-పాలకుర్తి

రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల పరిశుభ్రత కోసం చేపట్టిన స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో ఉత్తమ గ్రామపంచాయతీలుగా మండలంలోని తొర్రూరు, వల్మిడి రాఘవపురం గ్రామాలను ఎంపిక చేశారు. ఈనెల 5 నుండి 9 వరకు చేపట్టిన స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో గ్రామాల్లో ప్రజల భాగస్వామ్యంతో గ్రామాల పరిశుభ్రత మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు భాషంపల్లి మహేష్ గౌడ్, గంట శిరీష, ప్రియాంక లు స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమం అమలుపై దష్టి పెట్టి విజయవంతం చేయడంతో పాటు నియోజకవర్గ స్థాయిలో పాలకుర్తి గ్రామపంచాయతీని ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపిక చేయగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తోపాటు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ల చేతుల మీదుగా తొర్రూరు ప్రత్యేక అధికారి సంధ్య తో పాటు పంచాయతీ కార్యదర్శులు ఉత్తమ గ్రామపంచాయతీలుగా అవార్డులను అందుకున్నారు.

ఓ వ్యక్తిపై కత్తితో దాడి

నవతెలంగాణ-నర్మెట్ట

నర్మెట్ట మండలంలోని వెల్దండ గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. ఎస్సై నాగేష్ తెలిపిన వివరాల ప్రకారం . స్వతంత్ర దినోత్సవం వేడుకలు జరుపుకొనుటకు బుధవారం రాత్రి వెల్దండ గ్రామానికి చెందిన కొందరు చందాలు వసూలు చేస్తుండగా ఇట్టి విషయంలో ఇదే గ్రామానికి చెందిన కంతి స్వామి, గోల్కొండ శ్రీనివాస్‌లకు మధ్య గొడవ జరిగినది. గొడవ గురించి గురువారం జెండా ఆవిష్కరణ అయిన అనంతరం పెద్ద మనుషులు స్వామి, శ్రీనివాస్‌లను పిలిచి విచారిస్తుండగా, శ్రీనివాస్ పెద్ద మనుషులు చెప్పినది వినకుండా అక్కడ నుండి తిట్టుకుంటూ వెళ్లిపోతుండగా, స్వామి, అతని తమ్ముడు రవిలు శ్రీనివాస్ వెనుక వెళ్లి ఎందుకు తిడుతున్నావని అడిగినందుకు శ్రీనివాస్ తన వద్ద ఉన్న కత్తితో రవి, స్వామిలపై దాడి చేసినాడు. స్వామికి బలమైన గాయం కావడంతో ప్రస్తుతం నీలిమ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. రవి ఫిర్యాదు మేరకు నర్మెట్ట ఎస్సై నగేష్ కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రశంసా పత్రం అందుకున్న 16వ వార్డ్ కౌన్సిలర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



జనగామ పట్టణంలో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం లో భాగంగా నిర్వహించిన కార్యక్రమాలకుగాను 16వ వార్డు కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గాదెపాక రామచంద్రం ప్రశంసా పత్రం అందుకున్నారు. ధర్మ కంచలోని జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం నిర్వహించిన స్వాతంత్ర వేడుకల్లో ప్రభుత్వ విప్‌బీర్ల ఐలయ్య ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

పాఠశాలకు మైక్ సౌండ్ బహుకరణ

నవతెలంగాణ-బచ్చన్నపేట

ఇటీవల మండలంలోని ఎంపీయుపిఎస్ ఆలింపూర్ పాఠశాల నుండి బదిలీపై వెళ్లిన రమణి, మమత పాఠశాలకు చార్జబుల్ సౌండ్ బాక్స్ ను బహుకరించారనీ ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణ తార తెలిపారు. ఈ సందర్భంగా వారికి హెచ్ఎం, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణ తార. ఉపాధ్యాయులు బాలకిషన్, నర్సమ్మ, మంగ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

నవతెలంగాణ-లింగాలఘనపురం

సాంబమూర్తి గవర్నర్ పిలుపుమేరకు, 78 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా వాసవి క్లబ్ ఆఫ్ లింగాల గణపురం ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో గురువారం మండలం లోని నెల్లుట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు 60 స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ అవసరార్థులకు మా వాసవి క్లబ్ తరపున ఎప్పుడు ఎలాంటి సహాయ సహకారాలు అందించడానికైనా ముందుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ దారం అశోక్ , క్లబ్ సెక్రటరీ మెతుకు అనంత రాములు, కోశాధికారి బెలిదే శ్రీధర్ , ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ గోడిశాల శివరామకృష్ణ పాల్గొన్నారు..

శ్రీశైలం జ్ఞాపకార్థం బ్యాగుల పంపిణీ

నెల్లుట్ల ప్రభుత్వ పాఠశాలలో గోడిశాల శ్రీశైలం గుప్తా జ్ఞాపకార్థం గోడిశాల మంగమ్మ, సత్యనారాయణ, రామ్ దయాకర్ తరపున గురువారం హై స్కూల్ విద్యార్థిని, విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేశారు.

కుందారం పాఠశాలకు వాటర్ ఫీల్టర్ పంపిణీ

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలం లోని కుందారం 78 వ స్వాతంత్ర్య దినోత్సవం గురువారం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేడుకల్లో భాగంగా విద్యార్థులకు రక్షిత త్రాగునీటిని అందించడం కొరకు గ్రామానికి చెందిన బిట్ల బాబు సుమారు 30 వేల రూపాయలు విలువ చేసే వాటర్ ఫిల్టర్ ను గ్రామానికి చెందిన మహమ్మద్ హకీల్ పాఠశాలకు సౌండ్ సిస్టం వారి తండ్రి మహమ్మద్ హమీద్ జ్ఞాపకార్థం బహుకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బిట్ల రవిశంకర్, చైర్ పర్సన్ కొంగర సుమలత, దాతల తరపున మహమ్మద్ ఖలీల్, రాజు , ఉపాధ్యా యులు బి. శ్రీనివాసచారి, పి. వెంకటేశ్వర్లు, డి.రజిత,కె. రమాదేవి,కె కష్ణవేణి, వి.శ్రీనివాసచారి,బి.రాములు, ఎం.సుధారాణి, బీసీ సంక్షేమ సంఘం నాయ కులు చిర్ర వీరస్వామి,ఆశా కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

తహసీల్దార్ దొడ్డవరపు సైదులుకు అవార్డు



నవతెలంగాణ-మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల తహసీల్దార్ దొడ్డవరపు సైదులు జిల్లాలో ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్నారు. గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ కార్యాల య అవవరణలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ , మహబూబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డును దొడ్డవరపు సైదులు అందుకున్నారు. దీంతో రెవెన్యూ సిబ్బంది, మండలంలోని పలువురు ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజలు, రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఉత్తమ డివిజన్ అధికారిగా నరసింహారావు



నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు ఆర్డీవో జీ నరసింహారావు ఉత్తమ అధికారిగా ఎంపిక య్యారు. గురువారం 78వ భారత స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా మ హబూబాబాద్ జిల్లా కేంద్రంగా జరిగిన వేడుకల్లో ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకు న్నారు. తొర్రూరు ఆర్డీవో అధికారిగా ఉత్తమ సేవలు అందించినందుకు ఈ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్‌కేకన్, తదితరులు పాల్గొన్నారు.


బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జెండావిష్కరణ



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తక్కళ్ళపల్లి రవీందర్‌రావు, మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్, మున్సిపల్ చైర్మెన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, ఎండీ ఫరీద్, ముత్యం వెంకన్నగౌడ్ మహబూబ్ పాషా, తెల్ల శ్రీనివాస్, నాయిని రంజిత్, గోగుల రాజు, మార్నేని రఘు కర్పూరపు గోపి, సలీం, రంగ్య, మార్నేని కిరణ్‌కుమార్, మంగళంపల్లి కన్నా, పొన్నాల యుగేందర్, నీలేష్ రాయ్ పాల్గొన్నారు.

హామీలన్నీ అమలు చేసి తీరుతాం



ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలు అమలు చేసి తీరుతామని, దశలవారీగా ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ అన్నారు గురువారం 78వ భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఆయన ఆవిష్కరించి పోలీసుల వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా సంక్షేమ అభివృద్ధి పథకాలపై ప్రసంగించారు. స్వాతంత్ర్య సమరంలో అమరులైన సమరయోధులకు త్యాగ మూర్తులకు జోహార్లు తెలిపారు. నిరుపేదల సొంత ఇంటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం లక్ష్య స్థానంలో నాలుగు లక్షల 50వేల గృహాలు నిర్మించ తలపెట్టినట్లు తెలిపారు.ఒక్కో నియోజకవర్గానికి 3500 గృహాలు ఇవ్వనున్నట్లు తెలిపారు అలాగే విద్య, వైద్య వ్యవసాయ రంగాల అభివృద్ధి, అర్హులకు అందిన ప్రభుత్వ లబ్ధిపై వివరించారు. ఆయిల్ పామ్ తోటల పెంపకంపై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. దివ్యాంగులు, దళితులు గిరిజనులు బీసీల సంక్షేమానికి నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వసతి గృహాల ద్వారా విద్యార్థులకు స్వచ్ఛమైన భోజనం విద్య అందిస్తున్నామని తెలిపారు. అలాగే రోడ్ల అభివృద్ధి పనులపై వివరించారు. 1590 చెరువుల ద్వారా రైతులకు సాగునీరు అందుతుందని తెలిపారు. క్రైజ్ శాఖ ద్వారా గీత కార్మికులకు పింఛన్ ఇస్తున్నట్లు తెలిపారు.రాబోయే కాలంలో తెలంగాణ ప్రజల సర్వతోముఖ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.

జిల్లావ్యాప్తంగా మువ్వన్నెల జండా రెపరెపలు

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ విప్
జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్
ఆకట్టుకున్న 'స్టాల్స్' ప్రదర్శనలు
ఉత్తమ సేవకులకు అవార్డులు అందజేత

నవతెలంగాణ-మహబూబాబాద్/మరిపెడ

మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. వాడ వాడన మువ్వన్నెల జండా రెపరెపలాడింది. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రాంచందర్‌నాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాంనాయక్, ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్‌సింగ్, ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్‌కేకన్, అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, డేవిడ్ సమక్షంలో వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు.అనంతరం పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. మహబూబాబాద్ కేజీబీవీ, గూడూరు చెర్లపాలెం జెడ్పీహెచ్ఎస్, మహబూబాబాద్, టీజీఎస్ఆర్ఎస్, తదితర పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి.

విద్యాశాఖ, వైద్యారోగ్యశాఖ 108, 102 వాహనాలు, మహిళా శిశు సంక్షేమశాఖ, బాల రక్ష, 181 వాహనాలు, జిల్లా గ్రామీణాభివద్ధిశాఖ, గిరిజన సంక్షేమశాఖ, వ్యవసాయ ఉద్యానశాఖ, రోడ్డు రవాణా సంస్థ శకటాల ప్రదర్శన, పోలిస్, హర్టికల్చర్ సెరికల్చర్, వ్యవసాయ, మహిళ శిశు సంక్షేమ, డీఆర్‌డీఏ, పశుసంవర్ధకశాఖ, సంక్షేమ శాఖలు, గిరిజనశాఖ, సివిల్ సప్లై, ఎక్సైజ్, మిషన్ భగీరథ, మత్స్య శాఖ, వైద్య ఆరోగ్యశాఖలు స్టాల్స్ (ఎగ్జిబిషన్స్) ఏర్పాటు చేశారు. ఉత్తమ ఉద్యోగులు, ఇంటింటా ఇన్నోవేటర్స్, సాంస్కృతిక ప్రదర్శనలకు, పదవ తరగతిలో 100శాతం ఉత్తీర్ణత సాధించిన 11మంది విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేసి, స్వాతంత్ర్య సమరయోధులను సన్మానించారు. అంతకుముందు జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జాతీయ జెండా ఆవిష్కరించారు. రెవెన్యూ డివిజన్ అధికారిణి అలివేలు, జిల్లాస్థాయి అధికారులు, అన్ని శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

స్వాతంత్ర్య ఫలాలు ప్రజలకు చేరేలా పనిచేయాలి

స్వాతంత్రం ఫలాలు, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా అధికారులు పనిచేయాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ అభి ప్రాయపడ్డారు. గురువారం మరిపెడ మండల కేంద్రంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... సాగుకు జీవం.. రైతుకు ఊతం ఇచ్చే విధంగా నేడు సీతారామ ప్రాజెక్టు పంపు ప్రారంభించుకోవడం జరుగుతుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రైతుకు రెండు లక్షల రూపాలయల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌కు దక్కిందని వివరించారు. రానున్న కాలంలో ప్రజలకు మరెన్నో సంక్షేమ పథకాలు అందించనున్నట్లు వివరించారు. రైతు రుణమాఫీ రాని రైతుల లిస్టును సెలెక్ట్ చేసి జిల్లా అధికారులకు రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. పీఏసీఎస్ చైర్మన్ చాపల యాదగిరిరెడ్డి, తహసీల్దార్ దొడ్డవరపు సైదులు, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ బానోత్ రామ్‌లాల్, ఓడీసీఎంఎస్ మాజీ చైర్మన్ కుడితి మహేందర్ రెడ్డి, ఎస్సై బొలగాని సతీష్ గౌడ్, డిప్యూటీ తహసీల్దార సుచిత్ర, ఆర్ఐ శరత్ చంద్ర, పీఏసీఎస్ సీఈఓ నరేష్, డైరెక్టర్లు, తదితరులు ఉన్నారు.

ఎస్పీ కార్యాలయంలో

మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ జాతీయ జెండాను ఎగరవేసి, సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బానిస సంకెళ్ళు తెంచుకొని సాధించుకున్న ఈ స్వాతంత్ర్య భారతాన్ని, రాజ్యాంగాన్ని కొన్ని శక్తులు విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నిస్తున్నాయని అన్నారు. వారి నుండి మన దేశాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. అనంతరం అధికారులకు సిబ్బందికి పోలీస్ సేవా పతకాలు అందించారు.

మున్సిపాలిటీలో

మహబూబాబాద్ మున్సిపాలిటీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు మున్సిపల్ కమిషనర్ నోముల రవీందర్, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, డీఈ ఉపేందర్, ఫ్లోర్ లీడర్లు చిట్యాల జనార్దన్, సూర్ణపు సోమయ్య, వార్డు కౌన్సిలర్లు ఎడ్ల వేణు మాధవ్, యాళ్ల పుష్పలత పోతరాజు రాజు, మార్నేని శ్రీదేవి రఘు, దండెబోయిన వెంకన్న సలీం, భూక్య శ్రీను, బత్తుల సరస్వతి బానోత్ పద్మ విజయమ్మ, భూక్య సునీత రవి బోనగిరి గంగాధర్, కోడి శ్రీనివాస్, కర్పూరపు గోపి షేక్ ఖలీల్, జాటోత్ రంగ్య, కో అప్షన్ నిమ్మల శ్రీనివాస్ , మేనేజర్ శ్రీధర్, ఏఈ సురేష్ , కుమార్ , టీపీఎస్ ప్రవీణ్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, ఇన్‌చార్జి రాజేష్, మున్సిపల్ సిబ్బంది, మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.



మహనీయుల త్యాగాలు మరవద్దు

: జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత

తొర్రూరు : స్వాతంత్ర ఉద్యమంలో మహనీయులు చేసిన త్యాగాలను మరవద్దని తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి మట్టా సరిత అన్నారు. గురువారం కోర్టు ఆవరణలో 78వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు కల్వకొలను ప్రవీణ్‌రాజు, ప్రధాన కార్యదర్శి గణపురం రామకష్ణ, కోశాధికారి సైదులు, న్యాయవాదులు బండపల్లి వెంకన్న, ప్రేమ్ చందర్, వల్లపు మహేష్, వెంకటేశ్వర స్వామి, ఏకాంబరం, వల్లపు మధుసూదన్, రఘురాం రెడ్డి, వల్లపు ఐలోని, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీవో కార్యాలయంలో...

ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో నరసింహారావు జాతీయ పతాకాన్ని ఎగురవేశాలు. తాసిల్దార్ కార్యాలయం లో తాసిల్దార్ వినోద్‌కుమార్ జాతీయ జెండా ఎగుర వేశారు. డీటీ నరసయ్య, సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక హై స్కూల్‌లో ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ, 100 ఫీట్ల జెండా వద్ద రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి భాస్కర్, మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ రామచంద్రయ్య, బీఆర్ఎస్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు సీతారాములు, పోలిస్ స్టేషన్‌లో సీఐ జగదీష్, ఎస్సై ఉపేందర్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో అధ్యక్షుడు మచ్చ సురేష్, కిరాణా మర్చంట వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో అధ్యక్షుడు వెంపటి రమేష్, సీనియర్ సిటిజన్స్ సంఘం రాష్ట్ర నాయకులు వంగపల్లి రాజలింగం ఆధ్వర్యంలో హైస్కూల్లో విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

ఇనుగుర్తి : మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ ఆకుల రవి, అటవీశాఖ కార్యాలయంలో తొర్రూర్ రేంజ్ అధికారిని పి.రేణుక,జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు జె.రూపారాణి, సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలలో/కళాశాలలో ప్రిన్సిపాల్ జయశ్రీ, అంగన్వాడి కేంద్రాలలో, పార్టీ కార్యాలయాలలో వివిధ సంఘాల ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

మరిపెడ : స్థానిక మున్సిపాలిటీ కార్యాలయం లో మున్సిపల్ చైర్‌పర్సన్ సింధూర రవి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మున్సిపల్ కమిషనర్ నాయిని వెంకట స్వామి, మున్సిపల్ వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి,మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, ప్రముఖ వ్యాపారవేత్త ఉప్పల నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీలు గూగుల్ అరుణరాంబాబు జి వెంకన్న, మాజీ జెడ్పిటిసి తేజావత్ శారద రవీందర్, వార్డు కౌన్సిలర్లు శ్రీనివాస్ నాయక్, రేఖ లలిత, పాస్ కొత్త సుజాత, బోడ పద్మ, ఊరుకొండ శ్రీనివాస్, బోడ కిషన్, వీసారపు ప్రగతి, హతిరామ్ నాయక్, ఎడెల్లి పరుశురాములు, గంధసిరి ఉపేంద్ర, భయ్యా బిక్షం, జాటోత్ కౌసల్య, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏడిఏ, ఏవో వీరాసింగ్, పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సీఐ రాజ్ కుమార్ గౌడ్, స్టేషన్‌లో బొలగాని సతీష్‌గౌడ్, ఎంపీడీవో కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ కే కృష్ణమూర్తి, ఎంపీడీవో పి విజయ, కార్యాలయం అధికారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ గుగులోతు రవి, నీటిపారుదల శాఖ కార్యాలయంలో ఈఈ సుదర్శన్‌రావు, ఎలక్ట్రిసిటీ ఏడిఏ కార్యాలయంలో లోకనాథ్ రెడ్డి, లోక్య తండాలో మాజీ సర్పంచ్ పానుగోత్ పులమ్మ రామ్ లాల్‌నాయక్, పెర్టిలైజర్ అండ్ పెస్టిసైడ్స్ అసోసియేషన్ అధ్యక్షులు కాలం శ్రీనివాసరెడ్డి ల ఆధ్వర్యంలో జండా ఆవిష్కరించారు.

చిన్నగూడూరు : స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రామారావు, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ జాతీయ జెండా నావిష్కరించారు. పోలీస్ స్టేషన్ లోని ఎస్‌హెచ్‌ఓ ఝాన్సీ, స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో జాతీయ జెండాను ఎగరవేశారు. హరిజన, అంగన్వాడి, వెలుగు కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరింపజేశారు. హై స్కూల్, ప్రైమరీ స్కూల్, గ్లోబల్ స్కూల్, సమర్ధ విద్యానికేతన్ లో ఆయా ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఆవిష్కరణ చేశారు.

మండలంలోని ఉగ్గంపెల్లి, గుండం రాజు పెల్లి, జయ్యారం, విస్సం పెల్లి తదితర గ్రామాల్లో గ్రామపంచాయతీలో, ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న, మండల కో ఆప్షన్ మీర్జా మోసిన్ బేగ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తెం రమేష్, కొత్త శేఖర్, మైనారిటీ సెల్ కాంగ్రెస్ అధ్యక్షుడు జహంగీర్, ఎస్సీ సెల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆధాం, గాడిపెల్లి, తదితరులు పాల్గొన్నారు.

గూడూరు : స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ గోలి కోమల, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వీరస్వామి, పోలిస్ సర్కిల్ కార్యాలయంలో సిఐ బాబురావు, ఎక్సైజ్ కార్యాలయంలో సిఐ బిక్షపతి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో డాక్టర్ వీరన్న, అయోధ్యపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి యమున, తీగలవేని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి రాంబాబు, అటవీ శాఖ డివిజనల్ కార్యాలయంలో ఎఫ్డిఓ చంద్రశేఖర్, గూడూరు రేంజ్ కార్యాలయంలో అటవీశాఖ అధికారి బి సురేష్ , వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో రాకేష్, గూడూరు మండల టీటీయుడబ్ల్యూజే ఐజేయు ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు గుర్రపు యాకాంబరం, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

బయ్యారం: మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ విజయ, అటవీశాఖ కార్యాలయంలో రేంజర్ సువర్చల, పోలీస్ స్టేషన్లో సిఐ రవి కుమార్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో రాంజీ నాయక్ తదితర ప్రభుత్వ కార్యాలయంలో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది.

గార్ల : మండలంలోని తహసీల్దార్ కార్యాలయం లో తహసీల్దాత్ రవీందర్, రక్షకభట నిలయంలో ఎస్సై జీనత్ కుమార్,ఎంపిడివో కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి సుబ్బారావు, స్దానిక సొసైటీ కార్యాలయం లో చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్,వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఎవో రామారావు, గ్రామ పంచాయతీ కార్యాలయం లో ఎంపీడీఓ మంగమ్మ,విద్యుత్ సబ్ స్టేషన్‌లో ఏఈ మహేందర్‌బాబు జాతీయ జెండా ఎగురవేశారు. అలాగే సమత స్కూల్, నిర్మల, విశ్వశాంతి పాఠశాలలో నిర్వహించిన సాంసకృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అధికారులు సుధాకర్, నరేందర్, సజన్ స్వరూప్,రామకష్ణ, నంది లాల్, కిషన్ నాయక్, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు మాళోత్ వెంకట్ లాల్,అజ్మీర బన్సీలాల్, కందునూరి శ్రీనివాస్, ఆర్.వెంకట్రామయ్య,గంగావత్ లక్ష్మణ్‌నాయక్, మురళీతారక్, ఎం శ్రీనివాస్, ఖదీర్, బి.హతిరాం, తదితరులు ఉన్నారు.























సంక్షిప్త వార్తలు...

మున్నేరుపై రిజర్వాయర్‌కు
సీఎం గ్రీన్ సిగ్నల్ ?

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ డోర్నకల్ నియోజకవర్గాలలో ప్రవహిస్తున్న మున్నేరు వాగుపై రిజర్వాయర్ నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంగీకరించినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. మున్నేరు వాగుపై 15 టిఎంసిల నీటిని నిలువ చేసేలా రిజర్వాయర్ నిర్మించాలని డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వైరా బహిరంగ సభలో స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వివరించినట్లు తెలిపారు. బహిరంగ సభలో రిజర్వాయర్ నిర్మించుటకు సాధ్యా సాధ్యయాలని పరిశీలించాలని మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డికి సీఎం సూచన చేసినట్లు తెలిపారు. డోర్నకల్ మున్నేరుపై ఏ ప్రాంతంలో రిజర్వాయర్ నిర్మించాలో పరిశీలించి నివేదిక అందించాలని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి బాధ్యతలు ఇచ్చినట్లు తెలిపారు. 15టీఎంసీల నీటి నిలువ జరిగితే డోర్నకల్, గార్ల, రఘునాధపాలెం, కురవి కామేపల్లి మండలాలకు దాదాపు 40వేల ఎకరాలకు నీరందుతుందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.



నిబంధనలు పాటించని వారిపై చర్యలు
జిల్లా తూనికలు, కొలతల శాఖ అధికారి విజయ్‌కుమార్

నవతెలంగాణ-తొర్రూరు

తూనికలు, కొలతల శాఖ నిబంధనలు, పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, వినియోగదారులు, వ్యాపారులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా తూనికలు, కొలతల శాఖ అధికారి విజయకుమార్ అన్నారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని ఎరువుల దుకాణాలు, ఇతర వ్యాపార సముదాయాల్లో తనిఖీలు నిర్వహించారు. నిబంధనలు అతిక్రమించిన వ్యాపారులకు జరిమానా విధించారు. పలువురుపై కేసు నమోదు చేశారు.ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాదారు.వ్యాపారులెవరైనా తూకం రాళ్లు, కాంటాలు అయితే రెండేళ్లకొకసారి, ఎలక్ట్రానిక్ కాంటాలు అయితే ఏడాదికి ఒకసారి కాంటాలు సరిచూసుకొని తూనికలు కొలతల శాఖ వారితో ముద్రలు వేయించుకోవాలని తెలిపారు. తనిఖీల్లో పట్టుబడితే జరిమానాలు విధించడంతో పాటు, కేసులు నమోదు చేస్తామని చెప్పారు. తూనికల యంత్రాలకు తప్పనిసరిగా సీల్ ఉండాలని, లేని వాటిని వినియోగించి పట్టుపడితే చర్యలు తీసుకుంటామన్నారు. వ్యాపారులు అధిక ధరలకు సరుకులు విక్రయించిన, తూకాల్లో తేడాలు ఉన్నట్లు వినియోగదారులు గుర్తించిన సమాచారం అందిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఆహార పదార్థాల తయారీకి తప్పనిసరి అనుమతి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఐసీ జిల్లా బాధ్యుడు వింజమూరి సుధాకర్ పాల్గొన్నారు.



ఆశ చూపి నకిలీ బంగారం అంటకట్టి..
బురిడీ కొట్టించిన దుండగులు

నవతెలంగాణ-బయ్యారం

మహబూబాబాద్ జిల్లాలో గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు బంగారం అతి తక్కువ రేట్లకు ఇస్తానంటూ మొదట బంగారం చూపెడుతూ వారి దగ్గర డబ్బులు కాజేస్తూ కొంత కాలంగా అనేక మందిని మోసగించారు. దీంతో మోసపోయిన గ్రామస్తులు వల పన్ని వారిని పట్టుకొని దేహశుద్ధి చేశారు. వివరాల్లోకెళ్తే... మాకు డబ్బులు అవసరం ఒరిజినల్ బంగారం తక్కువ ధరకే అమ్ముతాం మంటూ నమ్మించి ఒక్క వ్యక్తి వద్ద 2 లక్షల రూపాయల తీసుకొని నకిలీ బంగారం ఇచ్చి పరారయ్యారు. సదరు ఇద్దరు వ్యక్తులను గురువారం బయ్యారం మండలంలో పట్టుకొని దేహ శుద్ధి చేశారు. మహబూబాబాద్ జిల్లా కురవి మండలం రాజోలు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి నమ్మి రూ. 2లక్షలు ఇచ్చి నకిలీ బంగారం తీసుకొని మోసపోయాడు. తన అవసరాల కోసం బంగారం తీసుకొని బ్యాంకుకు వెళ్ళితే ఇది నకిలీ బంగారం అని చెప్పడంతో లబోదిబోమంటూ కొన్ని రోజుల నుండి దొంగల కోసం ఆరా తీయడం మొదలు పెట్టాడు. ఈ క్రమంలో బయ్యారంలో వున్నారని సంగతి తెలుసుకొని నకిలీ బంగారం అమ్ముతన్న ఇద్దరిని పట్టుకొని బుద్ధి చెప్పారు. బాధితుడు, స్థానికులు బయ్యారం పోలీసులకు ఫిర్యాదు చేసి పోలీసులకు దొంగలను అప్పగించారు. ఈమేరకు పోలీసులు కేసు దార్యప్తు చేస్తున్నారు. పట్టుబడ్డ ఇద్దరు దొంగలు రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన వారుగా గుర్తించామని పోలీసులు తెలిపారు.

నవతెలంగాణ
6
వరంగల్-ములుగు
శుక్రవారం ఆగస్టు 16, 2024
www.navatelangana.com

వైద్యురాలిపై అత్యాచారానికి పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడీఏ



విధుల్లో ఉన్న పీజీ వైద్యురాలిపై అత్యాచారానికి పాల్పడ్డ దోషులను కఠినంగా శిక్షించాలని వైద్యులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం సంఘటనకు నిరసనగా ప్రభుత్వ ప్రైవేటు వైద్యులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వైద్యులు మాట్లాడుతూ మనుషుల ప్రాణాలు కాపాడే వైద్యులకే రక్షణ లేకుండా పోయిందన్నారు. ప్రభుత్వాలు కూడా సరిగా పట్టించుకోవడం లేదన్నారు. సంఘటనకు పాల్పడిన సరైన దోషులను పోలీసులు అదుపులోకి తీసుకొని కఠినమైన శిక్షలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో వైద్యులు నాగరాజు, భరత్‌రెడ్డి, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

నింగికెగిసిన మువ్వన్నెల జెండా..



జిల్లాలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లా కలెక్టరేట్ లో 78వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జాతీయ జెండా ను ఆవిష్కరించారు. వరంగల్ మహానగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో కమిషనర్ అశ్విని తానా జీ వాకాడే పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లు చేయగా, జిడబ్ల్యూఎం సి మేయర్ గుండు సుధారాణి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వరంగల్ చౌరస్తాలోని ఆర్ ఎం టి రోడ్ లో గల సంఘం భవనంలో మువ్వన్నెల జెండాను మాజీ మేయర్ గుండ ప్రకాశరావు ఆవిష్కరించారు.23 డివిజన్ లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల గిర్మాజీపేట్ స్కూల్, లూయీ ఆదర్శ అంధుల కొత్తవాడ ఆటో నగర్ లో స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఎలగం లీలావతి, సత్యనారాయణ ,23 డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు దామెర రాజ్ కమల్, లక్క మొగిలి, శ్యామ్, బొల్లు సారం గపాణి, రావుల రాజీవ్, తిరుపతి,ఎండీ అక్బర్, సరిత,తుమ్మ కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

పోచమ్మ మైదాన్ లో..

78వ స్వాతంత్ర దినోత్సవం ను పురస్కరించు కొని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిది 22వ డివిజన్ పోచమ్మ మైదాన్ లో స్థానిక కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి ముఖ్య అతిథిగా పాల్గొని పోచమ్మ మైదాన్ రామ్నాథ్ పురి, శాంతినగర్, సుజిత్ నగర్, కొత్తవాడ, ఎల్బీనగర్, దేశాయ్ పేట్ రోడ్, బిఎస్ఎన్ఎల్, వాసవి కాలనీ, ఏకశిలా కాలేజీ, కొండ బాపూజీ గోపాల స్వామి గుడి, ఎల్బీనగర్, 80 ఫీట్ రోడ్ డౌన్, సెకండ్ బ్యాంక్ కాలనీ, తోట మైదానం, కాలనీలలో 20కి పైగా జెండాలను ఆవిష్కరిం చారు ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, యూత్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

14వ డివిజన్ ఎన్టీఆర్‌నగర్‌లో..

కాశిబుగ్గ:

78వ స్వాతంత్ర స్వాతంత్ర దినోత్సవ వేడు కలను గురువారం కాశిబుగ్గ, ఏనుమాముల, పైడిపల్లి, ప్రాంతాలలో ఘనంగా జరుపుకున్నారు. 14వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ లోని ప్రభుత్వ పాఠశాలలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాఠశాల ఇన్‌ఛార్జ్‌హెచ్ఎం వనజలత జెండా ఆవిష్కరించి ప్రసంగించారు. ఈకార్యక్రమంలో రిటైర్డ్ ఎంపీడీవో విద్యాసాగర్, గ్రామ పెద్దలు అడుప మహేష్, ఈర్ల రాజేందర్, యాకుబి, సుజాత, అన్నపూర్ణ, రజిని, ఉపాధ్యాయులు భద్రు నాయక్, ప్రవీణ అంగన్వాడీ టీచర్ శోభ ఆయా భువనేశ్వరి, తదితరులు పాల్గొన్నారు. ఎస్సార్ నగర్ లో యూత్ అధ్యక్షుడు తాళ్లపల్లి రాకేష్ ఆధ్వర్యంలో జరిగిన స్వాతంత్ర వేడుకలకు కాంగ్రెస్ వర్కర్స్ కమిటీ జిల్లా అధ్యక్షుడు అడుప మహేష్ ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో తాళ్లపల్లి రహేలా, అంబాల సత్యం, పల్లకొండ చందు, సౌరం అభిలాష్, ఏకాంబ్ర చారి పాల్గొన్నారు. ఎన్టీఆర్ నగర్ లో అభివద్ధి కమిటీ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలలో అధ్యక్షుడు పిట్ట నగేష్ జెండా ఆవిష్కరించారు. కమిటీ హాల్ వద్ద యూత్ ఆధ్వర్యంలో జరిగిన స్వాతంత్ర వేడుకల్లో అంబేద్కర్ వాది కొమ్ము కుమారస్వామి జెండా ఆవిష్కరించారు. ఏనుమాముల లో కాంగ్రెస్ నాయకుడు సౌరం అభిలాష్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో మహేష్, ఇంతియాజ్, చిన్నయ్య, మాణిక్యం, ప్రభాకర్ పాల్గొంటారు.

పైడిపల్లిలో...





గ్రేటర్ వరంగల్ 3వ డివిజన్ పరిధిలోని పైడిపల్లి మధ్యగూడెం కమిటీ హాల్ వద్ద కాంగ్రెస్ పార్టీ వరంగల్ మండల అధ్యక్షుడు జన్ను సుధాకర్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జన్ను అరుణాకర్, హన్మకొండ ఏలీయా, సంపత్, భిక్షపతి పాల్గొన్నారు.

పర్వతగిరిలో:

78 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండల కేంద్రం లోని అన్ని ప్రభుత్వప్రైవేటు కార్యాలయాల్లో ఘనంగా జెండా ఆవిష్కరణ లు జరిపారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శంకర్ నాయక్ జాతీయ జెండా ఎగరవేశారు,అలాగే స్థానిక తహసిల్దార్ కార్యాలయం లో తహసిల్దార్ టి.వెంకటస్వామి,స్థానిక పోలీస్ స్టేషన్‌లో సిఐ రాజగోపాల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ గోపాల్ రావు, సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో డి సి ఓ అపర్ణ,మోడల్ స్కూల్ లో ఇన్చార్జి ప్రిన్సిపాల్ వి వి గణేష్,టి టి డబ్ల్యు ఆర్ఎస్‌లో ప్రిన్సిపాల్ సురేష్ కుమార్, కేజీబీవీ లో స్పెషల్ ఆఫీసర్ నాజియా సల్మా,జెడ్పీ ఎస్ఎస్‌లో ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు, మదర్ థెరిస్సా మండల సమాఖ్య లో ఏపీఎం కష్ణమూర్తి, స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం లో పంచాయతీ కార్యదర్శి రఘు, గ్రంథాలయం లో లైబ్రేరియన్ రామ చందర్ మరియు మండలం ఆయా గ్రామాల గ్రామపంచాయతీ కార్యాలయాలు, యువజన సంఘాలు,స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యం లో ఘనంగా జెండా ఆవిష్కరణ లు జరిపారు.

21వ డివిజన్ తారకరామావీధిలో..

కాశిబుగ్గ:

78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం కాశిబుగ్గ ప్రాంతంలో ఘనంగా నిర్వహించారు. 21వ డివిజన్ తారకరామా వీధిలో పద్మశాలి సేవా సంఘం ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ట్రస్టు అధ్యక్షుడుసుంకనపల్లి శ్రీనివాస్ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు గోషికొండ సుధాకర్, గోరంటాల రాజు, ఆకేన వెంకటేశ్వర్లు, స్వర్గం దశరథం, మహేష్, నాగరాజు, సారంగపాణి పాల్గొన్నారు.

37వ డివిజన్ లో...

గ్రేటర్ వరంగల్ 37వ డివిజన్ పరిధిలోని హనుమాన్ సెంటర్, రుద్రమదేవి ఆటో అడ్డ,రైతు వేదిక, ఎంఎం నగర్, తదితర ప్రాంతాలలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు స్థానిక కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరించారు. ఈసందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎందరో అమరుల త్యాగ ఫలితం వల్లనే నేడు మనం స్వాతంత్ర వేడుకలను జరుపుకుంటున్నాం అన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు దూడయ్య నాయకులు బేడద వీరన్న, చందర్, రాంబాబు, కేశవ రాజు, శ్రీనివాస్, హరి, రాజు, కర్ణాకర్, ప్రభాకర్ పాల్గొన్నారు.



మండల వ్యాప్తంగా ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ- తాడ్వాయి:

మండల వ్యాప్తంగా ప్రజలు 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో స్థానిక తహసిల్దార్ తోట రవీందర్ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సుమన వాణి, పిఎసిఎస్ కార్యాలయంలో పిఎసిఎస్ చైర్మన్ పులి సంపత్ గౌడ్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారి పోరిక జై సింగ్, సిడిపిఓ కార్యాలయంలో సిడిపిఓ మల్లీశ్వరి, తాడ్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ రణధీర్, కాటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో మెడికల్ ఆఫీసర్ వేముల రంజిత్, మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ యాప సాంబయ్య, ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో హెచ్ఎం రేవతి, కస్తూరిబా గాంధీ పాఠశాలలో(కేజీబీవి) ప్రిన్సిపాల్ ఇర్ప పుష్ప, తాడ్వాయి అడవి శాఖలో టెరిటోరియల్ రేంజ్ లో ఎఫ్ఆర్ఓ కోట సత్తయ్య, వన్యప్రాణి విభాగం డిప్యూటీ ఎఫ్ఆర్ఓ కష్ణవేణి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్, తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ జెడ్పీ చైర్పర్సన్ బడే నాగజ్యోతి, మండలంలోని అన్ని పాఠశాలల్లో నీ ప్రధానోపాధ్యాయులు, ఆశ్రమ పాఠశాలలో హెచ్ఎంలు, 18 గ్రామ పంచాయతీలలో ప్రత్యేక అధికారులు, మహిళ సమైక్య భవనంలో మహిళా సమైక్య అధ్యక్షురాలు బంగారి మానస, అంబేద్కర్ యువజన సంఘాలు, మండలంలోని అన్ని అంగన్వాడి కేంద్రాలలో అంగన్వాడీ టీచర్లు వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జెండాలను ఎగరవేసి, ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. మిఠాయిలను పంపిణీ చేసుకుని సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ తోట రవీందర్, ఎంపీడీవో సుమన వాణి, మండల రెవెన్యూ ఆఫీసర్లు సాంబయ్య, రాజు, ఏపీఎం శ్రీనివాసరావు, అకౌంటెంట్ రఘుపతి, ఎంపీడీవో కార్యాలయంలో సూపరిండెంట్ నరసింహ స్వామి, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వివిధ కార్యాలయాల సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, యువజన సంఘాల ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

గోవిందరావుపేట:



78వ స్వాతంత్ర ది నోత్సవ వేడుకలు మండల వ్యాప్తంగా గురువారం వాడ వాడల మువ్వన్నెల జెండా రెపరెపల మధ్య ఘనంగా జరుపుకున్నారు. అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యా లయాలు ఆసుపత్రులు పార్టీ కార్యాలయాలు జెండా విష్కరణ చేసి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యా లయంలో తహసిల్దార్ సజన్ కుమార్ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జవహర్ రెడ్డి పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ చంద్రకాంత్ లు సమయానుగుణంగా జెండా ఆవిష్కరించి జాతీయ గీతం ఆలపించి వందనం స్వీకరించారు. తాసిల్దార్ కార్యాలయంలో పోలీసుల కవాతు జనాలను ఎంతగానో ఆకట్టుకుంది. బడి పిల్లలు దేశ నేతల వేషధారణలో ఊరేగింపు కార్యక్రమంలో కోలాటం నత్యాలు చేస్తూ అలరించారు.

ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడీఏ

ఆటో డ్రైవర్లు ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలిని ఎస్సై తాజోద్దీన్ అన్నారు. 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని గురువారం ఆటో యూనియన్ అధ్యక్షులు తాళ్లపెల్లి కుమార్ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ జెండా ఆవిష్కరణలో ఎస్సై ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆటో డ్రైవర్‌లు డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, పొల్యూషన్, ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు. తమ ఆటోలపై టాప్ నెంబర్, ఫోన్ నెంబర్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఆటోలో ప్రయాణించే ప్రయాణికులపై మర్యాదగా వ్యవహరించాలన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను కిక్కిరిసే విధంగా ప్రయాణం చేయకూడదన్నారు. ప్రతి డ్రైవర్ విధిగా కాకి చొక్కా ధరించాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, గంపల శివకుమార్, ప్రధాన కార్యదర్శి కునూరు కృష్ణ కోశాధికారి తాళ్లపల్లి నరేందర్ గౌరవ సలహాదారు గడ్డం మహేష్, ఉపాధ్యక్షులు ఎస్కే రఫీక్, తిరుపతి సహాయ కార్యదర్శి గడ్డం సతీష్, ఆటో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సీఆర్‌పీఎఫ్ బెటాలియన్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీ

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా ఇంచర్ల గ్రామంలో సీఆర్‌పీఎఫ్ 39 బెటాలియన్ క్యాంపు వద్ద హర్‌ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా 39 బెటాలియన్ కమాండెంట్ ఆర్కే పాండా ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా క్యాంపు కార్యాలయం నుండి మొదటగా బైక్ ర్యాలీ గురుకుల పాఠశాల వరకు వెళ్లి, విద్యార్థులకు జాతీయ జెండాలను పంచారు. అనంతరం అక్కడి పాఠశాల విద్యార్థులతో హర్‌ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆర్కే పాండా మాట్లాడుతూ విద్యార్థులకు 78వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ మన దేశం యొక్క గౌరవాన్ని కాపాడాలని, పిల్లలు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని కోరారు. నేటి బాలలే రేపటి పౌరులని అన్నారు. అనంతరం గురుకుల పాఠశాల నుండి బైక్ ర్యాలీ జంగాలపల్లి క్రాస్ రోడ్డు వరకు కొనసాగించారు. అనతరం క్యాంప్ ఆఫీస్ వరకు ర్యాలీ కొనసాగించారు. ఈకార్యక్రమంలో ద్వితీయ కమాండెంట్ రాజేష్ తివారి, డిప్యూటీ కమాండెడ్ రజిత, ఇన్స్‌పెక్టర్ హనుమంతరావు,ఇన్స్‌పెక్టర్ ఎంఎం రాజు, సబ్ ఇన్స్‌పెక్టర్ టీపి రెడ్డి, సబ్ ఇన్స్‌పెక్టర్ ఆండ్రోస్, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



తండాల్లో ప్రతీ ఇంటికి విద్యుత్ మీటర్లు పెట్టుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి

తండాల్లో ప్రతీ ఇంటికి విద్యుత్ మీటర్లు పెట్టుకోవాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలిపారు. మండల కేంద్రం లోని దేవీలాల్ తండాలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్ ఇంటిలో మొట్టమొదటిసారిగా విద్యుత్ మీటర్‌ను ఎమ్మెల్యే నాగరాజు బిగించారు. ఈసందర్భంగా శ్రీనివాస్ నాయక్‌ను ఎమ్మెల్యే అభినందించారు.అలాగే మండలంలోని అన్ని తండాలలో ప్రజలకు అవగాహన కల్పించి ప్రతి ఇంటికి మీటర్ బిగించుకొని విద్యుత్ ప్రమాదాలు నివారించడానికి కృషి చేయాలని, అన్ని తండాలలో మీటర్లు బిగించుకున్నట్లయితే అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు పెట్టడానికి అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్ రావు,పర్వతగిరి ఏడి ఈ చంద్రమౌళి, విద్యుత్ శాఖ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

భంజారా సంస్కృతీ సంప్రదాయాలను కాపాడాలి

ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

ఇస్లావత్ తండాలో.. ఘనంగా తీజ్ వేడుకలు

నవతెలంగాణ- పర్వతగిరి

భంజారాల సంస్కృతీ సంప్రదాయాలను కాపాడాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలిపారు. ఈ మేరకు పర్వతగిరి మండలంలోని ఇస్లావత్ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని పలు తండాల్లో గురువారం తీజ్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మూడు తండా, ధరంసోత్ తండా, భూక్యా తండా, నల్లబోడతండా, మంగళిబోడు తండాల్లో తీజ్ వేడుకలను పురస్కరించుకుని ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నాగరాజు హాజరై తీజ్ బుట్టలతో సందడి చేశారు. అనంతరం బంజారా యువతీ యువకులు, మహిళలతో కలిసి స్టెప్పులు వేశారు. జై సేవాలాల్.. జై మేరమా అంటూ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇస్లావత్ సావిత్రి , ఇస్లావత్ లాక్య, రవీందర్, అనిల్, సుశీల, సునీత, వెంకన్న, సుమన్, మూడు వెంకన్న, మూడు రవీందర్, ధరంసోత్ బొంద్యాలు తదితరులు పాల్గొన్నారు.





పాఠశాల్లో తాగునీటి వసతి కల్పించాలి

ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి సోడి అశోక్

నవతెలంగాణ-వెంకటాపురం

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు తాగునీరు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు సోడి అశోక్ అన్నారు. గురువారం ఎస్ఎఫ్ఐ అద్వర్యంలో చొక్కాల, వీరపురం, రామకృష్ణాపురం, వెంగళరావు పేట పాఠశాలలను పరిశీలించారు. పాఠశాల ల్లో కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. చిన్నపాటి వర్షాలకు పాఠశాల్లో వరదనీరు చేరి ఇబ్బందులు పడుతున్నారు. మరుగుదొడ్లు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయకుంటే సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టనున్నట్లు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు మల్లికార్జున్, రాజు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండీ.అప్సర్ పాషా



నవతెలంగాణ-ములుగు(కన్నాయిగూడెం)

మంత్రి సీతక్క ఆదేశాల మేరకు డీసీసీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏటూరు నాగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇటీవల అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండి.అప్సర్ పాషా ఆధ్వర్యంలో మృతుల కుటుంబాన్ని గురువారం పరామర్శించి ఆర్థిక సహాయం చేసి 50కేజీ, బియ్యం, కూరగాయలు అందజేసి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలుగా అండగా ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల మాజీ వైస్ ఎంపీపీ బొల్లె భాస్కర్, మండల కాంగ్రెస్ నాయకులు చిట్యాల అరుణ్ కుమార్, ఏటూరు గ్రామ కమిటీ అధ్యక్షులు దేగల బాణయ్య, కిసాన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాయం రాజబాబు, మాచర్ల బాబు, యూత్ నాయకులు బండి రాంబాబు, పూనెం రవి, గాయం రవీందర్, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా మువ్వెన్నలె జెండా పండుగ

నవతెలంగాణ-నర్సంపేట

78వ స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఊరూ..వాడా..వీధుల్లో పలు ప్రభుత్వ కార్యాలాయాలు, ప్రయివేటు సంస్థల ఎదుట మువ్వెన్నెల జెండా రెపరెపలాడింది.మున్సిపల్ కార్యాలయం ఎదుట చైర్‌పర్సన్ గుంటి రజనీకిషన్ జాతీయ జెండాను ఎగరవేయగా ఆర్డీవో కార్యాలయం ఎదుట డీఏవో, కోర్టు ఆవరణంలో మెజిస్ట్రేట్, తహసిల్దార్ కార్యాలయం ఎదుట నయాబ్ తహసిల్దార్, ఏసీపీ కార్యాలయం ఎదుట ఏసీపీ కిరణ్ కుమార్, పోలీసు స్టేషన్‌లో సీఐ, ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ నరేష్ రెడ్డి, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ ఏ.గిరిధర్ జెండాను ఆవిష్కరించారు. వివిధ ఇంజనీరింగ్ కళాశాలలు, విద్యాసంస్థలు ఎదుట జెండాను ఎగరవేశారు. ఎంపీడీవో నాగేశ్వరావు జాతీయ జెండా ఎగరవేయగా ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల ఎదుట స్పెషల్ ఆఫీసర్‌లు జెండాను ఆవిష్కరించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ కార్యాయాల ఎదుట ఆ పార్టీ పట్టణాధ్యక్షులు జెండాను ఎగరవేశారు. ఆర్డీవో కార్యాలయం ఎదుట స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించక పోవడంతో బోసిపోయింది.

ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు విద్యాజ్యోతి స్కాలర్‌షిప్‌లు అందజేత

నవతెలంగాణ-నర్సంపేట



కెనరా బ్యాంకు ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విద్యాజ్యోతి పథకం కింద ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందజేశారు. గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జెడ్పీ ఉన్నత పాఠశాల (బాలికలు)లో నిర్వహించిన కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ శ్రీధర్ మాట్లాడుతూ ప్రతి యేటా బ్యాంకు ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద ఎస్సీ, ఎస్టీకి చెందిన 8,9,10 తరగతి చదువుతున్న పసునూరు అక్షిత, బానోతు హారిక, రాంపాక, స్పందన అనే విద్యార్థులకు రూ.5వేల చొప్పున, 5,6,7వ తరగతికి చెందిన పులి క్షణిక, హలవత్ నివేదిక, జయశృతికి రూ.3వేల చొప్పున స్కాలర్‌షిప్‌లను అందజేశారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్‌లు నవనీత, కుల సింహ ఆఫీసర్, డీఎస్ఏ మారపెల్లి అశోక్, ప్రధానోపాధ్యాయురాలు కాంతారావు, వైస్ హెడ్మాస్టర్ వాణి, ఉపాధ్యాయులు రాజేశ్,వాణి, శౌరి అసంతన,మల్లయ్య, స్వామి, సురేష్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

శానిటరి ఇన్స్‌పెక్టర్ ప్రశాంతికి ప్రశంసా పత్రం అందజేత



నవతెలంగాణ-వరంగల్:

వరంగల్ మహా నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని గురువారంబల్దియా పరిధి రెండవ, మూడవ డివిజన్ ల శానిటరీ ఇన్స్‌పెక్టర్ ర విరాకుల ప్రశాంతికి మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే ఉత్తమ ప్రశంసా పత్రాలు అందజేసి, అభినందించారు.

మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరామర్శ



నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట మండలంలోని కట్ర్యాల గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సుల్తాన్ దర్గమ్మ భర్త సుల్తాన్ సారయ్య అనారోగ్యంతో మృతి చెందగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం మృతుడి కుటుంబసభ్యులకు ఆర్థిక సాయం అందించి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.ఎమ్మెల్యే వెంట టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మైనార్టీ విభాగం రాష్ట్ర నాయకులు ఎండీ చోటుబాయ్, మాజీ జడ్పీటీసీ కమ్మగోని ప్రభాకర్, మాజీ బ్లాక్ అధ్యక్షుడు అనిమిరెడ్డి కష్టారెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు పోషాల వెంకన్న గౌడ్, ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య, జిల్లా నాయకులు నాంపల్లి రవీందర్, మైనార్టీ మండల అధ్యక్షుడు ఎండీ అక్బర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బండారి సతీష్ గౌడ్, మహిళా మండల నాయకురాలు తీగల సునీత, జిల్లా ఉపాధ్యక్షుడు గుజ్జ రవీందర్ రెడ్డి, జిల్లా నాయకులు శ్రీపాధి సతీష్, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి గజ్జెల సదయ్య వర్ధన్నపేట టౌన్ అధ్యక్షుడు మైస సురేష్, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

.మోడీ ప్రభుత్వ పాలనలో గాడి తప్పిన విద్యావ్యవస్థ

ఎఐఎఫ్‌డీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగర్జున

నవతెలంగాణ- కాశిబుగ్గ



కేంద్రంలోని మోడీ ప్రభుత్వ పాలనలో విద్య వ్యవస్థ గాడి తప్పిందని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య (ఎఎఫ్ డీఎస్) రాష్ట్ర ప్రధాన కార్య దర్శి గడ్డం నాగార్జున అన్నారు. నగరంలోని ఓంకార్ భవన్ లో గురువారం విద్యార్థి సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు పల్లె మురళి అధ్యక్షతన జరిగిన సమావేశంలో గడ్డం నాగార్జున మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి తన రెండవ సారి ప్రభుత్వం ఏర్పడిన కాలంలోనే విద్యను కాషాయీకరణ చేయడమే ముఖ్య ఎజెండగా పనిచేస్తుందన్నారు. అందుకు తగ్గట్టుగానే విద్యా వ్యవస్థలో పలు మార్పులు చేస్తూ దేశ స్వాతంత్ర్య పోరాటంలో ముఖ్య పాత్ర పోషించిన ఎందరో విప్లవకారుల చరిత్రలను పాఠ్యపుస్తకాల నుండి తొలగించిందన్నారు. మూఢనమ్మకాలను ప్రేరేపించే విధంగా నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేయడం ద్వారా ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో బిజెపి వ్యక్తిగత వాదమైన మనువాదాన్ని విద్య కాషాయకరణ అమలు చేసే దిశగా బలంగా పూనుకుందన్నారు. బిజెపి యొక్క మనువాద చాంధస భావాలను ఎఐఎఫ్‌డీఎస్ దేశవ్యాప్తంగా వ్యతిరేకిస్తూ శాస్త్రీయ విద్యా విధానం కావాలని, ప్రైవేట్ యూనివర్సిటీ బిల్లులకు వ్యతిరేకంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలను రద్దుచేసి కామన్ స్కూల్ విద్యా విధానంపై అనేక పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో కూడా విద్యార్థిలోకానికి అండగా వారి సమస్యలపై పోరాటాలు నిర్వహించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎఐఎఫ్‌డీఎస్ రాష్ట్ర నిర్మాణం బాధ్యులు వస్కుల మట్టయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వస్కుల భారత్ కోశాధికారి పోతుగంటి కాశీ, రాష్ట్ర కమిటీ సభ్యులు జన్ను రమేష్, టింకటి కుమార్, గడ్డం శ్రీకాంత్, సందీప్‌లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ తోనే ప్రజా పాలన : ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

నవతెలంగాణ- పర్వతగిరి



కాంగ్రెస్ తోనే ప్రజా పాలన జరుగుతుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. పర్వతగిరి మండల పరిధిలోని వడ్లకొండ గ్రామంలోని అంతర్గత రోడ్లుకు సీడీఎఫ్ నిధులు సుమారు రూ.5 లక్షల నిధులతో కిలో మీటర్ల మేర రోడ్డుకు శంకుస్థాపన అయన శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి పలువురికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వడ్లకొండ గ్రామ కాంగ్రెస్ నాయకులు జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఉత్తమ అధికారులుగా ఏవో ఏఈఓలు ఎంపిక
కలెక్టర్ చేతులమీదుగా అవార్డుల ప్రధానం..

నవతెలంగాణ-నెక్కొండ

78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ అధికారులుగా నెక్కొండ మండల వ్యవసాయ అధికారి ఏ.నాగరాజు, నెక్కొండ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి బి.వసంతలు ఎంపికయ్యారు. జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన స్వతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ చేతులు మీదుగా అవార్డులను ఏవో నాగరాజు ఏఈఓ వసంతాలు అందుకున్నారు. అవార్డులు అందుకున్న అధికారులను జెడిఎ ఉషా దయాల్‌తోపాటు మండలాధికారులు అభినందించి ప్రశంసించారు. మండలంలో రైతులకు మరిన్ని సేవలు అందించేలా అవార్డు ఎంతో ప్రోత్సాహాన్ని అందించినట్లు అవార్డు గ్రహీతలు చెప్పారు. అలాగే నెక్కొండలో మూతపడిన బీసీ హాస్టల్ వార్డెన్ రాకేష్ పర్వతగిరి లో ఇంచార్జ్‌గా విధులు నిర్వహిస్తుండగా నెక్కొండ నుండి వార్డెన్ ఉత్తమ అధికారిగా ఎంపికవడం గమనార్హం.

విజ్ఞాన భారతి హైస్కూల్ లో.. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ- కాశిబుగ్గ

లేబర్ కాలనీలోని శ్రీసాయి విజ్ఞాన భారతి హైస్కూల్ లో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు దేశ నాయకుల వస్త్రాధారణ, వేషధారణతో విజ్ఞాన భారతి హైస్కూల్ నుండి చింతల్ బ్రిడ్జి వరకు గుర్రపు బుగ్గిపై ర్యాలీగా వెళ్లారు. చిన్నారుల వేషధారణ ప్రజలను ఆకట్టుకున్నాయి. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ సామల శశిధర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, ప్రసంగించారు. పాటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించి, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో రాంపల్లి రవి, డాక్టర్ సంజీవ్ నాయక్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీకి మండల అధ్యక్షుడు జితేందర్ రెడ్డి రాజీనామా

నవతెలంగాణ- పర్వతగిరి



పర్వత గిరి మండల బీఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఏడు దొడ్ల జితేందర్ రెడ్డి గురువారం పార్టీకి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కొన్ని అనివార్య కారణాలవల్ల బిఆర్ఎస్ పార్టీ నుండి అధ్యక్ష పదవికి, క్రియాశీల సభ్యత్వానికి నేటి నుండి రాజీనామా చేసి పూర్తిగా విరమించుకుంటున్నానని తెలిపారు. టిఆర్ఎస్ పార్టీలో నన్ను ఆదరించి మండల బాధ్యతలు అప్పజెప్పిన దయాకర్‌రావు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే గత 24 ఏండ్లలో నాకు సహకరించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, జిల్లా, మండల,ఆయా గ్రామాల నాయకులకు, కార్యకర్తలకు అందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ- పర్వతగిరి



మండలం లోని వడ్లకొండ గ్రామంలో నరకుడు రవీందర్ తండ్రి నరకుడు సాయిలు అనారోగ్య కారణం చేత మృతి చెందగా వారి కుటుంబాన్ని గురువారం 2004 బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి స్నేహితులు కందికట్ల ప్రవీణ్, గోగుల బాబు, కందికట్ల సునీల్, కందిక అనిల్, మంద రాజేందర్, వల్లందాస్ రవీందర్ తదితరులు పరామర్శించి కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు.

వైద్య విద్యార్థినిపై అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి
సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి

నవతెలంగాణ-కాశిబుగ్గ

కలకత్తాలోని వైద్య విద్యార్థినిపై అత్యాచారం హత్య చేసిన నేరస్తులను కఠినంగా శిక్షించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కలకత్తాలోని గవర్నమెంట్ మెడికల్ కాలేజీ హాస్పిటల్ లో సీనియర్ పోస్ట్ గ్రాడ్యుయేట్ పై అత్యాచారం హత్య చేసి అమానుషంగా పోట్టిన పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 36గంటల పాటు నిర్విరామంగా డ్యూటీ చేసి విశ్రాంతి కోసం వెళ్ళిన ఆమెపై సామూహిక అత్యాచారం క్రూరమైన హత్యగా పోస్టుమార్టం రిపోర్ట్ లో వెల్లడైన ప్రభుత్వం నిందితులను కఠినంగా శిక్షించకుండా చోద్యం చూస్తుందన్నారు. కాబట్టి ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు మాత్రమే కాకుండా మహిళలపై అనునిత్యం జరుగుతున్న వేధింపులు లైంగిక హింస దాడులు హత్యలకు కారణం అవుతున్న నేర వ్యవస్థను అరికట్టడానికి ప్రభుత్వం పగడ్బందీగా చర్యలు చేపట్టాలన్నారు. మహిళా డాక్టర్లకు రక్షణ కల్పించాలని, కేంద్ర ప్రభుత్వం మహిళా డాక్టర్ల రక్షణ కోసం చట్టం చేసి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని మాధవి డిమాండ్ చేశారు.

పాఠశాలకు ఆంప్లిఫయర్ వితరణ



నవతెలంగాణ- పర్వతగిరి

వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద జెడ్పీఎస్ఎస్ పాఠశాలకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అదే పాఠశాలకు చెందిన ఆంగ్ల ఉపాధ్యాయుడు ఆడెపు కిషోర్ కుమార్ ఆమె తల్లి కీ.శే లు మణెమ్మ 73వ జన్మదినం సందర్భంగా జ్ఞాపకార్థం రూ.10 వేల విలువ గల ఆంప్లిఫయర్ ను గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కుడికాల శ్రీధర్‌కు పరామర్శ..

నవతెలంగాణ- పర్వతగిరి

మండలం లోని చింత నెక్కొం డలో బిజెపి జిల్లా ఉపా ధ్యక్షుడు కుడికాల శ్రీధర్ తల్లి సరోజన ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయనను గురు వారం బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా బిజెపి నాయకులు పిచ్చిరెడ్డి, నాయకులు దేవేందర్, ఏకాంతం గౌడ్, కుమార్ గౌడ్, చీమల భిక్షపతి, బొట్ల మధు, వినోద్, చంద్రయ్య, బూర శ్యాం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ జిల్లా కేంద్రంలోని ఖిలా వరంగల్ మైదా నంలో గురువారం 78 వ స్వాతంత్ర దినో త్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరిం చారు. అంతకుముందు మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి స్వాతంత్ర దినోత్సవ శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ప్రజ లను ఉద్దేశిస్తూ జిల్లా ప్రగతి గురించి వివరించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, నగర మేయర్ గుండు సుధా రాణి, శాసనమండలి సభ్యులు బస్వారాజు సార య్య, శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, కె ఆర్ నాగరాజ్, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, డీసీపీ రవీందర్ లతో కలిసి స్వాతంత్ర సమరయో ధులను సన్మానించారు. ఉత్తమ సేవలందించిన ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులకు ప్రశంసా పత్రా లు అందించారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా దేశభక్తి ఉట్టిపడేలా విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతు లను అలరింపజేశాయి. అనంతరం వివిధ ప్రభు త్వ శాఖల ద్వారా అమలవుతున్న అభివద్ధి సం క్షేమ కార్యక్రమాల వివరాలు తెలియజేస్తూ ఏర్పా టుచేసిన స్టాల్స్ లను మంత్రి సందర్శించారు. బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షక కవచాలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు.

ఊరూరా ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు







నవతెలంగాణ- నెక్కొండ

నెక్కొండ మండలంలో 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించగా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. నెక్కొండ వ్యవసాయ మార్కెట్ లో మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ, సూరిపల్లి సొసైటీల్లో మారం రాము, గంట దామోదర్ రెడ్డి, రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ రాజ్ కు, మండల పరిషత్‌లో ఎంపీడీవో దయాకర్, గ్రామపంచాయతీలో కార్యదర్శి సదానందం, పోలీస్ స్టేషన్లో సిఐ చంద్రమోహన్, వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏవో నాగరాజు, ఎమ్మార్సీలో ఏంఈవో రత్నమాల, పశువైద్య కేంద్రంలో డాక్టర్ మమత, జడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం రంగారావు, ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ ప్రణయ్ కుమార్, ప్రైవేటు పాఠశాలల్లో కరస్పాండెంట్ లు మురళీధర్, నాగార్జున రెడ్డి, యాకుబ్రెడ్డి, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో పాఠశాలల్లో జెండా ఆవిష్కరణలు చేశారు. పాఠశాలల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

ఖానాపురం:

మండలంలోని 20 గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ప్రభుత్వం కార్యాలయాలతో పాటు మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం, పోలీస్ స్టేషన్, తాసిల్దార్ కార్యాలయాలలో ఆయా అధికారులచే త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి 78 స్వతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం అతిథులకు మిఠాయిలు పంపిణీ చేసి శు భాకాంక్షలు తెలిపారు. అమరవీరుల త్యాగాలను జ్ఞాపక చేసుకుని వారికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాలలో ఎంపీడీవో ఈగల భారతి, తహసిల్దార్ కిరణ్ కుమార్, ఎస్ఐ సిహెచ్ రఘుపతి, ఏపీఎం సుధాకర్, ఏపీవో సునీత, పర్యవేక్షకులు వెంకటేశ్వర రెడ్డి లతోపాటు తదితర గ్రామాల కార్యదర్శులు, గ్రామ ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

నల్లబెల్లి:

మండలంలో 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఎస్సై సతీష్ బాబు త్రివర్ణ ప్రతాకాన్ని ఆవిష్కరించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో నరసింహమూర్తి, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రాజేష్, వ్యవసాయ సహకార సంఘంలో చైర్మన్ మురళీధర్ రావు, మండల పార్టీ కార్యాలయాల్లో మండల అధ్యక్షులు, గ్రామ పంచాయితీలలో పంచాయితీ అధికారులు, స్పెషల్ ఆఫీసర్లు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, యువజన సంఘాల అధ్యక్షులు స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించి త్రివర్ణ పతకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. స్వతంత్రం కోసం పోరాడినా స్వతంత్ర సమరయోధులను గుర్తు చేసుకుంటూ నినాదాలు చేశారు. పాఠశాలల్లో విద్యార్థులు ఆడిన ఆటలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం నిర్వహించారు.

కార్మికుల హక్కులను కాపాడుకుందాం


ఆల్ ట్రేడ్ యూనియన్స్ నాయకుల పిలుపు

నవతెలంగాణ-కాశిబుగ్గ



క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్మికుల హక్కులను కాపాడుకుందాం - దేశాన్ని రక్షించుకుందామని ఆల్ గ్రేడ్ యూనియన్స్ నాయకులు పిలుపునిచ్చారు. గురువారం ఖిలా వరంగల్ పడమరకోటలో వరంగల్ జిల్లా ఆల్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో జన జాగరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఏఐటీయూసీ, సీఐటీయూ ఐఎన్‌టిఏసి, ఐఎఫ్‌టియు, ఏఐసీసీ, ఏఐసిటియు, పిఎన్‌టియుసి ప్రతినిధులు గన్నారపు రమేష్, ముక్కెర రామస్వామి, కాసు మాధవి, పాశం రవి, ఎం.శ్రీనివాస్, గంగుల దయాకర్, అక్కనపల్లి యాదగిరి, సుంచు జగదీశ్వర్, కుసుమ శ్యాంసుందర్ లు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా పనిచేస్తూ కార్మిక వ్యతిరేక పాలన సాగిస్తుందన్నారు. దేశంలోని సహజ వనరులు ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా స్వదేశీ విదేశీ కార్పొరేట్ సంస్థలకు అమ్ముతూ పెట్రోల్, డీజిల్ వంట గ్యాస్ తదితర నిత్యవసర సరుకుల ధరలు పెంచుతూ సామాన్య ప్రజల నడ్డి విరిచే విధంగా పాలన సాగిస్తుందన్నారు. కార్మికుల హక్కులను కాపాడుకోవడానికి ఉద్యమాలు చేస్తుంటే ఆయా ఉద్యమాలను ఉక్కు పాదంతో పనిచేస్తుందని మండిపడ్డారు. కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మారుస్తూ పార్లమెంటులో చట్టం చేసిందన్నారు. వేతనాల కోడ్ చట్టంతో కనీస వేతనాలు నిర్ణయించే మౌలిక విధానానికి మంగళం పాడుతున్న పరిస్థితి ఏర్పడిందన్నారు. పారిశ్రామిక సంబంధాలు కోడ్ చట్టంతో సమ్మె హక్కును కాలరాస్తుందన్నారు. సామాజిక భద్రత కోడ్ వృత్తి సంబంధించిన రక్షణ, ఆరోగ్యం పని పరిస్థితులు కోడులతో పిఎఫ్, బోనస్ వెల్ఫేర్ బోర్డులపై వేటు వేసే ప్రమాదం ఉందన్నారు. ఎనిమిది గంటల పని విధానాన్ని తిరిగి 12 గంటలు అమలు చేస్తుందన్నారు. కాంట్రాక్ట్ లేబర్ విధానం అన్ని రంగాలలో మరింత పెరిగి దోపిడీకి అడ్డు అదుపు లేకుండా పోయిందన్నారు. ఈ దేశంలో 40 కోట్ల మంది అసంఘటిత రంగ కార్మికులు బానిసత్వంలోకి నెట్టివేయబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యవసర ధరలు అడ్డు అదుపు లేకుండా పెరుగుతున్నందున కార్మికుని కనీస వేతనం రూ.26వేలు ఉండాలంటే కేంద్ర ప్రభుత్వం అంగీకరించలేదన్నారు. కోట్లాదిమంది కార్మికులకు వర్తించే ఈఎస్ఐ పెన్షన్ ఇవ్వడాన్ని పక్కన పెట్టిందన్నారు. సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగుల న్యాయమైన కోరికను ఖాతర్ చేయడం లేదన్నారు. దేశంలో 57శాతం సంపద కేవలం 10 శాతం మంది ధనవంతుల వద్దకు చేరిందని, అత్యంత పేదరికంలో ఉన్న 50 శాతం ప్రజలకు కేవలం ఆరు శాతం సంపద మాత్రమే ఉందన్నారు. కార్మిక సమస్యలు పరిష్కరించాలని అసమర్థత బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని పాతర వేస్తూ భారత రాజ్యాంగ స్ఫూర్తిని ధ్వంసం చేస్తుందని, ఆర్ఎస్ఎస్ మనువాద సిద్ధాంతాలతో ముందుకు పోతుందన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా రాబోయే రోజులలో కార్మికుల హక్కులను కాపాడుకోవడానికి బిజెపి మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈసమావేశానికి సీఐటీయూ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు మాలోతు సాగర్, కందిక చెన్నకేశవులు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఎండి యాకుబ్, విక్టోరియా, దండు లక్ష్మణ్, గున్నాల ప్రభాకర్, యాకూబ్ పాషా, జుబేదా, అప్పాజీ, వాణి, ఇస్మాయిల్, ఉపేందర్, రాఘవ రెడ్డి, ప్రసంగి, ప్రవీణ్, ఎస్కే పాషా, రాజన్న, రాజలింగం, తదితరులు పాల్గొన్నారు.

పతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం




నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని రాంపూర్, మేడపల్లి గ్రామానికి చెందిన మీడియాల గీత సుధాకర్ రావు వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం గత 12 సంవత్సరాల నుండి విద్యార్థులకు రూ.30వేలను ప్రోత్సాహకంగా అందిస్తున్నారు. మేడపల్లి గ్రామంలోని ఉన్నత పాఠశాలలో గురువారం ప్రధానోపాధ్యాయుడు కృష్ణమూర్తి అధ్యక్షతన నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో అమెరికా దేశంలో స్థిరపడిన మీడియాల గీత సుధాకర్ వారి తల్లిదండ్రుల స్మారకార్థం 2023- 24 సంవత్సరములో మేడపల్లి ఉన్నత పాఠశాలలో చదివి పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహకంగా ప్రథమ స్థానంలో ఉన్న ఎ.చందనకు రూ.పదివేలు, ద్వితీయ స్థానంలో ఉన్న ఎ.నందినికి రూ.5వేలను మీడియాల ప్రభాకర్ రావు, మాజీ సర్పంచ్ చింతపట్ల సురేష్ చేతుల మీదుగా అందించారు. నల్లబెల్లి మండల స్థాయిలో ప్రథమ స్థానాలలో ప్రతిభ కనబరిచిన బి.పూజిత, ఎ.చందనలకు రూ.ఐదువేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన ఎ. నందిని, ఎన్.అంజలిలకు సంయుక్తంగారూ.ఐదువేలు నగదు అందించారు. ప్రతి విద్యార్థి మంచి లక్ష్యం కలిగిన వారిని ఆదర్శంగా తీసుకొని, ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలు చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, కుమారస్వామి, ఖియా, జవహర్, సోమ, అనంతగిరి, రవీందర్, కృష్ణమూర్తి, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లావుల దంపతులకు సన్మానం

నవతెలంగాణ- కాశిబుగ్గ



రైతు సమన్వయ సమితి వరంగల్ జిల్లా మాజీ కోఆర్డినేటర్ ఎల్లావుల లలితకుమార్ యాదవ్ దంపతులను గురువారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు సన్మానించారు. ఇటీవల విదేశీ పర్యటన ముగించుకొని పైడిపల్లి లోని తన నివాసానికి చేరుకున్న ఎల్లావుల దంపతులను బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కేతిరి రాజశేఖర్, పున్నం ప్రభాకర్‌లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

యువ జ్యోతి కాలనీ ఆర్చి ప్రారంభం

నవతెలంగాణ-కాశిబుగ్గ



19వ డివిజన్ పరిధిలోని యువజ్యోతి కాలనీ-2 ఆర్చిని గురువారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు భూక్య మోతీలాల్ నాయక్ ప్రారంభించారు. ఈసందర్భంగా మోతీలాల్ మాట్లాడుతూ యువ జ్యోతి కాలనీ వాసులంతా కలిసికట్టుగా ఉండాలన్నారు. కాలనీ అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో యువ జ్యోతి కాలనీ అధ్యక్షుడు దిడ్డి సుదర్శన్, వర్కింగ్ ప్రెసిడెంట్ కుందారపు గోవి, కమిటీ సభ్యులు శ్రీనివాస్, లక్ష్మీనారాయణ,, రమేష్, కుమారస్వామి, సాంబయ్య సదానందం, శ్రీనివాస్, వేణు యూత్ సభ్యులు దినేష్, కళ్యాణ్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



ఉత్తమ ఉద్యోగులకు ప్రశంస పత్రాలు
బెస్ట్ ఎంప్లాయ్‌గా పురస్కారం అందుకున్న తహసీల్దార్
మంత్రి సీతక్క చేతుల మీదుగా అవార్డు అందజేత

నవతెలంగాణ -తాడ్వాయి

ఉత్తమ సేవలందిందించినందుకుగాను స్థానిక తహసీల్దార్ తోట రవీందర్‌కు గురువారం జిల్లా కేంద్రంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణా అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క చేతుల మీదుగా పురస్కారాలు అందజేశారు. తహసీల్దార్‌స్థానికంగా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రభుత్వానికి, ప్రజలకు మంచి సేవలు అందిస్తున్నందుకు తాడ్వాయి తహసిల్దార్ తోట రవీందర్‌కు బెస్ట్ ఎంప్లాయ్ అవార్డు అందించారు. అంతేకాకుండా మండల అభివృద్ధి అధికారి సుమనవాణి, పోలీస్ శాఖ నుండి హెడ్ కానిస్టేబుల్ డి.వెంకటేశ్వర్లు, విద్య శాఖ నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ సంధ్య, ఎంఆర్‌సి భవన్ నుండి నీలం బాబు, కొడిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ అసిస్టెంట్ మంజుల, ఎంపీఎస్ఓ జి.శ్రీనివాస్, విద్యుత్ శాఖలో సబ్ ఇంజనీర్ జ్ఞానేశ్వర్, మండలంలోని వివిధ శాఖలకు చెందిన అధికారులకు బెస్ట్ ఎంప్లాయ్ అవార్డులు అందజేశారు. సక్రమంగా విధులు నిర్వహిస్తున్న ఉత్తమ ఉద్యోగులకు ప్రభుత్వం గుర్తించి మంత్రి చేతుల మీదుగా అవార్డు అందించినందుకు మండల అధికారులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, మండల ప్రజలు ప్రశంసించారు.

సమగ్ర గిరిజన అభివృద్ధికి కృషి
స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఐటీడీఏ పీవో



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనులను గిరిజన తెగలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ఐటిడిఏ ద్వారా నిరంతరం కృషి చేస్తున్నట్లు ఐటీడీఏ పీవో చిత్రమిశ్రా తెలిపారు. 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం ఐటిడిఏ కార్యాలయ ఆవరణలో పిఓ జెండా ఆవిష్కరణ కావించారు. అనంతరం పిఓ మాట్లాడుతూ ఎన్ఐటి,ఐఐటి విద్యాసంస్థల్లో సీటు సంపాదించిన గిరిజన విద్యార్థిని విద్యార్థులకు 26 మందికి రూ.పది లక్షల అరవైఎనిమిది వేల ఐదువందల ఎనభై అందజేయడం జరిగిందన్నారు. ఇటీవల మంత్రి సీతక్క 13 మంది విద్యార్థులకు రూ.4,52,128ను అందించిన విషయం గుర్తు చేశారు . ఐటీడీఏ పరిధిలోని గిరిజన విద్యాలయాల్లో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు వైద్యం, ఆరోగ్యంపై సంరక్షణ చర్యలను విస్తృతపరిచి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ట్రైకార్ ఎమ్మెస్ ఎంఇ మత్స్య పరిశ్రామిక అభివృద్ధి గిరి వికాసం, గిరిజన సహాయనిధి పోడు భూములు జీసీసీల వారిగా నిధులు కేటాయించి గిరిజనులను ఆయా రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈజెండా ఆవిష్కరణలో ఐటీడీఏ లోని ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

వాడవాడలా ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా కేంద్రంలో పాటు వివిధ మండలాలు, గ్రామాల్లో వాడ వాడల, ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయంలో 78వ పంద్రాగస్టు వేడుకలు గురువారం పండుగ వాతావరణంలో జరిగాయి. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంత్రి సీతక్క జాతీయ జెండాను ఎగరవేశారు. అదేవిధంగా జిల్లా కోర్టులో ప్రధాన న్యాయమూర్తి ఎస్వీపి సూర్య చంద్రకళ, జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డాక్టర్ డాక్టర్ అల్లం అప్పయ్య, మెడికల్ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ లాల్, జిల్లా ఆస్పత్రిలో డాక్టర్ జగదీశ్వర్, తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ విజయభాస్కర్, వ్యవసాయ శాఖారణలో జిల్లా వ్యవసాయ అధికారి విజయచంద్ర, జూనియర్ కాలేజీలో, ప్రభుత్వ పాఠశాలలో, యువజన సంఘాల ఆధ్వర్యంలో వివిధ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

వడ్డెర సంఘం రాష్ట్ర జెఏసి కన్వీనర్ వీరబాబుకు పితృవియోగం
పలు పార్టీల నాయకుల శ్రద్ధాంజలి

నవతెలంగాణ-తాడ్వాయి:

వడ్డెర సంఘం రాష్ట్ర జేఏసీ కన్వీనర్ తుర్క వీరబాబు తండ్రి తుర్క అప్పయ్య (92) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన బుధవారం రాత్రి కాటాపూర్ లోని ఆయన సొంత నివాసంలో మృతి చెందారు. వారి కుటుంబం అభ్యుదయ లెఫ్ట్ భావాలు గల కుటుంబం. ఆయన మంచి పేరు ప్రతిష్టలు సంపాదించారు. ఆయనకు భార్య నారమ్మ, ఇద్దరు కొడుకులు ఇద్దరు బిడ్డలు ఉన్నారు. గురువారం ఆయన అంత్యక్రియలు శోభాయమానంగా జరిగాయి. బంధువులు, వివిధ పార్టీల నాయకులు, ఆదివాసి సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు మహిళలు పెద్ద ఎత్తున కదిలి వచ్చి, శ్రద్ధాంజలి ఘటించారు. ఆయనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ సంతాపాన్ని ప్రకటించారు.



ఎంపీఓకు ఉత్తమ సేవా అవార్డు



నవతెలంగాణ-చిట్యాల

మండలంలో విధులు నిర్వహిస్తున్న మండల పంచాయతీ అధికారి రామకృష్ణ ఉత్తమ సేవా అవార్డును స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా అందుకున్నారు. చిట్యాల మండలంలో కొంతకాలంగా మండలవ్యాప్తంగా అత్యుత్తమ విధులు నిర్వహిస్తూ ఉత్తమ సేవలు కనబరిచినందుకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు చేతుల మీదుగా అవార్డు ప్రశంస పత్రాలు అందుకున్నారు. ఆయనతోపాటు మండలంలోని తిరుమలాపురం గ్రామపంచాయతీ లో నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శి రాజేష్ అవార్డు అందుకున్నారు.

నూతన పంచాయతీల ఏర్పాటుతోనే తండాలు అభివృద్ధి



నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

నూతన గ్రామ పంచాయతీల ఏర్పాటుతోనే తండాలు అభివృద్ధి చెందుతాయని కాంగ్రెస్ పార్టీ తొర్రూర్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ అన్నారు. మండలంలోని వెలికట్ట శివారు భోజ్యా తండా ఉమ్మడి గ్రామ సమీపంలో ఉన్న ఈదుల కుంట తండా ప్రత్యేక నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటు కావడంతో గురువారం తండావాసులు సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి కృషితోనే గ్రామ పంచాయతీల ఏర్పాటు జరిగిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో గ్రామాలు,తండాల అభివృద్ధికి ఎమ్మెల్యే చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని కతజ్ఞత చాటుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా మండల నాయకురాలు మాలోతు సునీత రాజేందర్, భోజ్య తండా గ్రామ అధ్యక్షుడు శంకర్ నాయక్, స్థానికులు మాలోతు రవీందర్, రాంచందర్ నాయక్, బానోత్ తేజ నాయక్, మాలోతు శ్రీను నాయక్, నేతావత్ సంతోష్,వెంకన్న నాయక్, నేతావత్ రాములు సజ్జన్, తదితరులు పాల్గొన్నారు.

నిజాయితీ చాటుకున్న యువకుడికి సన్మానం



నవతెలంగాణ-మహదేవపూర్

మండల కేంద్రంలో రోడ్డుపై రూ.30,000 నగదుతో ఓ బ్యాగు దొరికితే నిజాయితీతో ఆ బ్యాగును తిరిగి అప్పగించిన అమీర్ అనే యువకునికి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సన్మానించారు. మహాదేవపూర్ శిశుమందిర్ పాఠశాలలో శాలువాతో సన్మానించి, ఓ బ్యాగును బహుమతిగా అందజేశారు. ఈ కార్త్యమంలో సరస్వతీ విద్యాపీఠం రాష్ట్ర అదనపు అకడమిక్ ఇన్‌చార్జి వూరే సాంబశివరావు, పాఠశాల కరస్పాండెంట్ జగన్మోహన్ చారి పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా జనరల్ బాడీ సమావేశం

నవతెలంగాణ-కోల్‌బెల్ట్

జయశంకర్ భూపాలపల్లి మేధరి(మహేంద్ర) సంఘం జిల్లా జనరల్ బాడీ సమావేశం జిల్లా కేంద్రంలో గురువారం జరిగింది. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గైని రమేష్, పెద్ది పృధ్వీ మాట్లాడారు. వివిధ కమిటీలలో నామినేటెడ్ పోస్టులలో ఉన్న ఖాళీలు, మార్పులు చేర్పులు గురించి, సెప్టెంబర్ 18 ప్రపంచ వెదురు దినోత్సవం గురించి చర్చించడం జరిగింది. నూతనంగా జిల్లా గౌరవాధ్యక్షులుగా పాడి రాజయ్య, ముఖ్య సలహాదారుగా కూచనపల్లి రాజయ్యను ఎన్నుకోవడం జరిగింది. వారిని జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పిల్లి రాయలింగు, సంయుక్త కార్యదర్శి షేర్ల రమేష్ భూపాలపల్లి , లీగల్ అడ్వైజర్ రేపాల సంతోష్ కుమార్, ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల రాజు, సంఘం అధ్యక్షురాలు బూరం పద్మ , ప్రధాన కార్యదర్శి వెంకటమ్మ, భూపాలపల్లి మండల కమిటీ ప్రధాన కార్యదర్శి మసున సంపత్, గణపురం మండల అధ్యక్షుడు చందా ప్రసాద్, కాటారం మండల ప్రధాన కార్యదర్శి మధిర రమేష్, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు దాతల చేయూత

నవతెలంగాణ-చిట్యాల

78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని మండలంలోని జూకల్ గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గ్రామంలోని విద్యావేత్తలు విద్యాభిమానులు, దాతలు పాల్గొని పిల్లలకు రూ.34వేల విలువైన స్పోర్ట్స్ డ్రెస్సులు రూ.24వేల నగదు ప్రోత్సాహాన్ని అందించారు. దాతలు చెరుకు రాజేంద్ర ప్రసాద్‌రావు, గట్టు నిర్మల, రెబ్బ సరళ రత్నాకర్, మెండు సంధ్యారాణి రవీందర్, జంబుల తిరుపతి, మాజీ ఎంపీటీసీ, హనుమాన్ సేవా సమితి సాయి రెడ్డి అందరు కలిసి నగదు ప్రోత్సాహకం అందజేశారు. స్పోర్ట్స్ టీషర్ట్స్ అందించిన దాతలలో ఉస్మాన్ అలీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరగాని కృష్ణ, జూకల్ మడిపడిగే వేణు, చాడ రవీందర్ రెడ్డి, పి నిరంజన్ ఉన్నారు. చేయూత ట్రస్ట్ నుండి విద్యార్థులకు రైటింగ్ ప్యాడ్స్,జాతీయ స్థాయికి ఎన్నికైన విద్యార్థిని సాయి సేవా సమితి వారు ఘనంగా సన్మానించారు. అనంతరం దాతలను ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కోరుకొండ కావ్య పాఠశాల ఎస్ఎంసీ మాజీ చైర్మన్లు పోలోజు సంతోష్, చిరంజీవి పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్. రోకుల సంపత్ కుమార్ అధ్యక్షులు పూర్వ విద్యార్థులు తల్లిదండ్రులు. ఉపాధ్యాయులు రాధికారాణి, మమత, ఉమాదేవి రంజిత్ కుమార్ పాల్గొన్నారు.

'గిరిజన సంస్కృతిని కాపాడుకుందాం'

నవతెలంగాణ-మహబూబాబాద్ /మరిపెడ

మనువాద సంస్కృతి ప్రభావం వలన ప్రాచీన గిరిజన సంస్కృతి, ఆచారాలు రోజురోజుకు కనుమరుగవుతున్న తరుణంలో తీజ్ లాంటి ఉత్సవాలు గిరిజన సంస్కృతిని కాపాడుకునే విధంగా చేస్తాయని అటువంటి సంస్కృతిని కాపాడుకునే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు బానోత్ వెంకన్న నాయక్, గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మాలోతు కిషన్ నాయక్, పిలుపునిచ్చారు. గురువారం స్థానికంగా తీజ్ ఉత్స వాలు ఘనంగా నిర్వహించారు. గిరిజనుల సాంప్రదాయ ఆటలు పాటలతో ఆ ప్రాంతం కోలాహలంగా మారింది. పెళ్ళికాని గిరిజన అమ్మాయిలు గోధుమ నారుతో 9 రోజులపాటు పెంచిన తీజ్ ను నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన తెగలు తరతరాలుగా ఇతర మతాచారాలకు భిన్నం గా తమ సంస్కృతిని కాపాడుకుంటూ ఉనికిని చాటుకుంటూ వస్తున్నాయ న్నారు. ప్రపంచీకరణ, సరళీకరణ విధానాల ఫలితంగా గిరిజనుల సంస్కృతి, ఆచారాలు ప్రమాదంలో పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. వీటికి తోడు ఆధిపత్యం మత మనువాద సంస్కృతి గిరిజన సంస్థతిని నాశనం చేసే విధంగా ఉందన్నారు. గిరిజన తెగల సంస్కృతి బీజేపీ కేంద్రమంత్రి బండి సంజయ్ సనాతన ధర్మంతో పోల్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు మాలోతు కిషన్, బానోత్ సీతారాం నాయక్, దూప్ సింగ్ నాయక్, సిరియా నాయక్,రాజు నాయక్,బానోత్ గంగా బాయ్, బానోతు అ రుణ, సమైక్ పాల్గొన్నారు

మంచం పట్టిన అయ్యగారిపల్లి

- -విష జ్వరాలు, గుణ్యాతో బాధపడుతున్న ప్రజలు
- -గ్రామంలో ఇంటికి ఇద్దరు, ముగ్గురు రోగులు
- -విషమించినవారు పట్టణాలకు
- -పిహెచ్ సీలో అందని వైద్య సేవలు

నవతెలంగాణ- ఇనుగుర్తి

మండలంలోని అయ్యగారిపల్లి గ్రామంలో పది రోజులుగా విష జ్వరాలు విజంభిస్తున్నాయి. గ్రామస్తులు చికన్ గుణ్యాతో మంచం పెట్టారు. ప్రతి ఇంటికి ఇద్దరు ముగ్గురు చొప్పున జ్వరాలు, నొప్పులతో బాధపడుతున్నారు. కొందరి పరిస్థితి విషయంగా ఉండడంతో వైద్యం కోసం పట్టణానికి మెరుగైన వైద్యం కోసం తరలిస్తున్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా గ్రామంలో జ్వరాలు వ్యాప్తి చెందాయని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. మండల కేంద్రానికి కుత వేట్టు దూరంలో అయ్యగారి పల్లి గ్రామానికి విష జ్వరాలు చికెన్ గున్యా వ్యాప్తి రోజురోజుకు పెరుగుతుంది. గత పది రోజులు కిందట పదుల సంఖ్యలో జ్వరబాధితులు ఉండగా నేడు వందల మందికి జ్వరాలు రావడంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న వారికి జ్వరాలు తీవ్రంగా బాధపెడుతున్నడంతో వారు పట్టణ ప్రాంతాలలోని





ప్రైవేటు వైద్యశాలకు చేరుతున్నారు. కొందరికి జ్వరం రాగానే కాళ్ల చేతులు, కీళ్ల పట్టుకొని మంచాల నుంచి కదల లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. జ్వరాలు తగ్గిన నొప్పుల తగ్గడం లేదని బాధపడుతున్నారు. గ్రామంలోని ఆర్ ఎంపీల వద్ద వైద్యం చేయించుకుంటున్నామని, అయ్యగారి పల్లి గ్రామంలో ప్రాథమిక ఉప ఆరోగ్య కేంద్రం ఉన్న రైతులు సకాలంలో తమకు వైద్యం అందించలేక పోతున్నారని పలు వురు రోగులు వాపోతున్నారు. ప్రైవేటు వైద్యశాలకు వెళితే వేల నుంచి లక్షల వరకు ఖర్చు అవుతున్నామని వారు ఆవే దన వ్యక్తం చేశారు. అంత డబ్బులు పెట్టే స్తోమత లేక ఆర్ఎంపిలను ఆశ్రయిస్తున్నామని చెప్పారు. గున్యా గ్రామంలో గున్య గ్రామంలో ఎక్కువగా ఉన్నట్లు తెలిపారు. పంచాయతీ వారు స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం ద్వారా పారిశుద్ధ పనులను కొంతవరకు చేపట్టిన జ్వరాలు అదుపులోకి రాలేదని వర్షాలు కురుస్తుండడంతో రోజు రోజుకు జ్వర పీడితులు పెరుగుతున్నారని అధికారులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు వెంటనే విష జ్వరాలను అదుపులోకి తీసుకొని రావాలని ప్రజలు కోరుతున్నారు.

పట్టించుకోని వైద్య ఆరోగ్యశాఖ

అయ్యగారిపల్లి గ్రామానికి కిలోమీటర్ దూరంలో ఇనుగుర్తి మండల కేంద్రంలో పి హెచ్ సి ఉండి అక్కడ వైద్యులు సిబ్బంది ఉండి కూడా విష జ్వరాలు, గున్య వ్యాప్తి చెంది ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్న పట్టించుకోలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. కొందరికి విష జ్వరాల నుంచి డెం గ్యూ గా మారి రక్తంలో ప్లేట్ లెట్స్ తగ్గిపోతున్నాయని, జ్వరా లు తగ్గేవరకు గ్రామంలో ఉన్న ఆరోగ్య వైద్య ఉపకేంద్రంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి రక్త నమోనాలను సేకరించాలని వారు కోరుతున్నారు. నిరుపేదలు ప్రైవేట్ వైద్యశాలకు వెళ్ల లేక ఇళ్లలోనే మంచాలలో ఉండే బాధపడుతున్నారని తెలిపారు. జిల్లా కేంద్రం నుంచి ప్రత్యేక వైద్య బందాన్ని రప్పించి పరీక్షలు చేయించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

10 రోజులుగా...

పది రోజుల నుండి జ్వరం, కాళ్ల నొప్పులతో బాధపడుతున్నాను, మెరుగైన వైద్యం కోసం ప్రైవేటు ఆసుపత్రికి వెళితే వేల రూపాయల లో ఖర్చు అయిన లాభం లేదు, జ్వరం అంతంత తగ్గిన కాళ్ల, కీళ్ల నొప్పులు తగ్గడం లేదు ఇప్పటికైనా మా గ్రామానికి ప్రాథమిక ఆరోగ్య అధికారులు వచ్చి చికిత్స అందించగలరు.

-బొల్లు సురేష్ అయ్యగారి పల్లి గ్రామవాసి...

ళిగత నాలుగు రోజుల నుండి జ్వరంతో కాళ్ల నొప్పులు వచ్చి నడవలేని పరిస్థితికి వెళ్లిపోయాను మా గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర ఉన్న పట్టించుకునే అధికారులు లేరు, ప్రైవేట్ ఆసుపత్రికి వెళితే డబ్బులు ఎక్కువగా ఖర్చులు అవుతాయని గ్రామంలోని ఆర్ఎంపీలతో వైద్య సేవలు అందించుకుంటున్నాను, తగ్గిన మళ్లీ జ్వరం వస్తూనే ఉంటుంది. ఇప్పటికైనా అధికారులు పాలకులు పట్టించుకోని కోరుతున్నారు.

- చింతల సుమలత అయ్యగారి పల్లి గ్రామవాసి...

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం





నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలోడీసీసీ అధ్యక్షులు లిజేన్న రెడ్డి భరత్ చందర్‌రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. మహబూబాబాద్ శాసనసభ్యులు భూక్యా మురళి నాయక, ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు, జాటోత్ రామచంద్రనాయక్, అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘణపురపు అంజయ్య, టిపిసిసి అధికార ప్రతినిధి చుక్కల ఉదయ్ చందర్‌యూత్ వింగ్, నాయకులు మహిళా వింగ్ నాయకులు, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, ఓబిసిఎల్, మైనార్టీ సెల్, నాయకులు, తదితరులు పాల్గొని విజయవంతం చేసినారు..

తొర్రూరు : పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 78 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన నియోజకవర్గ సమన్వయ కమిటీ అధ్యక్షుడు హనుమండ్ల తిరుపతి రెడ్డి. కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరంజన్ రెడ్డి, విజయపాల్ రెడ్డి, తిరుపతి రెడ్డి మాట్లాడారు. స్వాతంత్ర్య సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం పునరంకితం కావాలని అన్నారు. ప్రజాప్రతినిధులు, పట్టణ, మండల అధ్యక్షులు,వార్డు కౌన్సిలర్లు,పార్టీ శ్రేణులు, నాయకులు పాల్గొన్నారు.

నేషనల్ బేడ(బుడగ)జంగం పోరాట సమాఖ్య సంఘం ఆధ్వర్యంలో...

స్వాతంత్ర్య పోరాటంలో మహానుభావుల సేవలు చిరస్మరణీయం అని నేషనల్ బేడ(బుడగ) జంగం పోరాట సమాఖ్య సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పస్తం సైదులు అన్నారు. గురువారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని స్థానిక కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతం ఆయన మాట్లాడుతూ... దేశంలో దళిత వర్గం పట్ల సామాజిక వివక్ష,అణచివేత నేటికీ కొనసాగుతున్నదని అవేదన వ్యక్తం చేశారు. ఫలితంగా దళితవాడలు వెనుకబాటుతనానికి చిరునామాలు గానే మిగిలిపోయాయనీ అన్నారు. అణగారిన దళితజాతి సమగ్ర అభ్యున్నతే ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కషి చేయాలని కోరారు. సంఘం కార్యకర్తలు నేషనల్ ఉపాధ్యక్షుడు కిన్నెర చిన్న గురవయ్య, నేషనల్ జనరల్ సెక్రెటరీ పత్తి లక్ష్మణ్, తెలంగాణ స్టేట్ ఉపాధ్యక్షుడు అల్లం అర్జున్ రాజు, నేషనల్ సలహాదారుడు పేర్ల సమ్మయ్య, పేర్ల ఆంజనేయులు, పేర్ల శ్రీనాథ్, తెలంగాణ స్టేట్ యూత్ అధ్యక్షుడు పస్తం లక్ష్మణ్, తొర్రూర్ ప్రచార కన్వీనర్ తూర్పాటి సాంబశివ, తొర్రూర్ డివిజన్ కమిటీ నెంబర్ నర్కుటి మద్దయ్య, పస్తం సాంబ తదితరులు పాల్గొన్నారు.

యాదవ యంగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో

ఇనుగుర్తి : మండల కేంద్రంలోని చిన్న ముప్పారం గ్రామంలో యాదవ యంగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో 78వ స్వతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. యూత్ అధ్యక్షులు బోళ్ల అనిల్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల ఆశయాలతో యువత నడవాలని కోరారు. మాజీ ఎంపీటీసీ కదిర జగన్, కారు పోతుల ఉమేష్, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, యూత్ సభ్యులు, యాదవ



సంఘం పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బయ్యారం : మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని గాంధీ సెంటర్‌లో మహాత్మా గాంధీ విగ్రహం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్య, సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, బస్టాండ్ సెంటర్ లోని స్వర్గీయ ఇందిరా గాంధీ విగ్రహం వద్ద బయ్యారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రాజీవ్ గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న వారిని స్మరించుకున్నారు. సొసైటీ డైరెక్టర్ బండారి మల్లయ్య, కేతమల్లు, శ్రీనివాస్, నాయకులు వెంకట్ నారాయణ, ఉప్పలపాటి బాబురావు, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు లింగయ్య తగిర సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు భూక్య రవినాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు నాగరాజు, యూత్ జిల్లా కార్యదర్శి వెంకటపతి, పగడాల శ్రీను, రాధాకష్ణ, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

గార్ల : కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో స్థానిక నెహ్రూ సెంటర్‌లో జాతీయ జెండా ను ఆ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు ఎగురవేశారు. బీజేపీ అధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ మోర్చా కార్యదర్శి రావూక విమల్ జైన్ జెండాను ఎగురవేశారు. వేరువేరుగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో అయా పార్టీల నాయకులు వడ్లమూడి దుర్గా ప్రసాద్, బి నాగేశ్వరరావు, యం రామ్‌గౌడ్,రూపాబాయి,యాకూబ్ పాషా, సుందర్, గుండెబోయిన నాగమణి, గుగులోత్ దేవా తదితరులు ఉన్నారు.

మేదరి సంఘం ఆధ్వర్యంలో

కోల్‌బెల్ట్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మేదరి (మహేంద్ర) సంఘం ఆధ్వర్యంలో గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి మండల సంఘ అధ్యక్షులు గైనీ చంద్రశేఖర్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు గైని రమేష్, ప్రధాన కార్యదర్శి పెద్ది పద్విలు హాజరై పతాకావిష్కరణ గావించారు.

జనసేన పార్టీ అధ్వర్యంలో

మహాదేవపూర్ : 78వ స్వతంత్ర వేడుక ను పురస్కరించుకొని మహాదేవపూర్ పట్టణంలో జాతీయ పతాకాన్ని జనసేన పార్టీ మండల అధ్యక్షులు కాల్వ రాజశేఖర్ గురువారం ఆవిష్కరించారు. మహాదేవపూర్ మండల ప్రధాన కార్యదర్శి శేషోజ్వాల రాజేష్, చిర్ర రాకేష్, అన్నారి రంజిత్, కల్వూరి విజయ్, నారా రవికాంత్, గట్టు హరికష్ణ, గోగుల మధుకర్, నాగరాజ్, శ్రీవాస్తవ, జమీల్, తదితరులు పాల్గొన్నారు.







మహాదేవపూర్ మండల కేంద్రంలో ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన జాతీయ పతాకాన్ని ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలపించడం జరిగింది మండల కాంగ్రెస్ అధ్యక్షులు అక్బర్ ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాపు,సింగల్ విండో చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి, మాజీ ఎంపీపీ రాణి భాయ్,గుడాల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కటకం అశోక్ , రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి విలాసరావు సీనియర్ కాంగ్రెస్ నాయకులు వామన్ రావు,రాంమోహన్,తదితరులు పాల్గున్నారు

మహా ముత్తారం మండల కేంద్రంలో

మహా ముత్తారం మండల కేంద్రంలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. మహా ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పక్కల సడవలి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దవంగర: మండల పరిధి తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ వీరగంటి మహేందర్, ఎంపీడీవో వేణుమాధవ్, ఏఎస్సై విజయ రాజు, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, బీఆర్ఎస్ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, బీజేపీ కార్యాలయంలో బొమ్మెర బోయిన సుధాకర్, కేజీబీవీ పాఠశాలలో ఎస్ఓ గంగారపు స్రవంతి, ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రత్యేకాధికారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.



అక్రమ అరెస్టులను ఖండించాలి

సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ తొర్రూరు డివిజన్ కార్యదర్శిఉడుగుల లింగన్న

నవతెలంగాణ-తొర్రూరు

సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను ప్రథమ ప్రాధాన్యగా భద్రాద్రి, మహబూబాబాద్ జిల్లాలోని ఏజెన్సీ మండలాలకు ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తోరూరు డివిజన్ కార్యదర్శి ఉడుగుల లింగన్న కోరారు. గురువారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ సహజ న్యాయ సూత్రాలకు, రాజ్యాంగానికి, చట్టానికి విరుద్ధంగా సీతారామ ప్రాజెక్టు నీటిని తరలించిపోతున్న జలదోపిడిని ప్రజలు, ప్రజాస్వామ్య ఖవాదులు, మేధావులు, రాజకీయ శక్తులు, ఆదివాసీ గిరిజన సంఘాలు ప్రశ్నించాలని ఆయన అన్నారు. ఈ విషయమై గురువారం ఖమ్మం పర్యటనకు వస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఇల్లందులో తమ నిరసన తెలియజేస్తున్న న్యూ డెమోక్రసీనాయకులు ఆవునూరి మధు తో సహా పార్టీ జిల్లా నాయకులు తుపాకుల నాగేశ్వరరావు, నందగిరి వెంకటేశ్వర్లు, తోడేటి నాగేశ్వరరావు, సారంగపాణి తదితరులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు. అరెస్టు చేసిన నాయకులను, కార్యకర్తలను తక్షణమే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

కేటికే-1 పిట్ కమిటీ అత్యవసర సమావేశం

ఫిట్ సెక్రటరీ గా సదానందం ఎన్నిక

నవతెలంగాణ-కోల్‌బెల్ట్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కొమురయ్య భవన్లో కేటీకే వన్ ఇంక్లైన్ అత్యవసర ఫిట్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సింగరేణి కాలరీష్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, భూపాలపల్లి బ్రాంచ్ సెక్రటరీ మోట పలుకుల రమేష్ లు హాజరయ్యారు. గతంలో కేటికే-1 ఫిట్ సెక్రటరీగా ఉన్న శ్రీనివాస్ అనారోగ్య కారణాలవల్ల పదవికి దూరంగా ఉండడంతో ఫిట్ సెక్రటరీ పోస్ట్ ఖాళీగా ఉండడంతో నూతన ఫిట్ సెక్రెటరీ గా ఫిట్ కమిటీ సభ్యుల మద్దతుతో ఆత్మకూరి సదానందంను ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో జి శ్రీనివాస్, మాతంగి రాంచందర్, గురుజపల్లి సుధాకర్ రెడ్డి, నూకల చంద్రమౌళి, తాళ్ల పోషం తదితరులు పాల్గొన్నారు.

ఒకే ఈతలో రెండు దూడలు

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

సాధారణంగా మేక గొర్రె వంటి జంతువుల్లో రెండేసి చొప్పున సంతానం కలుగుతూ ఉంటాయి ఈసారి ఎంతో ఆశ్చర్యకరంగా ఓ పాడి గేదెకు రెండు దూడలు జన్మించిన అరుదైన సంఘటన చోటుచేసుకుంది మహబూబాబాద్ జిల్లా తొర్రుర్ మండలం లోని వెంకటాపురం గ్రామానికి చెందిన శీలం రామన్న అనే రైతు డైరీ ఫామ్ నిర్వహిస్తూ ఉంటాడు. ఈ క్రమంలో గురువారం ఓ పాడి గేదే రెండు దూడలకు జన్మనిచ్చింది. రెండు దూడలు గర్భంలోనే పేగులు చుట్టుకొని ఉండడంతో చాలా సేపు పశు వైద్యుడు గోపాలమిత్ర యాకుబ్ రెడ్డి చాలా సేపు కష్టపడినా కూడా ఫలితం దక్కలేదు. జన్మించిన రెండు గంటల్లోపే మృతిచెందాయి.

రాష్ట్ర ఇన్నోవేషన్‌సెల్‌కు ఎంపిక

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర ఇన్నోవేషన్ సెల్కు ఎంపికయ్యారు. గురువారం జిల్లా కేంద్రంలో పాఠశాల విద్యార్థులను రాష్ట్ర అటవీశాఖ చైర్మన్ పోడం వీరయ్య భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా విద్యాశాఖ అధికారి విద్యార్థులను సన్మానించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మడక మధు మాట్లాడుతూ తన ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో కార్యక్రమం పై విద్యార్థుల ప్రదర్శనకు రాష్ట్రస్థాయి ఇన్నోవేషన్ సెల్‌కు విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు ఈ సందర్భంగా విద్యార్థులను పలువురు అభినందించారు.

అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ- తొర్రూరు

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రం లోని అంబేద్కర్ థియేటర్ సమీపంలో ఒక ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన 30 క్వింటాల రేషన్ బియ్యం గురువారం పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్సై ఉపేందర్ తెలిపారు. తొర్రూరు పట్టణానికి చెందిన మా శెట్టి కిష్టయ్య అను వ్యక్తి ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన బియ్యం స్వాధీనపరచుకొని, కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు. రేషన్ బియ్యం ఎవరు కొన్న, అమ్మిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయ

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

ఆర్థిక ఇబ్బందుల తో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని చెర్లపాలెం గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే చర్లపాలెం గ్రామానికి చెందిన కర్ర అశోక్ రెడ్డి 50 ఇంట్లో ఇబ్బందులు, ఆర్థిక పరిస్థితులు సహకరించక ఫతేపురం శివారులో ఓ చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి బంధువులు, కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నట్లు ఎస్సై ఉపేందర్ తెలిపారు.

ఉత్తమ విద్యార్థులకు నగదు పురస్కారం



నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నగదు పురస్కారాలను అందజేశారు. జెడ్పిఎస్ఎస్ బాలుర పాఠశాలలో బాసాని సుదర్శన్ స్మారకార్థం పదవ తరగతిలో ప్రథమ స్థానంలో నిలిచిన ఎన్. ధనుష్ కు 5 వేలు నగదు పురస్కారం అందజేశారు. ద్వితీయ స్థానంలో నిలిచిన చరణ్ కు దిడ్డి సాంబయ్య స్మారకార్థం ఆయన కుమారులు రమేష్, ప్రభాకర్ లు రూ.4 వేలు అందజేశారు. తతీయ స్థానంలో నిలిచిన హరీష్‌కు రూ.3వేలు నగదును సామల వీరేశం స్మారకార్థం అయన కుమారుడు సామల బిక్షపతి అందజేశారు. జడ్పీహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో కే.వర్షితకు రూ.5వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన భానుశ్రీకి 4,000, తతీయ స్థానంలో నిలిచిన బి.హారికకు రూ.3వేలు నగదు పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, శ్రీలత, ఉపాధ్యాయులు అజీముల్లా, సదానందం, రాజబాబు, ప్రసాద్, పద్మ ఉదయశ్రీ, కుమార్, ఉమా, లక్ష్మి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్లు అనురాధ, మామిడి తిరుపతమ్మ, సభ్యులు కవిత, అనిత, రాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

అమ్మ చారిటబుల్ ట్రస్టు సహాయం

నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని మల్లంపల్లి గ్రామానికి చెందిన నీలారపు సోమయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో గురువారం అమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు దేవగిరి సూర్య ప్రకాష్ సహకారంతో 25 కిలోల బియ్యంతో పాటు నిత్యవసర సరుకులను ట్రస్టు చైర్మన్ యతిపతి శ్రీకాంత్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి జీడి హరీష్, ట్రస్ట్ సభ్యులు వర్రె కుమారస్వామి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

వేలేరులో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-వేలేరు





మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కోమి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో లక్ష్మీ ప్రసన్న, పోలీస్ స్టేషన్లో ఎస్సై ఏ సురేష్, జెడ్పిహెచ్ఎస్ వేలేరులో హెచ్ఎం జి రాజన్న, ఎంపీపీఎస్ వేలేరులో హెచ్ఎం లీలాబాయి, మండలకేంద్రం వేలేరుతో పాటు గ్రామాలలో ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాలు, పాఠశాలల్లో, నలుకూడళ్లలో, అంబేద్కర్ విగ్రహాల వద్ద, వివిధ రాజకీయ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ముప్వన్నెల జెండాను ఎగురవేసి 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం వేలేరులోని అంబేద్కర్ సెంటర్ వద్ద జడ్పిహెచ్ఎస్ వేలేరు విద్యార్థులు పిరమిడ్ఆకారంలో నిలబడి జాతీయ జెండాను ఊపుతూ జాతీయ ఐక్యతను తెలిపారు. ఎంపీపీఎస్ వేలేరు విద్యార్థులు వివిధ జాతీయ గేయాలకు నత్య ప్రదర్శన చేసి గ్రామ ప్రజలను అలరించారు. జడ్పిహెచ్ఎస్ వేలేరులో బిగ్ హెల్ప్ బమ్మెర పోతన అవార్డు ఫర్ ఎక్సలెన్సీ వారు ప్రతి సంవత్సరం అందించే మొదటి, ద్వితీయ బహుమతులను హెచ్ఎం రాజన్న ఆధ్వర్యంలో విద్యార్థులకు అందించారు. అదేవిధంగా 2023-24 విద్యా సంవత్సరంలో 10 వ తరగతిలో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులు పల్లా సాహిత్య, సాహితిలకు వేలేరు గ్రామానికి చెందిన వ్యాపారవేత్త గౌరీశెట్టివెంకటేశ్వర్లు సిల్వర్‌మెడల్స్ అందజేసారు. వేలేరు పోలీస్ స్టేషన్‌లో జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం ఎస్సై అజ్మీర సురేష్ మాట్లాడుతూ ఫ్రెండ్లీ పోలీసింగ్ ప్రతిబింబించేలా ప్రజలకు సేవలందించాలన్నారు. 78వ స్వాతంత్ర దినోత్సవము సందర్భంగా ఉత్తమ సేవ అవార్డ్ పొందిన హెడ్ కానిస్టేబుల్ వెంకటయ్య ను, పిసి నుండి హెడ్ కానిస్టేబుల్ గా ప్రమోషన్ పొందిన సుందర్ రాజును తన సిబ్బందితో కలిసి ఎస్సై అభినందించారు. ఎంపిడిఓ కార్యాలయం వేలేరులో డిప్యుటేషన్ పై విధులు నిర్వహిస్తున్న టైపిస్ట్ సిహెచ్ రవీందర్, కార్యదర్శి రాజిరెడ్డి లకు ఉత్తమ సేవా అవార్డ్ రావడం పట్ల ఎంపిడిఓ లక్ష్మిప్రసన్న తన సిబ్బందితో కలిసి అభినందనలు తెలిపారు. కార్యక్రమాలలో డిటి వేణు, ఎంపిఓ విమల, ఏపిపిఎస్ చైర్మన్ చైర్మన్ బైరి రాణి, ఆయా పాఠశాలల ఏపిపిఎస్ చైర్మన్లు, ప్రభుత్వ అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నేతను కలిసిన శ్రీకాంత్ గౌడ్

నవతెలంగాణ-దేవరుప్పుల



ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అనంతరం ఢిల్లీ నుండి హైదరాబాద్ కి వచ్చిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణమాదిగను జిల్లా బిఆర్ఎస్ నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ హైదరాబాద్ మల్లాపుర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గూడూరు మహేష్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ అవార్డు అందుకున్న అర్చక ఉద్యోగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డివిఆర్ శర్మ

నవతెలంగాణ-పాలకుర్తి



78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలో గల శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ఉప ప్రధాన అర్చకులుగా పనిచేస్తున్న రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ కన్వీనర్ బివిఆర్.శర్మ ఉత్తమ ఉద్యోగిగా ప్రభుత్వ విప్, బీర్ల ఐలయ్యతో పాటు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ షేక్ బాషా చేతుల మీదుగా అవార్డు అందుకున్నా రు.

రైతులను రాజు చేయడం కాంగ్రెస్‌తోనే సాధ్యం

నవతెలంగాణ-దేవరుప్పుల



ఇచ్చిన మాటను కట్టుబడి రైతులకు రెండు లక్షల రూపాయల వరకు రుణ మాఫీ చేసి వారిని రాజులను చేయడామే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు నల్ల శ్రీరాములు అన్నారు .ఈ సందర్భంగా మండల కేంద్ర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు .ఈ కార్యక్రమంలో నాయకులు సురేష్ బాబు ,కాసారపు ధర్మారెడ్డి ,భువనగిరి యాకస్వామి ,మహ్మద్ రసూల్ ,నాగరాజు ,రాంచందర్ నాయక్ ,నరేందర్ తదితరులు పాల్గొన్నారు .

ప్రశంసా పత్రం అందుకున్న ఏఎస్ఐ

నవతెలంగాణ-దేవరుప్పుల



మండలంలోని పోలీసు అధికారి ఎఎస్ఐ సదానందం మూడు సంవత్సరాలుగా ఉత్తమ సేవలు అందిస్తూ వచ్చారు .ఈ సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రభుత్వ చిఫ్ విప్ అలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ,కలెక్టర్ రిజ్వాన్ బాషా చేతుల మీదుగా ఉత్తమ సేవా ప్రశంస సేవ పత్రాన్ని అందుకున్నారు .ఈ సందర్భంగా శ్రేయోభిలాషులు సదానందంకు కృతజ్ఞతలు తెలిపారు .

బండనగరం పాఠశాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

నవతెలంగాణ-బచ్చన్నపేట



78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడులను మండలం లోని బండనగరం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం ఇజ్జగిరి సిద్దయ్య గ్రామ పంచాయతీ సెక్రెటరీ భరత్ కిషోలు విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ దేశ స్వతంత్రాన్ని విద్యార్థు లకు తెలుపుతూ ప్రతిఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని అన్నారు. బండనాగరం ఇజ్జగిరిరాములు 40 మంది విద్యార్థులు వేసుకోవడానికి బూట్లు, ఐడికార్డ్స్, అలాగే ఆగస్టు 15 పురస్కరించుకొని ఆటల పోటీలు నిర్వహించి,గెలిచిన విద్యార్థులకు, షీల్డ్, అందించి విద్యార్థులకు మనోధైర్యాన్ని నింపారు, స్కూల్ అభివద్ధి కొరకు గ్రామ ప్రజల సహకారం నా వంతు సహకారం ఉంటుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చల్ల సుధాకర్ రెడ్డి, కవిత రాజనర్సయ్య అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్, బాల లక్ష్మి, మహిళా సంఘం అధ్యక్షురాలు పద్మ అంగన్వాడీ టీచర్ రజిత, విజయ డైరీ చైర్మన్ పల్లపు రామకష్ణ, ఆశా వర్కర్ అనిత, కారోబార్ ఏరోజు శ్రీనివాస్, గ్రామ యువకులు, రాపెల్లి జనార్ధన్, ఇజ్జగిరి, నారాయణ, శేఖర్‌లు పాల్గొన్నారు.

కక్షసాధింపు జరిగితే ప్రజలే తరిమికొడతారు : టి.రాజయ్య



నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

ఎన్నికలప్పుడే రాజకీయాలని, తదనంతరం ప్రజల శ్రేయస్సు లక్ష్యంగా భావించి పనిచేయాలని పాత కడియం శ్రీహరి కాకుండా మారిన కడియం శ్రీహరిగా వ్యవహరిస్తే బాగుంటుందని మాజీ ఎమ్మెల్యే డాతాటికొండ రాజయ్య అన్నారు. గురువారం నియోజకవర్గ కేంద్రంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట మాజీ జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ జెండావిష్కరించారు. అనంతరం రాజయ్య మాట్లాడుతూ కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నాయని, గత పదేళ్ల కాలం బీఆర్ఎస్ ప్రభుత్వం కెసిఆర్ నాయకత్వంలో వ్యవసాయ రంగంలో నెంబర్ వన్ గా నిలిచిందని, ఐక్యరాజ్య సమితి సైతం గుర్తింపు పొందిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఉందని అన్నారు. కోటి ఎకరాల మాగానికి సాగునీరు అందించాలని, సంకల్పంతో పల్లెల్లో కుంటలు, చెరువులు, మరమ్మతులతో సాగునీటి తో నింపిందని అన్నారు. రాష్ట్రంలో 12690 గ్రామాలకు పల్లె ప్రగతి పేరిట గ్రామపంచాయతీ అవసరాలకు మౌలిక సదుపాయాల నిమిత్తం చేయూతనిచ్చిందని అన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల శ్రమతో 2001 నుంచి ఇప్పటివరకు తెలంగాణ శ్రేణులు, ఉద్యమవాదులు, అభిమానులు గొప్పగా పనిచేసి కడియం శ్రీహరి కేసీఆర్ పిలుపుమేరకు ఎమ్మెల్యేగా గెలిపించారని అన్నారు. అందుకు అనుగుణంగా కడియం కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. చిలుపూరు మండలం శ్రీపతి పల్లి గ్రామం సర్పంచ్ ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు రెండు మార్లు పొందిందని అలాంటి వారిపై, కేసులు పెట్టడం సరైందేనా అన్నారు. ప్రతీ బీఆర్ఎస్ కార్యకర్తకు ఎల్లవేళలా అండగా ఉండి, తోడ్పాటును అందిస్తానని అన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆత్మ పరిశీలన చేసుకుని ఎవరిఓట్లతో గెలిచానని తెలుసుకోవాలన్నారు. ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేరలేదని, రుణమాఫీ అస్తవ్యస్తంగా ఉందని ఎద్దేవా చేశారు. రైతు భరోసా అందించిన పాపాన పోలేదని, గ్రామాలలో అభివద్ధి కుంటుపడిందని అన్నారు. ప్రభుత్వాలు హామీలు ఇవ్వడమే కాకుండా అమలుపరిచే దిశగా పని చేయాలని అన్నారు. 8నెలల కాలం ముగిసిందని అన్నారు. వంద పడకల ఆసుపత్రి బీఆర్ఎస్ ప్రభుత్వంలోని మంజూరు అయిందని, చిల్పూర్ గుట్ట అభివద్ధికి రూ. 10 కోట్లు అలాగే ఉందని, మున్సిపాలిటీ అయ్యే అవకాశం ఉన్నప్పటికీ ఆపుచేసినట్లు పేర్కొన్నారు. రిజర్వాయర్లు సైతం నియోజకవర్గంలో వట్టిపోయాయని అన్నారు. రాజకీయాలను పక్కకు పెట్టి నియోజకవర్గంలో అభివద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.

కడియంకు చిత్తశుద్ధి ఉంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి చూపించాలన్నారు. 20 ఏళ్ల కాలంలో నియోజకవర్గంలో ఎలాంటి కక్ష సాధింపు చర్యలు, ఎలాంటి కేసులు లేవని పునరావతమైతే ప్రజలు తిరగబడతారని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

- ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం రమణారావు

నవతెలంగాణ-వరంగల్



విద్యార్థులు చదువు లతో పాటు అన్నిరంగాలలో రాణించాలని వర్ధన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.రమణరావు సూచించారు గురువారం పాఠశాల ఆవరణలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పుర స్కరించుకొని ఆయన మాట్లాడారు. వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాల లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎన్సిసి మాస్టర్ మనుజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్సిసి క్యాండిడేట్స్ నిర్వహించిన పేరేడ్ ఆకర్షణ ఏమైనా విన్యాసాలు విద్యార్థులను ఉపాధ్యాయులను గ్రామస్తులను ఆకట్టుకున్నాయి. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాజరైన గ్రామస్తులను అబ్బురపరిచే విధంగా ఎన్‌సీసీ పీరియడ్ క్యాండిడేట్స్ విద్యార్థులు క్రమశిక్షణ విధానం అలరించాయి. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి రామారావు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు క్రమశిక్షణతో పాటు చదువులలో ఆటపాటలలో ముందుండాలని ఆయన కోరారు. ప్రతి పౌరుడు దేశ భవిష్యత్తు కోసం రక్షణగా నిలవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

స్వాతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం కలెక్టరేట్లో ఘనంగా నిర్వహించారు. సమీకత కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యాలయంలో ....

స్థానిక కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో స్వాతంత్ర వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ముఖ్య అతిథిగా ఈ వేడుక వేడుకల్లో పాల్గొన్నారు. డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేసి దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిర, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాళ కళ్యాణి, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు జక్కుల అనిత, పట్టణ అధ్యక్షులు బుచ్చిరెడ్డి, ఎంపీటీసీ మెరుగు బాలరాజు గౌడ్, వంగాళ మల్లారెడ్డి, నరసింగరావు, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి సుంకరి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట : మండల కేంద్రంతో పాటు మండల పరిధి గ్రామాలలో 78 వ స్వాతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పెరిక సంఘం ఆధ్వర్యంలో సంఘ కార్యాలయంలో మంచాల వెంకటయ్య పథావిష్కరణ చేశారు. అలాగే వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఆయా గ్రామ అధ్యక్షులు జండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా మండల పరిధిలోని వివిధ సంఘాల ఆధ్వర్యంలో ముఖ్యంగా పెరిక సంఘం ఆధ్వర్యంలో మంచాల వెంకటయ్య అధ్యక్షతన సంఘ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేశారు. సంఘ సభ్యులు ఉపాధ్యక్షులు దాచేపల్లి మల్లేశం, ప్రధాన కార్యదర్శి సందెల బాల సిద్దులు, అలాగే కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ప్రాథమిక వ్యవసాయ కార్యాలయంలో పిఎసిఎస్ చైర్మన్, పులిగిల్ల పూర్ణచందర్, అలాగే వివిధ పార్టీల అధ్యక్షులు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కోడూరు మహాత్మాచారి, బిజెపి మండల అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, ఆటో ట్రాలీ యూనియన్ ప్రెసిడెంట్ లింగారెడ్డి, పిఎసిస్ ఆధ్వర్యంలో పులిగిల్ల పూర్ణచందర్, ప్రభుత్వ హాస్పిటల్ లో సూపర్డెంట్ శ్రీనివాస్ అలాగే వివిధ కార్యాలయాల ఆవరణలో ఆయా శాఖాధిపతులు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ ఉపన్యాసాలతో పాటు తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల గురించి వివరించారు.

రెపరెపలాడిన త్రివర్ణ పతాకాలు

పాలకుర్తి : 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం త్రివర్ణ పతాకాలు రెపరెపలాడాయి. తహసిల్దార్ కార్యాలయం ముందు తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో కార్యాలయం ముందు ఎంపీడీవో రాములు, పోలీస్ స్టేషన్లో ఎస్సై మోడం సాయి ప్రసన్నకుమార్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏడిఏ అజ్మీర పరశురాం నాయక్, మిషన్ భగీరథ కార్యాలయంలో డి ఈ సంధ్య, విద్యుత్ శాఖ అర్బన్ కార్యాలయం ముందు అర్బన్ ఏఈ ఆవిరినేని రణధీర్ రావు, విద్యుత్ శాఖ రూరల్ కార్యాలయం ముందు ఏ ఈ బోయిని సత్తయ్య, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ సిద్ధార్థ రెడ్డి, ఆప్కారి కార్యాలయంలో ఆప్కారి సీఐ బి. సంతోష్ రెడ్డి, విద్యాశాఖ కార్యాలయంలో నోడల్ అధికారి పోతుగంటి నర్సయ్య, దేవస్థానంలో ఈవో లక్ష్మీ ప్రసన్న, తొర్రూర్ సొసైటీ ఆధ్వర్యంలో సొసైటీ చైర్మన్ గోనె మైసిరెడ్డి, పాలకుర్తి సొసైటీలో సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, బిఆర్ఎస్ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్, బిజెపి కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు దుంపల సంపత్, ప్రగతి విద్యాలయంలో పాఠశాల ప్రిన్సిపాల్ వీరమనేని వెంకటేశ్వరరావు, సిద్ధార్థ పాఠశాలలో పాఠశాల ప్రిన్సిపాల్ జక్కుల రవీందర్, సుధా టెక్నో స్కూల్ లో పాఠశాల ప్రిన్సిపాల్ రాపాక విజయ్, కార్మెల్ స్కూల్లో పాఠశాల ప్రిన్సిపాల్ లిజ్ బెత్, ఉర్దూ పాఠశాలలో ఎండి వహీద్, తో పాటు మండలంలోని గ్రామపంచాయతీల ముందు గ్రామాల ప్రత్యేక అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఆటో యూనియన్లు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, ఎస్సై ఎం లింగారెడ్డి, పాలకుర్తి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముస్కు రాంబాబు, అర్డబ్ల్యూఎస్ ఏఈ నాగుల ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.



కొడకండ్ల : 78వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ చంద్రమోహన్ తో పాటు వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో ప్రభుత్వ పాఠశాలల్లో అయా శాఖలకు చెందిన అధికారులు ప్రధానోపాధ్యాయులు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన మండల పార్టీ అధ్యక్షులు వివిధ కుల సంఘాలకు చెందిన అధ్యక్షులు ఆధ్వర్యంలో జెండా ఎగురవేసి స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్ : డివిజన్ కేంద్రంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి, రెవెన్యూ కార్యాలయంలో మేజర్ గ్రామ పంచాయితీలో ఆర్డీఓ డీఎస్ వెంకన్న, తహశీల్ కార్యాలయంలో తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఏసిపి కార్యాలయంలో ఏసిపి భీం శర్మ, మార్కెట్ కార్యాలయంలో కార్యదర్శి భాస్కర్, పోలీస్ స్టేషన్ లో సీఐ జి. వేణు, మండల వ్యవసాయ అధికారి ఏఓ చంద్రన్ కుమార్, శివునిపల్లిలో డీఎల్పీవో వెంకట్ రెడ్డి, పంచాయితీ కార్యదర్శి శ్రీకాంత్, చాగల్లు గ్రామంలో చుక్క లింగయ్య, ఇతర గ్రామాల్లో అధికారులు 78వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

లింగాలగణపురం : మండల కేంద్రము తో పాటు అన్ని గ్రామాలలో 78వ స్వాతంత్ర దినోత్సవ పురస్కరించుకొని గురువారం జాతీయ పథకాన్ని ఆవిష్కరించి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. పోలీస్ స్టేషన్లో ఎస్సై శ్రావణ్ కుమార్ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జలంధర్ రెడ్డి తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ వినయలత విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏ ఈ శంకరయ్య శ్రీరామ పాల ఉత్పత్తి ధరల కేంద్రం వద్ద చైర్మన్ మేడ తిరుమలయ్య పశు వైద్య కార్యాలయంలో డాక్టర్ అనిత మోడల్ స్కూల్లో ప్రిన్సిపల్ పుష్పకుమారి కస్తూర్బా గాంధీ హాస్టల్లో స్పెషల్ ఆఫీసర్ అన్నపూర్ణ వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో వెంకటేశ్వర్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ కరుణాకర్ రాజు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో జలంధర్ రెడ్డి యువసేన యూత్ అధ్యక్షులు రమేష్ గౌడ సంఘం అధ్యక్షులు స్వామి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివకుమార్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి, నాయకులు నాగేందర్ రాజు, గణపతి, ఆంజనేయులు, గంగాధర్, వీరయ్య, శేఖరు, యాదగిరి, వెంకటేష్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేలపోగుల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో...

మండలం లోని నేలపోపోగుల గ్రామంలో 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం నేలపోగుల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు సాంస్కృతిక సేవ రాష్ట్ర కార్యదర్శి నేలపోగుల మాజీ ఎంపీటీసీ డాక్టర్ గుగ్గిల్ల నర్సయ్య , గ్రామ శాఖ అధ్యక్షులు గైని ప్రవీణ్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ ఆవుల ఎల్లమ్మ గుగ్గిల్ల కొమరయ్య ఓబీసీ సెల్ సభ్యులు జోగురాజు జోగు ఆంజనేయులు సిలుగూరి ఐలయ్య గోగు కొమురయ్య మందుగులోజు సత్తయ్య బోడ దావీదు గొల్లనకొండ రామచంద్రు జనగాం అబ్బు సాయిలు సులుగూరి యాదగిరి యూత్ నాయకులు మల రాజు పన్నీరు అరుణ్ గొలనకొండ నాగరాజు తేరాల శ్రీకాంత్ సముద్రాల శ్రీధర్ గుగిల్ల మనోజ్ నాగరాజు మంజలేకర్ మహేందర్త్ అఖిల్ రాకేష్ నాయకులు గ్రామ ప్రజలు స్కూల్ విద్యార్థులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నర్మెట్ట : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆవరణలో ఎంపిడిఓ అరవింద్ తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో మహిపాల్ రెడ్డి పోలీస్ స్టేషన్లో ఎస్ ఐ నగేష్ మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి డి సంతోష, మండలంలోని వివిధ రైతు వేదికల దగ్గర ఏఈవోలు అన్ని ప్రభుత్వ కార్యాలయం ఆవరణలో జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. అమాని సంఘం, తాపీ మేస్త్రి, దివ్యాంగులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బిజెపి నాయకులు, వారి వారి మండల కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వీట్స్ పంచుకొనీ సంబరాలు చేసుకున్నారు.

దేవరుప్పుల : 78వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో తహసీల్దార్ హుస్సేన్, మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ డిఇఓ రాము, పోలీస్ స్టేషన్ లోఎస్ఐ సజన్ కుమార్ ,కాంగ్రెస్ మండల పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ మండల బిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ కార్యాలయంలో తీగల దయాకర్ ఆయా ప్రభుత్వ కార్యాలయంలలో,వివిధ కార్మిక యూనియన్ లు,వాడవాడన ఘనంగా జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు.













నవతెలంగాణ
హనుమకొండ
శుక్రవారం | ఆగస్టు 16, 2024 | www.navatelangana.com

ఎస్‌కేఎస్ ఫౌండేషన్ స్కూల్లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హన్మకొండ విద్యారణ్యపురి ఎస్ కె ఎస్ ఫౌండేషన్ స్కూల్‌లో 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఎంతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎస్‌కేఎస్ ఫౌండేషన్ స్కూల్ ప్రిన్సిపాల్ కందికట్ల రజిత మాట్లాడుతూ దేశ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, జాతీయ జెండాను ఎగురవేసి, వందనం చేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ వేడుకల్లో చిన్నారులు ఎంతగానో జాతీయనాయకుల వేషాధారణతో మురిపించారు. స్వాతంత్రోద్యమంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన అమరవీరుల త్యాగఫలం, వారి పోరాటప్రతిభను గుర్తుచేస్తూ ఉపాధ్యాయులు విద్యార్థులు మాట్లాడారు. విద్యార్థినీ విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన పిరమిడ్స్ ప్రధానాకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో ఎస్‌కేఎస్ ఫౌండేషన్ స్కూల్ ఉపా ధ్యాయనీ, ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

విద్యాశాఖలో ఏఎస్ఓ విజయ్ కుమార్‌కు అవార్డు



నవతెలంగాణ-సుబేదారి

స్వాతంత్ర్య దినోత్సవ సంద ర్భంగా విద్యాశాఖలో పనిచేస్తు న్న అసిస్టెంట్ స్టాటిసికల్ కో-ఆర్డినేటర్ విజయ్‌కుమార్ జి ల్లా మంత్రి కొండా సురేఖ, కలెక్టర్ ప్రావీణ్యల చేతుల మీదుగా అ వార్డు అందుకున్నారు. సమగ్రశిక్షలోని అమ్మఆదర్శ పాఠశాల సివిల్ పనులు, యుడైస్, విద్యార్థుల ముఖ హాజరు, విద్యాశాఖకు సంబంధించిన అనేక స్టాటిస్టికల్ డాటా నుసమన్వయపరిచే పనులను సమర్థవంతంగా నిర్వహించినం దుకుగాను ఈ అవార్డుకు ఎంపికయ్యారు. ఇందుకుగాను ఇన్చార్జి జిల్లా విద్యా శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది, సమగ్ర శిక్ష సిబ్బంది, సమగ్రశిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మొగిలిచెర్ల శ్రీనివాస్, ఉద్యోగులు శుభాకాంక్షలు తెలియజేశారు.

జిల్లాలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు









నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ లోని టీ ఎన్ జీ ఓస్ భవన్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ జిల్లాలోని ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, ఉద్యోగులకు, ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.తదనంతరం ఉత్తమ ఉద్యోగులుగా అవార్డులు వచ్చిన టీఎన్‌జీఓస్ నేతలు పనికెల రాజేష్, పృథ్వీలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేష్,హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు లక్ష్మణ్ రావు, కేంద్ర సంఘం నేతలు శ్యామ్ సుందర్,సారంగపాణి,మోయిజ్,లక్ష్మి ప్రసాద్,జిల్లా నేతలు చీకటి శ్రీనివాస్, రాజేష్ ఖన్నా రామ్ ప్రసాద్,పైడి రాజు, రాజీవ్, అనూప్, ప్రణయ్, పృథ్వీ, రాజేశ్వర్, శివ, అలి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో....

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎన్సిసి విద్యార్థుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కేయూ పాలక మండలి సభ్యులు డాక్టర్ చిర్రా రాజు, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఫుల్లా రమేష్, సహాయక రిజిస్టర్ అశోక్ బాబు, డాక్టర్ భాస్కర్, ఆచార్య జయ చందర్, డాక్టర్ రమేష్ రెడ్డి, డాక్టర్ భాస్కర్, ఎన్సిసి అధికారులు డాక్టర్ స్వామి, డాక్టర్ ప్రసాద్, కళాశాల పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ డాక్టర్. ఆది రెడ్డి, డాక్టర్ జితేందర్, సుశీల్, రాజు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాకతీయ యూనివర్శిటీలో...

నూతన ఓరవడుల తో విశ్వవిద్యాలయం ముందుకు పయనం" అని కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లా రెడ్డి అన్నారు, విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణం లో 78 వ స్వాతంత్ర దినోత్సవ సంబరాలలో ముఖ్య అతిదిగా పాల్గొని, విశ్వవిద్యాలయ పాలక మండలి సభ్యులు ఆచార్య బి.సురేష్ లాల్, డాక్టర్ బి.రమ, డాక్టర్ ఎన్. సుదర్శన్, డాక్టర్ సుకు మారి సమక్షంలో జాతీయ జెండాను ఎగురవేసి, బోధనా, బోధనేతర సిబ్బం ది, పరిశోధకులు, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు ఆచార్య బి.సురేష్ లాల్, డాక్టర్ బి.రమ, డాక్టర్ ఎన్. సుదర్శన్, డాక్టర్ సుకుమారి, బాలు చౌహాన్, కే.అనితా రెడ్డి డాక్టర్ పృథ్వీ రాజు తదితరులు పాల్గొన్నారు.

డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ....

హనుమకొండ గుండ్ల సింగారం భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో హనుమకొండ గుండ్ల సింగారంలో 78వ,స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు మోలుగురి అశోక్ జాతీయ జెండాను నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి మాట్లాడుతూ దేశం కోసం బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాటం చేసిన జాతీయోద్యమ వీరుల స్ఫూర్తితో నేటి యువత నమస్ సమాజ నిర్మాణం కోసం పోరాటం చేయాలని, నాటి వీరులను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. దేశంలో బిజెపి ప్రభుత్వం నిరుద్యోగ యువతను నిండా ముంచిందని సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఉన్న ఉద్యోగాలను కూడా పీకుతుందని, దీనికి వ్యతిరేకంగా యువత ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఓర్సు చిరంజీవి, జిల్లా కమిటీ సభ్యులు ఓర్సు సంతోష్, ఎం. సతీష్,ఎస్, విక్రమ్,అంజి, అజయ్, బాబు తదితరులు పాల్గొన్నారు.

ఏకశిల హై స్కూల్ లో

హనుమకొండ కేయూసీ రోడ్‌లోని ఏకశిల హైస్కూల్ లో 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏకశిల హైస్కూల్ ప్రిన్సిపాల్ బేతి శైలజారెడ్డి దేశ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, జాతీయ జెండాను ఎగురవేసి, జాతీయగీతాన్ని ఆలపించారు. ఈ వేడుకల్లో చిన్నారులు పలు జాతీయనాయకుల వేషాధారణతో మురిపించారు. ఈ కార్యక్రమంలో ఏకశిల డైరెక్టర్ బేతి కొండల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ బేతి శైలజారెడ్డి , ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో...

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలని హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పశ్చిమ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి హాజరై జాతీయ జెండా ఎగురావేశారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్సీ బస్వారాజు సారయ్య కుడా చైర్మన్ శ్రీ ఇనుగాల వెంకట్రాంరెడ్డి , వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు పోతుల శ్రీమాన్, రహీమున్నీసా బేగం, కట్టా రఘుపాల్ రెడ్డి, సయ్యద్ విజయ రజాలి, మామిండ్ల రాజు, ఎ.రాములు, మొహమ్మద్ అజీజ్ ఖాన్, మానస రాంప్రసాద్, మాజీ కార్పొరేటర్లు ఎ.నాగరాజు, కే.మాధవిరెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ ఎంబాడి రవీందర్, నాయకులు బిన్నీ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో....

మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా 78వ స్వతంత్ర వేడుకలను జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కటకం పెంటయ్య మాట్లాడారు. కార్యక్రమంలో కనుకుంట్ల రవికుమార్, మాందాటి మనోజ్ కుమార్, పూజారి సత్యనారాయణ, పెరుకారి శ్రీధర్, బక్కీ రాజ్ కుమార్, కోల జనార్ధన్, మాందాటి సాయి రూప్, కృష్ణమూర్తి, రాజు, అనిల్ పాల్గొన్నారు.

వాగ్దేవి గ్లోబల్ స్మార్ట్ స్కూల్లో...

నయీంనగర్ : వాగ్దేవి గోబల్ స్మార్ట్ స్కూల్ లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు స్వాతంత్ర సమరయోధుల వేషధారణలతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ నల్ల వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ 1947 ఆగస్టు 15 న మన దేశం స్వాతంత్ర్యాన్ని సాధించిన రోజు, మనకు సమానత్వం ,స్వేచ్ఛ , న్యాయం పొందిన రోజు, ఈ స్వేచ్ఛ కోసం పోరాడిన మహవీరుల త్యాగం, వారి త్యాగాలు మనం ఎప్పటికి గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

56వ డివిజన్ గోపాల్‌పూర్‌లో ....

78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకను పురస్కరించుకుని 56వ డివిజన్ లోని గ్రామపంచాయతీ కార్యాలయం, కాంతయ్య నగర్, అమరావతి నగర్, దేవరాజ్ కాలనీ, ఉషోదయ కాలనీ, వివేక్‌నగర్, ఎఫ్‌సిఐకాలనీ, గోపాల్‌పూర్‌చర్చి, కనకదుర్గ కాలనీ గోపాల్పూర్ హై స్కూల్ , ఆయా కాలనీలో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని కార్పొరేటర్ సిరంగి సునీల్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సునీల్ కుమార్ మాట్లాడుతూ జాతీయ సమైక్యత, జాతీయ సమగ్రతను కాపాడుటకు ప్రతి పౌరుడు కషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరి పూర్ణ చందర్ ,కందుకూరి రజనీకాంత్, మాజీ ఎంపిటిసి పెద్ద రాజు, సారంగపాణి, లోకిని చందర్, బి.రవీందర్‌రెడ్డి ,కందుకూరి మహేందర్ ,బి. చంద్రమౌళి,ఎం.ప్రభాకర్, ఇమ్మడి పవన్, గూడెం రమేష్ ,శంకర్, ప్రణయ్,సందీప్ ,శ్రీకాంత్, సంధ్యారాణి, అనిత, వినోద, కాలనీవాసులు, ముఖ్యులు పాల్గొన్నారు.

మోషన్ కాలేజీలో స్వాతంత్ర్య వేడుకలు

హన్మకొండ నయీమ్ నగర్ లోని రాజస్థాన్ కోటా మోషన్ ఐఐటీ, నీట్ ఇన్స్టిట్యూట్ వద్ద 78వ స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కాలేజీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ జాతీయ జెండా ఎగుర వేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అనేక మంది స్వాతంత్ర్య సమరయోధులు పోరాటాల ఫలితంగానే స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. విద్యార్థులందరు కుడా మీ లక్ష్యాన్ని ఎంచుకొని సాధన కోసం నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాలేజీ డైరెక్టర్ పెరుమాండ్ల అనిల్ గౌడ్, ప్రిన్సిపాల్ ముత్యాల సురేష్, కోటా అధ్యాపకులు అనుజ్ కుమార్, సాహిల్ కాత్యాల్, మోహన్ మంగళం, ప్రదీప్ పట్కార్, దామన్, అవినాష్, సురేందర్, మురళి, తక్కెళ్లపెల్లి రమేష్ గౌడ్, రాజు, శశిదర్, శివ, అరుణ్, రవళి, అరుణ, శిల్ప, మమత పాల్గొన్నారు.

పింగిళి కళాశాలలో...

వడ్డేపల్లిలోని పింగిలి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి) లో 78 వస్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బత్తిని చంద్ర మౌళి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముందుగా జాతీయ యువ సైనిక దళం (ఎన్సిసి) క్యాడేట్ల గౌరవ వందనాన్ని, స్వీకరించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. జి .సుహాసిని,డాక్టర్ కల్పన అసోసియేట్ ప్రొఫెసర్ జువాలజీ అండ్ ఎన్సిసి కేర్ టేకర్ , బోధన ,బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకుని, మండలంలోని 19 గ్రామాలు, నాలుగు అనుబంధ గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని సర్కిల్ కార్యాలయంలో సిఐ పులి రమేష్, పోలీస్ స్టేషన్లో ఎస్సై గోదరి రాజకుమార్, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ జగత్ సింగ్, సొసైటీలో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక అధికారి నాగేశ్వరరావు, ఆటో యూనియన్ లోకిని తిరుపతి, సెంటు థామస్ ఆటిట్యూడ్ పాఠశాలలో, కరస్పాండెంట్ కార్తీక్ రావు, కార్మెల్ కాన్వెంట్ పాఠశాలలో, అమాలి సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు జెండా పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. సెంటు థామస్ పాఠశాల విద్యార్థులు 78మీటర్ల జాతీయజెండాతో బస్టాండ్ మీదుగా స్కూల్‌వరకు ర్యాలీ నిర్వహించారు.

ఆత్మకూర్ : మండలంలోని అన్ని గ్రామాలు 78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం పుర ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పలు పార్టీల నేతలు ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆత్మకూర్ తహశీల్దార్ జగన్ మోహన్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.అలాగే మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారిడి.రాజేందర్ జాతీయ జెండా ఎగురవేశారు. స్థానిక పోలీస్ స్టేషన్లో సిఐ ఆర్ సంతోష్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. పీఏసీఎస్‌లో చైర్మన్ ఏరుకొండ రవీందర్‌గౌడ్, మండల కేంద్రంలో భయ్యా కుమారస్వామి, జామియా మసీదు వద్ద ఎండి ఖాజలు జాతీయ జెండాను వేరువేరుగా ఎగురవేయగా మజీద్ కమిటీ అధ్యక్షులు ఎండి ఫసీ ఎండి మహమూద్, డైరెక్టర్లు రేవూరి జయపాల్ రెడ్డి, కంచ సతీష్, దుగ్యాల శ్రీనివాస్ పీర్ల వెంకటరమణ, బూర రాజేందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్ మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు. కక్కెర్ల రాజు వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు మాజీ ఎంపిటిసి , బొమ్మగాని భాగ్య రవి బరుపట్ల కిరీటి, బయ్య తిరుపతి, బీసీ సంక్షేమ సంఘం కోఆర్డినేటర్ చిమ్మని దేవరాజు తనువుల సందీప్ పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ ....

శాయంపేట : మండల పరిధిలోని 24 గ్రామాలలో గురువారం పంద్రాగస్టు వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. తహసిల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సుభాషిని, పోలీస్‌స్టేషన్లో ఎస్ఐ సిహెచ్. ప్రమోద్ కుమార్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఫణీచంద్ర, పీహెచ్సీలో డాక్టర్ సాయికష్ణ, పశు వైద్యశాలలో డాక్టర్ సునీల్, పిఎసిఎస్‌లో చైర్మన్ కుసుమ శరత్, చేనేత సొసైటీలో చైర్మన్ మామిడి శంకర్ లింగం, ఎస్బిఐ బ్యాంకు లో మేనేజర్ రాజేష్, జీపీల్లో గ్రామ స్పెషల్ ఆఫీసర్లు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాలను ఎగురవేసి స్వీట్లు పంపిణీ చేశారు.

వేషధారణలతో ఆకట్టుకున్న నవోదయ విద్యార్థులు

శాయంపేట గ్రామంలోని నవోదయ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు మహాత్మా గాంధీ, అల్లూరి సీతారామరాజు, సుభాష్ చంద్రబోస్, తెలుగు తల్లి, భరత మాత, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, సైనికుల వేషధారణ అందరిని ఆకట్టుకుంది. అనంతరం చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మామిడి పృథ్వి, డైరెక్టర్ మామిడి అనురాధ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దామెర : మండలంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో జ్యో తి వరలక్ష్మి దేవి జెండాను ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున దామెర మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో మండల పార్టీ అధ్యక్షుడు మన్నెం ప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో ప్రభుత్వ ప్రైవేటు విద్యాలయాలలో గ్రామపంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. అనంతరం స్వీట్లు పండ్లను పంచారు.

భీమదేవరపల్లి : మండలంలోని అన్ని గ్రామాల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి ముల్కనూర్ సొసైటీ ఆవరణలో అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి మహిళా డైరీ ఎదుట అధ్యక్షురాలు బుర్ర ధనశ్రీ తాసిల్దార్ కార్యాలయం ఎదుట తాసిల్దార్ ప్రవీణ్ కుమార్ మండల పరిషత్ కార్యాలయం ఎదుట స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు వ్యవసాయ శాఖ ఎదుట ఏవో అఫ్జల్ ఎంఈఓ కార్యాలయం ఎదుట ఎంఈఓ వెంకటేశ్వరరావు స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఎదుట సిడిపిఓ స్వరూపరాణి, పోలీస్‌స్టేషన్ ఎదుట ఎస్సై సాయిబాబు ముల్కనూర్ మేజర్ జీపీ ఎదుట స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో వీరేశం జాతీయ జెండాను ఎగరవేశారు.

నడికుడ : మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలలో, పాఠశాలల్లో, గ్రామపంచాయతీ ఆవరణలో అలాగే కార్మిక యూనియన్ సంఘాల ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆయా శాఖల వారు త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసి స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నడికుడ తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ నాగరాజు జెండా ఆవిష్కరించారు. అలాగే ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్ జెండాను ఆవిష్కరించారు. అలాగే మండలంలోని వివిధ గ్రామాలలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జెండా ఆవిష్కరించారు. అలాగే గ్రామా పంచాయతీ ఆవరణలో స్పెషల్ ఆఫీసర్లు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, కార్మికులు, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జెండా ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే చల్లా

మండల కేంద్రంలో మండల ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు, డ్రైవర్లు, బీఆర్‌ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండల కేంద్రంలో బిఆర్‌ఎస్ మండల పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు చందు జెండా ఆవిష్కరించారు. పలువురు పాల్గొన్నారు.

ఎన్ఐటి వరంగల్ లో...

ఎన్జీవోస్ కాలనీ : ఎన్ఐటీ వరంగల్‌లోని అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ ఎదుట గురువారం ఉదయం 8 గంటలకు ఎన్ఐటి వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి జెండాను ఎగురవేసి అందరికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మ్యూజిక్ క్లబ్, డ్యాన్స్ అండ్ డ్రామాటిక్స్ క్లబ్‌ల విద్యార్థులు ప్రదర్శనలు ఇచ్చారు. అనంతరం ఎన్ఐటీ వరంగల్ ఆధ్వర్యంలో అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ నుంచి మెయిన్ గేట్ వరకు ర్యాలీ నిర్వహించారు.

సౌత్ సెంట్రల్ రైల్వే ఇన్స్టిట్యూట్ కమిటీ ఆధ్వర్యంలో ....

78 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ ఇన్స్టిట్యూట్ కమిటీ ఆధ్వర్యంలో రైల్వే ఇనిస్ట్యూట్ చైర్మన్ ఆర్. ప్రశాంత్ కృష్ణసాయి, సీనియర్ డిఈఈ ఎలక్ట్రిక్ లోకో షెడ్ కాజీపేట, వైస్ చైర్మన్ వెంకట కుమార్, సీనియర్ డిఎంఈ డీజిల్ లోకో షెడ్ కాజీపేట, డీఎంఈ ఎడిఎంఈ ముఖ్య అతిథులుగా విచ్చేయగా రైల్వే ఇనిస్టిట్యూట్ పైన ఇనిస్ట్యూట్ సెక్రటరీ దేవులపల్లి రాఘవేందర్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ఆటలు, పాటల పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో డిఎల్ఎస్‌డిఎంఈ అనికేట్ ఖద్గే, ఏడిఎంఈ-1 భాను ప్రకాష్, ఎడిఎంఈ-2 : నాగరాజు, శేఖర్, ఇన్స్టిట్యూట్ జాయింట్ సెక్రెటరీ ఎం.రాజయ్య, కోశాధికారి జి రాజేశ్వరరావు, కల్చరల్ విభాగాల కమిటీ సభ్యులు ధారావత్ రఘు, కమిటీ సభ్యులు: ఎస్. ప్రవీణ్, పి.ప్రశాంత్, రవి కిరణ్, ఎస్సార్ ప్రశాంత్, మరియు ఇన్స్టిట్యూట్ స్టాఫ్ అమర్నాథ్, సాంబయ్య అనిల్, సమద్ పాషా, నాగరాజు, సారంగపాణి సుమారు 300కు పైగా కార్మిక సోదరీ సోదరులు చిన్నారులు పాల్గొన్నారు.

47వ డివిజన్‌లో...

పశ్చిమ నియోజకవర్గం కాజీపేట మండలం 47వ డివిజన్లో గురువారం భవాని నగర్ బాపూజీ నగర్ లో పలు ఏరియాలో 78వస్వతంత్ర దినోత్సవ వేడుకల్లో 47వ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సందెల విజయ్ కుమార్ పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి బాబు, రావుల విద్యాసాగర్, కాసర్ల నాగేష్, సత్యవరం మధుకర్, గంగుల రాజిరెడ్డి, పసునూరి మనోహర్, చిన్న, సురేందర్, దేవేందర్, సతీష్, వెంకటేశ్వర్లు, వంశి, ఇమ్రాన్, కాలనీ పెద్దలు ఎల్లయ్య, మాచర్ల శేఖర్, చిర్ర గోవర్ధన్, వెంకటస్వామి, దేవయ్య, మేక రాజు, కుమారస్వామి, అక్బర్, వినోద్, సుమన్, నరేష్, బన్నీ, మున్నా , దిలీప్, హేమంత్, ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు , రైల్వే ఎంప్లాయిస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

టీడీపీ వరంగల్ పార్లమెంట్ ఆధ్వర్యంలో....

టీడీపీ వరంగల్ పార్లమెంట్ ఆధ్వర్యంలో కాజిపేట్ బాపూజీ నగర్ లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. వరంగల్ పార్లమెంట్ అధ్యక్షులు హర్షినపల్లి విద్యాసాగర్‌రావు గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్యసెల్ ఉపాధ్యక్షులు కలమాల మహేందర్, రాష్ట్ర టీచర్ల అధ్యక్షుడు మునజా, వెంకట్రాజ్యం, జావాజీ నరేందర్, సుబ్బారావు, ధనరాజ్, రంగాపాణి, రాము పాల్గొన్నారు.

63వ డివిజన్ ఎస్సీ కాలనీలో ....

ఎన్జీవోస్ కాలనీ : దేశంలో పేదలు అభివద్ధి చెందాలని వారందరికీ స్వాతంత్ర ఫలాలు అందాలని కాజీపేట ఎస్సై శివకష్ణ అన్నారు గురువారం రోజున 63వ డివిజన్ ఎస్సీ కాలనీలో నిర్వహించిన స్వాతంత్ర వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్సై మాట్లాడుతూ పేద ప్రజల అభివద్ధి చెందాలని స్వాతంత్ర ఫలాలు అందరికీ అందాలని అన్నారు అనంతరం ఎస్సైని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఆరూరి సాంబయ్య, కుమారస్వామి ,సమ్మయ్య, సదానందం ,సంజీవ ,తదితరులు పాల్గొన్నారు.

కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ....

హనుమకొండ : కిట్స్ వరంగల్ ఇంజనీరింగ్ కళాశాలలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి జాతీయ జెండా ఎగురవేసి మాట్లాడారు. దేశాభివృద్ధి దేశ చరిత్రపైనే ఆధారపడి ఉందని అన్నారు. వికసిత్ భారత్ సందర్భంగా స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ (సాక్) నిర్వహించిన కార్యక్రమాలు 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలని ఆకాంక్షించారు. 2024 ఆగస్టు చివరి వారంలో కిట్స్ వరంగల్ నుండి మొదటి గ్రాడ్యుయేట్ అయిన 1984 పాస్ అవుట్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల కలయిక తో రూబీ ఇయర్ గ్రాడ్యుయేట్‌ల మీట్‌ను నిర్వహిస్తామన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ (సాక్) ఆధ్వర్యంలోని ఎండిఎఫ్ క్లబ్, పియంసి క్లబ్ మరియు లిటరరీ క్లబ్‌లు వక్తృత్వం, వ్యాస రచన, పోస్టర్ డిజైనింగ్, కవిత్వం, డిబేట్, లలిత కళలు, గానం, తదితర అంశాలపై పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో 108 ఎన్‌సిసి క్యాడెట్లు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. కోమల్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, ప్రొఫెసర్. పి. రమేష్ రెడ్డి, ఎన్‌సిసి ఆఫీసర్ లెఫ్టినెంట్ డాక్టర్ ఎం. రణధీర్ కుమార్, హెడ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డా.యం. శ్రీనివాస రెడ్డి, డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రొఫెసర్ ఎం.శ్రీలత, అసోసియేట్ డీన్ యం. నరసింహా రావు, విభాగాదీపతులు, వివిధ విభాగాల డీన్స్, ప్రొఫెసర్ కె. వేణుమాధవ్, ప్రొఫెసర్ ఎల్. సుధీర్ రెడ్డి, ప్రొఫెసర్ వి. రాజగోపాల్ (సిఒఇ), ప్రొఫెసర్ పి. నిరంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఐడియల్ స్కూల్‌లో ....

హనుమకొండ జులైవాడలోని ఐడియల్ స్కూల్‌లో గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఏకే హాస్పిటల్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎస్‌కె.అసిఫ్ ఇక్బాల్ హాజరై మాట్లాడారు. స్కూల్ కెప్టెన్ , వైస్ కెప్టెన్‌గా ఎన్నికైన విద్యార్థులు అయేషానూర్, జోహా, బాటీ, గౌసలతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పరేడ్, పిరమిడ్స్, డాన్సులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో ఐడియల్ ఎడ్యుకేషన్ సొసైటీ ప్రెసిడెంట్ షుజాఉద్దీన్ ఫెరోజ్, ప్రిన్సిపాల్ సయ్యద్ సర్ఫరాజుద్దీన్, మేడమ్ ఫహ్మీదా, నాజీయా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.















